Issued on 31-8-2057



THE ANDHRA LEGISLATIVE ASSEMBLY

DEBATES

OFFICIAL REPORT

THE ANDHRA LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 22nd August, 1956.

The House met in the Assembly Hall, Kurnool, at half past eight of the clock, Mr. Speaker (The Hon. Sri R. Lakshminarasimham Dora) in the Chair.

I. QUESTIONS AND ANSWERS.

STARRED QUESTIONS

Board High School at Razole.

182.

* 349-Q: SRI G. NAGESWARA RAO :—Will the Hon. theChief Minister be pleased to state:

(a) Whether it is a fact that Ac. 5-10 of garden land was acquired in October 1952 to construct a new building for the Board High School at Razole in East Godavari District; and

(b) If so, the reason for not constructing that building yet?

THE HON. SRI Dr. B. GOPALA REDDI :—

(a) The answer is in the affirmative.

(b) An estimate for Rs. 70,000/- for the construction of the school building was prepared and the Government have also sanctioned a building grant of Rs. 10,000/-. The construction is reported to have not been taken up last year for want of budget provision to meet the District Board share of expenditure. The District Board proposes to take up the matter this year enlisting local aid for the construction of the School building.

SRI G. NAGESWARA RAO:— అధ్యక్షా! సుమారు 5 ఎకరాల స్థలము 1952 అక్టోబరులోనే acquire చేశారు. అప్పటినుంచి ప్రభుత్వము వారే దానిలో ఉండే ఫలవృక్షాలను వేలము వేసుకొంటున్నారు. పాత building లో వర్షమువడుటవల్ల 1500 మంది students బాధ పడుతున్నారు. పాత building ను repair చెయ్యకం తేను గనుక క్రొత్త building అయినా వెంటనే కట్టించేందుకు ఏర్పాటు చేస్తారా?

THE HON. Dr. B. GOPALA REDDI :— ఈ సంవత్సరం వాళ్ళు ప్రయత్నం చేస్తున్నారు. కొన్ని వసూళ్లు కూడా చేశారు. జిల్లాబోర్డువారికి డబ్బు లేదు. Government వారు ఏమి చేయవలెనో అదంతా చేశారు. 10 వేల రూపాయలు sanction చేశారు. ఆ sheme ను కట్టమని order కూడా యిచ్చారు. కాని జిల్లాబోర్డువారు వారియొక్క దామాషా ఇవ్వడానికి శక్తి లేక అక్కడ కొంత ప్రయత్నం చేస్తున్నారు.

SRI B. SANKARAIAH :—జిల్లాబోర్డును general గానే funds లేక పోయాయి. అందువల్ల జిల్లాబోర్డుకు లేదని చెప్పేదానికంటే ప్రభుత్వము తీసుకొనేదానికి ఆలోచిస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :— ఈ విషయం గురించి శంకరయ్యగారు, అందరము కలిసి, జిల్లాబోర్డుకు ఆర్థికంగా ఏమి చేయవలెనో ఆలోచించడానికి half an hour debate పెట్టుకొన్నా సంతోషమే.

SRI A. YERUKU NAIDU :— అధ్యక్షా ! School buildings కు estimates తయారు చేసి Director of Public Instruction యొక్క అంగీకారం అయినవాటికి కూడా ప్రభుత్వము grant ఇస్తున్నారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :—అదంతా అయిపోయింది.

Implementation of Metric system of weights etc.,

183.

* 417-Q: SRI VAVILALA GOPALAKRISHNAYYA :— Will the Hon. the Minister for Revenue be pleased to state :

The steps taken so far by the Government to implement the Metric System of Weights, Measures and Coinage from the next year i. e., by way of educating the public etc., ?

THE HON. SRI K. CHANDRAMOULI :—

The Government of India are concerned with the implementation of the Metric System of Weights. Measures and Coinage in the country and they are taking necessary action by way of educating the public, etc , in the matter, with the cooperation of the State Governments.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:—అధ్యక్షా! రాజగోపాలాచారిగారు ఒక అభిప్రాయం చెప్పారు. దానిని గురించి మన ప్రభుత్వం ఆలోచించి వదా? మనవైపునుంచి కూడా ఏమైన సూచనలు ఇచ్చారా?

22nd August 1956]

THE HON. SRI K. CHANDRAMOULI :— Government of India అన్నీ ఆలోచించే ఒక నిర్ణయంచేసి, దానిని గురించి propaganda చేస్తున్నపుడు మళ్ళీ వెనుకకు పోవడంవల్ల ఏమి లాభము ?

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—Propaganda చేసేది ఎట్లా? దానిని ఎట్లా implement చేయాలనే దానికి మన ప్రభుత్వము ఏమైనా సూచనలు ఇచ్చినదా ?

THE HON. SRI K. CHANDRAMOULI :— Information bureau ద్వారా, All-India-Radio ద్వారా, Advertisement ద్వారా, Visual education, Research and reference divisions పెట్టి Railway Stations, N. E. S. blocks, ద్వారాను, ఇంకా ప్రతి block లోను కూడా ఇటువంటి ఏర్పాట్లు రాష్ట్ర ప్రభుత్వంచేసి India Government తో సహకరిస్తున్నది.

Mining Licences.

184.

204-Q : SRI S. VEMAYYA :—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state :

(a) Whether the Government have now stopped to issue Mining Licences in the State; and

(b) If so, the reasons therefor ?

THE HON. SRI K. VENKATA RAO :—

(a) No, Sir. లేదు.

(b) Does not arise. జనించదు.

SRI S. VEMAYYA :—Mining licence ద్వారా మన ప్రభుత్వానికి సాలుకు ఎంత డబ్బు వస్తుందో చెపుతారా ?

THE HON. SRI K. VENKATA RAO :—ఈ ప్రశ్నకు సమాధానం లేదండి.

SRI B. SANKARAIAH :—Minings లో చాల వాటిని రాష్ట్ర ప్రభుత్వము తీసుకొని నడిపితే బాగుండునని కేంద్రప్రభుత్వము ఇచ్చినటువంటి సూచన వాస్తవమేనా? దానివిషయములో ప్రభుత్వము ఏమిచర్యలుతీసుకొన్నది?

THE HON. SRI K. VENKATA RAO :—12 subjects విషయంలో States పనిచేయవచ్చునని Government of India వారు అన్నారు. దానిని గురించి ఆలోచనలు జరుగుతున్నాయి.

SRI G. YELLAMANDA REDDI :—Mining licences విషయంలో ఒక ఖచ్చితమైన విధానం ప్రభుత్వానికి లేనందువల్ల, చాలమంది licence ల కోసం ప్రభుత్వంమీద ఒత్తిడి తీసుకురావడం, కోర్టులకువెళ్లడం, మొదలైన గందరగోళం చాల జరుగుతున్న విషయం ప్రభుత్వానికి తెలుసు. అలాంటిది జరగకుండా ప్రభుత్వము ఏమి చర్యలు తీసుకొన్నారు ?

THE HON. SRI K. VENKATA RAO :—కోర్టులకువెళ్లి దావా చేసిన వాళ్లను నేనేమి చేయగలను ? ఏ చర్యతీసుకొన్నా కోర్టుకు వెడుతూనే ఉంటారు. ఒక వ్యవహారం మీద ఇద్దరికి కోరిక ఉన్నపుడు దెబ్బలాటలు తప్పవు. అందుకు మనమేమి చెయ్యగలము ?

SRI S. VEMAYYA :—Mining licence లు private వాళ్లకు ఇచ్చే దాని కంటె ప్రభుత్వమే కొన్ని run చేసినట్లయితే లాభదాయకమని కేంద్ర ప్రభుత్వానికి సూచించి ఉన్నదా ?

THE HON. SRI K. VENKATA RAO :— లాభంరాదండి. లాభం వస్తుందనుకొన్న జగ్గయ్యపేట మొదలైన చోట్ల బిగపట్టింది కారణం Government of India మేము కలిసి 50 లక్షలు సంపాదిద్దామనే ఉద్దేశ్యంతోనే.

Appointment of Clerks in Electricity Department.

185.

*59-Q: SRI S. VEMAYYA :—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state :—

The reasons for delay in appointing clerks in the Electricity Department, though candidates were selected by Andhra Public Service Commission in the last quarter of the year, 1955 ?

THE HON. SRI G. LATCHANNA :—

The selection of 50 candidates for appointment by direct recruitment to the posts of Upper Division Clerks, II Grade, was made by the Commission in November, 1955. In pursuance of the proposal for appointment of these candidates as Upper Division Clerks, II Grade, a suggestion has been made subsequently that the existing Lower Division Clerks, who are suitable on their records and who possess the qualifications prescribed, should be promoted as Upper Division Clerks, II Grade. The Chief Engineer (Electricity) has been consulted with

reference to that suggestion and final orders in the matter will be issued as early as possible after his reply has been received.

1955 వ సంవత్సరం నవంబరులో Service Commission వారు 50 మంది candidates ను Upper Division clerks గాను, Second grade clerks గాను select చేశారు. ఆ సందర్భంలోనే ప్రభుత్వానికి Lower Division clerks నుండి ఒక memorandum వచ్చింది. ఆ memorandum లో అర్హులైన Lower Division clerks కు promotion ఇవ్వకుండా direct గా recruit చేసినందువల్ల Lower Division clerks కు అన్యాయం జరుగుతోందని వారు ప్రతిపాదన చేసినందువల్ల దానిని విచారణ చేసి వారు చెప్పినదానిలో సబబు వున్నదని ప్రభుత్వము గమనించి, అర్హులైన Lower Division clerks అందరు promotion అయిన తరువాత select అయినవారిని direct గా recruitment చేసుకోడానికి ప్రభుత్వంనిర్ణయించింది.

SRI S. VEMAYYA :— గత నవంబరులో select అయ్యారు. మళ్ళీ నవంబరు రానున్నది. ఇప్పటికి ఆ 50 మందిలో ఎంతమందికి ఉద్యోగ ఉత్తరువులు ఇచ్చారు. ఇంకా ఉద్యోగం ఉత్తరువులు పంపించవలసినవారు ఎంతమంది ఉన్నారు ?

THE HON. SRI G. LATCHANNA :— ఇప్పుడు నేను చెప్పింది సభ్యులు గమనించే ఉంటారనుకొంటాను. Selection అయిన సందర్భంలోనే ప్రభుత్వానికి ఒక memorandum వచ్చింది. దానిని పరిశీలన చెయ్యడానికి కొంత వ్యవధి తప్పనిసరిగా తీసుకొంటుంది. ఈ పరిశీలన పూర్తి అయ్యేంతవరకు appointment orders ఆపు చేయవలసిందని చీఫ్ ఇంజనీర్ గారిని ప్రభుత్వము కోరింది.

Mr. SPEAKER :—ఎవరిని వేయలేదేమో.

THE HON. SRI G. LATCHANNA :— ఇటీవలనే కొంతమందిని appoint చేశారు. సంఖ్య చెప్పడానికి ఇప్పుడు ready గా నా దగ్గర information లేదు. తరువాత చెపుతాను.

SRI G. YELLAMANDA REDDI :— Select చేసినటువంటి Lower Division clerks కు Upper Division ఉద్యోగాలేమైనా ఇచ్చారా ?

THE HON. SRI G. LATCHANNA :—అది Upper Division clerks యొక్క selection. Lower Division clerks కు promotion ఇవ్వగలిగితే ఒక్క Upper Division కు మాత్రమే. అంతకంటెపైకిపోయేదానికి వారికి అవకాశము లేదు.

Field Labourers' Co-operative Societies.

186.

* 132-Q : SRI S. VEMAYYA : Will the Hon. the Minister for Co-operation and Commercial Taxes be pleased to state :

(a) the number of Field Labourers' Co-operative Societies in the State now ; and

(b) the number of societies to which temple lands are given for the year ending 31-3-1956 ?

THE HON. SRI D. SANJIVAYYA :—

(a) 1011.

(b) Four societies.

SRI S. VEMAYYA :— ఈ నాలుగు సొసైటీలు ఏవేవో, వాటికి ఒక్కొక్కదానికి ప్రభుత్వము ఎంత భూమి ఇచ్చారో తెలుసుకోవచ్చునా ?

THE HON. SRI D. SANJIVAYYA :—

1. Kakinada, Polamurupad Field Labour Co-operative Society ... ... 129 acres
2. Vijayawada, Penuganchiprolu Field Labour Co-operative Society ... ... 80 acres 3 cents
3. Nellore North, Maneguntapadu Field Labour Co-operative Society ... ... 81 ,, 14½ ,,
4. Nellore South, Kalaramula Kandrika Field Labour Co-operative Society ... ... 310 ,,

SRI B. SANKARAIAH :— ఇప్పుడు auction మానివేసి G. O. No. 5000 ను సవరించి ఈ సొసైటీలకు భూములు ఇవ్వడానికి వీలుంటుంది. ఇప్పుడు ఈ tenancy నికూడ దృష్టిలోపెట్టుకొని మానివేయడానికి ఆలోచిస్తారా?

THE HON. SRI D. SANJIVAYYA :—ఆలోచిస్తాముండి.

SRI G. YELLAMANDA REDDI :— Field Labour Co-operative Societies విషయంలో ఆ చట్టానికి విరుద్ధంగా వాటిని register చేసే విషయంలోగాని, భూములు యిచ్చే విషయంలోగాని క్రింది ప్రభుత్వోద్యోగస్థులు ప్రవర్తిస్తున్నట్లు, ప్రభుత్వముకూడా కొన్నిసందర్భాలలో interfere అయి చేస్తూన్నటువంటి విషయము ప్రభుత్వానికి తెలుసునా ? అలాంటివి జరుగకుండా ప్రభుత్వము ప్రయత్నిస్తుందా ?

22nd August 1956]

TAE HON. SRI D. SANJIVAYYA :—ప్రభుత్వము interfere అయి irregular గా చేయమని చెపుతున్నదని మీ ఉద్దేశమా ?

SRI G. YELLAMANDA REDDI :— నెల్లూరు జిల్లాలో సూళ్లూరు పేట తాలూకాలో ఒక Co-operative Society కోసం ప్రయత్నం చేశారు. కమీషనర్ orders పై కూడ stay ఇచ్చి ప్రభుత్వము interfere అయి చేసినటువంటి సందర్భాలు చాలా ఉన్నాయి. అవన్నీకూడా ప్రభుత్వదృష్టికి తీసుకురాబడినవి. ఈ విషయాన్ని ప్రభుత్వము investigate చేస్తుందా ?

THE HON. SRI D. SANJIVAYYA :— చట్టవిరుద్ధంగా ఎప్పుడూ కూడా ప్రభుత్వము కలుగజేసుకోదు. క్రింది ఉద్యోగస్థులు చట్టానికి విరుద్ధంగా ప్రవర్తించినట్లు ప్రభుత్వ దృష్టికి తీసుకురాబడితే, సత్వరమైనటువంటి, తీవ్రమైనటు వంటి చర్య తీసుకోవడానికి ప్రయత్నం చేస్తాము.

SRI PILLALAMARRI VENKATESWARLU :— కొన్ని వందల సొసైటీలు ఉన్నప్పుడు, ఎందువల్ల నాలుగు సొసైటీలకు మాత్రమే భూములు ఇవ్వడం జరిగింది ? మిగిలిన సొసైటీలు apply చేయలేదా లేక apply చేసినా, వాటిని reject చేశారా ?

THE HON. SRI D. SANJIVAYYA :— అయిదు వేల రూపాయలు ఆదాయానికి తక్కువగా ఉండేటటువంటి temples కు సంబంధించిన పొలాలను ఇవ్వడానికి అవకాశం లేదని ప్రభుత్వముయొక్క ఉత్తరువు ఉన్నది. మరి అయిదు వేలకు పైగా ఆదాయము ఉండేటటువంటి దేవాలయాలు ఎన్ని ఉన్నాయో వాటికి పొలాలు ఎంతవున్నదీ పరిశీలించవలసి ఉంటుంది.

SRI PILLALAMARRI VENKATESWARLU :— అయిదు వేలు ఆదాయము వుండేటటువంటివాటియొక్క భూములు ప్రత్యేకంగా ఈ Field Labour Co-operative Societies కు ఇవ్వాలి అనేటటువంటి ఉత్తరువు ఉన్నది కదా ! దాని ప్రకారం ఎన్ని ఇచ్చారు ? నాలుగు సొసైటీలకే ఇచ్చారా ? ఇంకేమైనా applications pending గా ఉన్నాయా ?

THE HON. SRI D. SANJIVAYYA :— నాకు తెలిసినంతవరకు నాలుగు ఉన్నవి. ఇంకేమైనా ఉంటే ప్రయత్నంచేసి వాటికి కూడ ఇప్పిస్తాము.

SRI P. VENKATA SUBBAYYA :—ఈ societies కు ఇచ్చే భూములు వ్యక్తిగతంగా పట్టాలు ఇచ్చినట్లయితే, వారు interested గా బాగా పనిచేసి ఎక్కువ ఉత్పత్తి చేయడానికి వీలుంటుంది. కనుక societies కు ఇవ్వకుండా, వ్యక్తులకు యిచ్చే ఏర్పాటు చేస్తారా ?

THE HON. SRI D. SANJIVAYYA :—ఇవి దేవాలయాలకు సంబంధించినటువంటి పొలాలు, lease కు మాత్రము ఇస్తున్నారు. వీటిలో పట్టాలు ఇవ్వడానికి వీలాంటి అవకాశమూ లేదు.

SRI M. NAGI REDDI :— ఈ సొసైటీలకు ఇదివరకు కొన్ని forest బంజర్లు ఇవ్వడం జరిగింది. కాని ఇస్తుడేమో, అవి plantation కార్యక్రమంకోసం కావాలి గనుక వాటిని ఇవ్వడానికి వీలులేదని Forest Department వారు, Agriculture Minister గారు చెప్పుతున్నారు. కాబట్టి మీరు, వారు సంప్రదించుకొని వారికి మరొకచోట భూములు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తుందా ప్రభుత్వము ?

THE HON. SRI D. SANJIVAYYA :—"Andhra M. L. As. are against giving lease of these forest lands" అని పిన్ననే పత్రికలలో చదివాను. ఆ M.L.As ఎవరో నాకు తెలియదు. ఇది చాలా తీవ్రమైన సమస్యగా ఉన్నది. Forest పొలాలు, 10, 15 సంవత్సరాలనుంచి చేసుకొంటున్నాడు. అక్కడ చెట్లు చేమ ఏమీ లేదు. కాని అక్కడ ఒక నాలుగు రాళ్ళు పాతి, ఒక నంబరు వ్రాసి ఇది reserve forest అంటున్నారు. వీటిని ఇదివరకు చేసుకొంటున్నవాళ్ళకు ఇవ్వాలనే నా ఉద్దేశము. ఈ plantation కార్యక్రమం గురించి ఇవి అవసరమా అని Chief Conservator ను విచారించాము. ఆయన ఈ పొలాలలో మనము చెట్లు నాటి 15 సంవత్సరాలు వాటిని పెంచితే ఎకరాకు రెండు టన్నుల firewood వస్తుందని వ్రాశాడు. రెండు టన్నుల firewood కోసం బాగా పంటలు పండేటటువంటి ఈ భూములను బీదలకు ఎందుకు ఇవ్వకూడదని, ఆ విధంగా వాదిస్తున్నాము. (Applause in the opposition benches) అది ఇంకా పరిశీలనలో ఉన్నది. ఇంతమాత్రాన మీరు సంతోషిస్తే లాభములేదు. దాని result ఏమవుతుందో కూడ తెలుసుకోవాలి.

SRI PILLALAMARRI VENKATESWARLU :—ఇప్పుడు అయిదు వేల రూపాయలు లోపుగా ఆదాయము వచ్చేటటువంటి భూములు ఇవ్వకూడదని చెప్పారు. ఏ కారణంవల్ల ఇవ్వకూడదని ఉత్తరువు pass చేశారు ?

THE HON. SRI D. SANJIVAYYA :— అయిదు వేలకు లోపుగా ఆదాయము వుండేటటువంటి దేవాలయాలు చాలా చిన్న దేవాలయాలు. అవి కూడా lease కు concession rate కే ఇస్తే, దేవాలయాల కార్యక్రమాలు, పూజలు, పునస్కారాలు జరుగవేమో అనేటటువంటి భయముతో అటువంటి దేవాలయాల భూములు ఇవ్వకూడదన్నాము. అయిదువేల రూపాయలు అనేది

చాలా పెంచు. అంత limit ఉండకూడదు. దానిని తగ్గించాలని సభ్యులందరి అభిప్రాయమైతే, ప్రజాభిప్రాయాన్ని తప్పకుండా మన్నిస్తాము. అవి తగ్గించడానికి ప్రయత్నాలు జరుగుతాయి.

Foresters promoted as Rangers.

187. *67-Q: SRI S. VEMAYYA:—Will the Hon. the Minister for Agriculture be pleased to state:

(a) the number of Foresters that have been promoted as Rangers from 1—10—1953 till now;

(b) the number of Harijans out of them;

(c) if answer to clause (b) is in the negative, the reasons therefor;

(d) the number of Foresters that have been deputed to the Southern Forest College dapartmentally to undergo training for a period of 2 years now;

(e) the number of Harijans out of clause (d); and

(f) if answer to clause (e) is in the negative, the reasons therefor?

THE HON. SRI K. OBULA REDDI:—

(a) 44 untrained Foresters have been promoted as Rangers on a temporary basis from 1—10—1953.

(b) Nil.

(c) Promotions of Foresters as Rangers are made by selection on the basis of merit and ability and the rule of reservation of the appointments does not apply to them.

(d) Only one Forester belonging to the Scheduled Tribes was deputed to the Southern Forest Rangers College as a special case for training in the 1954-56 course. But, at the end of the first year course, it was found that the Forester was unable to follow the course, having failed badly in all the subjects in the first year examinations. He was therefore withdrawn from the College according to the College Rules.

(e) & (f) Do not arise in view of the answer to clause (d) above.

SRI S. RANGANATHA MUDALIAR:—Sir, in regard to cultivation of land in forests or leasing of land in forest areas, will the Government be pleased to follow a uniform policy?

THE HON. SRI D. SANJIVAYYA:—That has always been the policy of the Government. The policy of the Government will

always be uniform. But under special circumstances or extraordinary circumstances some changes will have to be made and some departure will have to be made.

SRI S. RANGANATHA MUDALIAR:—Will the Hon. Minister please note that the trend of opinion of the majority of legislators who met at the conference yesterday was against permitting cultivation under any circumstances?

Mr. SPEAKER:—I am sorry we are going into a different subject. From temple lands we are roaming in forests.

THE HON. SRI D. SANJIVAYYA:—That is what I read in the newspaper.

SRI S. VEMAYYA:—ఇప్పుడు 44 మంది ఉన్నప్పుడు, రెండవ దానికి జవాబు చెప్పుతూ, హరిజనులు లేరు అన్నారు. Qualified persons, service లో ఉన్నటువంటి వాళ్లు మా నెల్లూరు జిల్లాలో ఇద్దరు కనపడుతున్నారు. కాని వాళ్లను పంపించకుండా ఉంటున్నారు. దానిని దర్యాప్తు చేయించి ఈ nil representation లేకుండా చేయడానికి పూనుకొంటారా?

THE HON. SRI K. OBULA REDDI:—దర్యాప్తు చేయించమంటే చేయిస్తాము.

Stopping of shift system in the Hindu College, Guntur.

188. *393-Q: SRI P. VENKATASUBBAYYA, SRI M. NAGI REDDI:—Will the Hon. the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the Director of Public Instruction has issued orders asking the Guntur Hindu College High School Council to give up the shift system in their institutions from this year as a result of which 1500 students were given transfer certificates and the services of 50 teachers were dispensed with; and

(b) if the answer is in the affirmative, what alternative arrangements were made by the Government to absorb such students and teachers in other institutions?

THE HON. Dr. B. GOPALA REDDI:—

(a) The answer is in the negative.

(b) Does not arise.

22nd August 1956]

Funds of Religious institutions for the Second Five-Year Plan

189.

*440-Q: SRI M. NAGI REDDI :—Will the Hon. the Minister for Revenue be pleased to state :

Whether the Government propose to divert the funds of the Religious Institutions for being invested as capital for the execution of the Second Five-Year Plan?

THE HON. SRI K. CHANDRAMOULI :—No Sir.

SRI M. NAGI REDDI :—ఈ దేవదాయ, ధర్మాదాయాల క్రింద ఉన్నటువంటి డబ్బు, కొన్ని దేవాలయాలలో చాలా ఎక్కువగా ఉన్నట్లు ప్రభుత్వ లెక్కల ప్రకారం తెలుస్తున్నది. ఇప్పుడు పంచవర్ష ప్రణాళిక జయప్రదం కావాలంటే, మనది లోటు బడ్జెటు గనుక, ఆ ధనాన్ని పెట్టుబడి క్రింద వినియోగించడానికి ప్రభుత్వానికి ఆలోచన ఏమిటి?

THE HON. SRI K. CHANDRAMOULI :—బహుశా, ఇది నాగిరెడ్డి గారికి కూడా తెలుసునని అనుకుంటాను. ప్రభుత్వము loans raise చేసినప్పుడు, తిరుపతి దేవస్థానం మొదలైనవి చాలా liberal గా ప్రభుత్వానికి అప్పులు యివ్వడంకూడ జరుగుతున్నది.

Mr. SPEAKER :—It is not loaning. He wants the money to be diverted.

THE HON. SRI K. CHANDRAMOULI :—It cannot be diverted.

SRI P. NARASIMHAPPA RAO :—ఇప్పుడు దేవస్థానాలసొమ్ము ప్రభుత్వానికి loans గా ఇస్తున్నారు. ఇప్పుడు Sugar Factories కు shares తక్కువగా ఉన్నాయి కాబట్టి Sugar Factories లో shares కొనడానికి ఆ డబ్బును వినియోగించుకోంటే తప్పేమిటి?

THE HON. SRI K. CHANDRAMOULI :—దేవాలయాల డబ్బు Sugar Factories కు ఇవ్వడానికి వీలులేదు.

SRI PILLALAMARRI VENKATESWARLU :—దేవుని డబ్బు Sugar Factories కు ఇవ్వాలని కాదు. ఆ డబ్బును హుండీలలో పెట్టేబదులు లేక ఎక్కడో Bank లో వేసుకొని, 2, 3 percent interest తెచ్చుకునే బదులు, Sugar Factories కు వినియోగించి, ఇంకా ఎక్కువ లాభాలు సంపాదించి ఆ డబ్బుతో దేవునికి ఇంకా ఎక్కువ కైంకర్యాలు చేయకూడదా?

THE HON. SRI K. CHANDRAMOULI :—దేవాలయాలు వ్యాపార సంస్థలు కాదు. అవి cultural propaganda సంస్థలని తెలుసుకోవాలి.

SRI PILLALAMARRI VENKATESWARLU :— మంత్రిగారు దేవాలయాలు cultural సంస్థలని చెప్పినందుకు సంతోషము. ఆ cultural సంస్థలను ఇంకా improve చేయడానికిగాను, ఆ డబ్బును, ఎక్కడో 2 percent, 3 percent interest కు పెట్టేదానికిబదులు వుయ్యూరులోని Sugar Factory కి invest చేస్తే ఎక్కువ డబ్బు వస్తుందికదా! దానిద్వారా దేవుని కైంకర్యాలు మొదలైనవి ఎక్కువగా చేసుకోవచ్చు. ఆ దేవస్థానాలను ఇంకా improve చేసుకోవచ్చుకదా! దీనికి ప్రభుత్వము యొక్క సమాధానమేమిటి?

THE HON. SRI K. CHANDRAMOULI :—వ్యాపారాలలో కూడ ఒకపుడుకులు లాభనష్టాలు ఉన్నాయని వెంకటేశ్వర్లుగారికికూడ తెలుసును. అందుకని ప్రభుత్వానికి కావలసివచ్చినప్పుడు అప్పులుమాత్రం ఇస్తున్నారు.

SRI P. SREERAMULU :—Second Five Year Plan ను implements చేయడానికి ఈ accumulated funds ను divert చేయాలని planning commission వారు సూచనలు ఇచ్చినట్లుగా పత్రికలలో ప్రచురింప బడినది. దీనిలో ఏమైనా యదార్థ మున్నదా?

THE HON. SRI K. CHANDRAMOULI :—ప్రభుత్వానికి అటువంటి సూచనలేమీ రాలేదు.

SRI G. NARASIMHA MURTY :—Second Five Year Plan లో Harijan uplift కు గాను డబ్బు తక్కువగా ఉన్నదని అంటున్నారు. కాబట్టి వారికి house sites కు గాను, ఈ దేవాలయాల తాలూకు నిలువ ఉన్నటువంటి డబ్బును, అప్పు ఇవ్వడానికి యోచిస్తారా?

THE HON. SRI K. CHANDRAMOULI :—లేదండి.

SRI S. VEMAYYA :—ఎక్కువగా ఆదాయము వచ్చే దేవాలయముల యొక్క ఆదాయముతో తక్కువగా వచ్చే దేవాలయములను అభివృద్ధి చేయటానికి ప్రభుత్వము ఏదైనా policy ని అవలంబిస్తున్నదా?

THE HON. SRI K. CHANDRAMOULI :— దేవాలయాల అభివృద్ధి విధానాలలో ఇదికూడా ప్రధానమైనది.

22nd August 1956]

Production-cum-training Centres.

190.

*373-Q: SRI P. VENKATSUBBAYYA:—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state:

(a) whether it is a fact that the Government have decided to start four Production-cum-Training Centers in the State; and

(b) if so, the places where they are going to be located?

THE HON. SRI K. VENKATA RAO:—

(a) Yes Sir, The Government have sanctioned 41 production-cum-training centres in the Community Projects, Community Development and National Extension areas in the State and 13 in other areas.

(b) They are located at the following places:

Peddapuram, Samalkot, Kakinada, Pithapuram, Mandapeta, Muchumarri, Allagadda, Ichapuram, Gurrampalem, Madhuravada, Rajanagaram, Maremanda, Gopannapalem, Bhimadole, Nuzvid, Musunur, Gampalagudem, Pelluru, Cherlapalle, Sarvepalle, Thikkavarappadu, Gurramkonda, Vayalpadu, Tadukupeta, Pallipattu, Anantapur, Lepakshi, Kodleganahalli, Madakasira, Jammulamadugu, Muddanur, Alur, Holagondi, Rajahmundry, Vijayawada, Nellore, Eluru, Guntur, Kurnool, Cuddapah, Visakhapatnam.

(ఎ) అవునండి. ప్రభుత్వమువారు కమ్యూనిటీ ప్రాజెక్టులు, కమ్యూనిటీ డెవలప్‌మెంటు, నేషనల్ ఎక్స్‌టెన్షను పరియాలలో 41 ఉత్పత్తి శిక్షణ కేంద్రాలున్నూ, యితర పరియాలలో 13 న్నూ శాంక్షను చేశారు.

(బి) అన్నీ యీ క్రింది గ్రామాలలో ఏర్పాటు చేశారు:

పెద్దాపురం, సామర్లకోట, కాకినాడ, పిఠాపురం, మండపేట, ముచ్చుమర్రి, ఆళ్లగడ్డ, ఇచ్చాపురం, గుర్రంపాలెం, మధురవాడ, రాజానగరం, మారేమండ, గోపన్నపాలెం, భీమడోలు, నూజీవీడు, ముసునూరు, గంపలగూడెం, వెల్లూరు, చెర్లపల్లి, సర్వేపల్లి, తిక్కవరప్పాడు, గుర్రంకొండ, వాయల్పాడు, తడుకుపేట, పల్లిపట్టు, అనంతపురం, లేపాక్షీ, కూడ్లెగనహళ్లి, మడకసిర, జమ్మలమడుగు, ముద్దనూరు, ఆలూరు, హోళగొంది, రాజమండ్రి, విజయవాడ, వెల్లూరు, ఏలూరు, గుంటూరు, కర్నూలు, కడప, విశాఖపట్టణం.

Mr. SPEAKER:—A seperate list could have been printed.

THE HON. SRI K. VENKATA RAO:— ఇవిఅన్నీ ఉత్పత్తి శిక్షణ కేంద్రాల పేర్లు. వారు వేసిన ప్రశ్నలో నాలుగు ఏర్పాటు చేశారా అని అడిగితే, నాలుగింటికి 41 వచ్చినవండి.

Production-cum-training Centres of small scale industries.

191.

*408-Q: SRI VAVILALA GOPALAKRISHNAYYA:—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state:

(a) how many production-cum-training centres of small scale industries were started this year;

(b) where are they functioning and what is the strength of the trainees of each centre;

(c) what is the monthly allowance given to each trainee and

(d) what are the curricula and duration of the courses?

THE HON. SRI K. VENKATA RAO:—

(a) Thirteen production-cum-training centres of small scale industries were started this year.

(b) The location of the centres and the strength of trainees in each centre are as follows:—

(1) five production-cum-training centres in Blacksmithy are functioning at Eluru, Guntur, Nellore, Cuddapah and Kurnool. Twelve candidates are trained in each centre.

(2) five production-cum-training centres in carpentry are functionf ing at Eluru, Guntur, Nellore, Cuddapah and Kurnool. Twelve candidates are trained in each centre.

(3) one production-cum-training centre for Carpentry at Visakhapatnam. Six candidates are trained in this centre.

(4) one Leather Goods Manufacturing unit at Vijayawada. Twelve candidates are trained in this centre.

(5) one production-cum-training centre for manufacture o crayons and plaster produced at Rajahmundry. Six candidates are trained in this centre.

(c) (1) *Blacksmithy centres*:—A stipend of Rs. 30/- per mensem is paid to each trainee.

(2) *Carpentry centres*:—A stipend of Rs. 30/- per mensem is paid to each trainee.

(3) *Carpentry centre at Visakhapatnam*:—A stipend of Rs. 30/- per mensem is piad to each trainee.

(4) *Leather goods manufacturing centre*:—A stipend of Rs. 20/- per month is paid to each trainee.

(5) *Crayons and plaster products manufacturing centre*:—A stipend of Rs. 20/- is paid to each trainee.

22nd August 1956]

(d) In Blacksmithy centres, training is imparted to blacksmiths in the repaid and manufacture of improved agricultural implements, tools etc. The duration of the course is 11 months.

Carpentry centres are designed to impart training in the use of improved tools and the manufacture of quality furniture etc. The duration of the course is 11 months.

Training in manufacture of leather goods of improved types and new varieties on modern lines is imparted in the leather goods manufacturing unit at Vijayawada.

The crayons and plaster products manufacturing centre, Rajahmundry imparts training to artisans interested in the manfacture of crayons etc., besides regular manufacture of the products.

(ఎ) ఈ సంవత్సరము small scale industries లో 13 production-cum-training centres ఏర్పాటు చేశారు. ఈ సెంటర్లలో training అయ్యేవారి వ్యవహారం ఈ క్రింది విధముగా ఉన్నది.

(బి) (1) Blacksmithy (కమ్మరం) లో 5 సెంటర్లు ఉన్నవి. అవి ఏలూరు, గుంటూరు, నెల్లూరు, కడప, కర్నూలులలో ఉన్నవి. ఒక్కొక్క సెంటరులో 12 మంది training అవుతున్నారు.

(2) Carpentry (వడ్రంగం) లో 5 సెంటర్లు ఉన్నవి. ఇవి ఏలూరు, గుంటూరు, నెల్లూరు, కడప, కర్నూలులలో ఉన్నవి. ఒక్కొక్కచోట 12 మంది training అవుతున్నారు.

(3) మరొక carpentry training centre విశాఖపట్టణంలో ఉన్నది. ఇక్కడ ఆరుగురు training అవుతున్నారు.

(4) Leather goods manufacturing centre ఒకటి విజయవాడలో ఉన్నది. ఇక్కడ 12 మంది training అవుతున్నారు.

(5) Crayons and plaster products కు రాజమండ్రిలో ఒక training centre ఉన్నది. అక్కడ ఆరుగురు training అవుతున్నారు.

(సి) ప్రతిచోటగూడ ఒక్కొక్క trainee కి నెలకు 30 రూపాయలు stipend యిస్తున్నారు. అయితే, Leather goods manufacture నేర్చుకునే వారికి ఒక్కొక్కరికి 20 రూపాయల stipend యిస్తున్నారు. అదేవిధముగా Crayons plaster products trainees కు కూడ ఒక్కొక్కరికి 20 రూపాయలు యిస్తున్నారు.

(డి) కమ్మరము సెంటరులో తయారుచేసిన వస్తువుల అమ్మకము వల్ల కొంత ఆదాయము వస్తున్నది. అక్కడ training 11 నెలలు యిస్తారు. వడ్రంగంలోకూడా 11 నెలలే. Carpentry లోనూ, Leather goods manufacture లోనూ imporved methods లో goods ను తయారుచేస్తున్నారు. ఈ articles అన్నీ అమ్మితే, కొంత డబ్బు వస్తున్నది.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:— ఈ ట్రైనింగు సెంటర్లలో తయారయ్యే వస్తువులు ప్రయోజనకారిగా ఉన్నవని చెబుతున్నారు. అదే విధంగా ఈ Centres లో తయారయ్యేవి కూడ ప్రయోజన పడుతున్నవా? తరువాత కొన్నింటి విషయములో 20 రూపాయిలే stipend యిస్తున్నారు. ఇది చాలదు కాబట్టి ఎక్కువ చేయటానికైనా ప్రభుత్వం ప్రయత్నిస్తుందా?

THE HON. SRI K. VENKATA RAO:—ఇవి అన్నీ కేంద్ర ప్రభుత్వం వారు చాలావరకు డబ్బు అప్పుగా యిస్తున్నటువంటి స్కీములు. కేంద్ర ప్రభుత్వం వారు fix చేసిన scale ప్రకారము మనము వెళ్లవలసి వస్తున్నది.

SRI C. V. SURYANARAYANA RAJU:—ఈమధ్య శ్రీకాకుళంలో ఆగస్టు 15వ తేదీ నుంచి Carpentry, Blacksmithy centres open చేస్తారని విన్నాము. అది ఎంతవరకు నిజమో తెలియ జేస్తారా?

THE HON. SRI K. VENKATA RAO:—ఇప్పటికి 15 వ తేదీ వెళ్ళి పోయింది. సూర్యనారాయణ రాజుగారు యిక్కడనే ఉన్నారు. 15వ తేదీకి అక్కడికి వుత్తర్వులు వెళ్ళినవో లేదో వారు అక్కడికి వెళ్ళి చూస్తే తెలుస్తుంది. వారు అక్కడికి వెళ్ళిన తరువాత ఈ ప్రశ్న వేస్తే బాగా ఉంటుంది.

SRI P. VENKATASUBBAYYA:— ఈ training centres లో తయారు అయ్యేవారికి వేతనాలు ఏమిటి? వారికి అర్హతలు ఏమి ఉండాలి?

THE HON. SRI K. VENKATA RAO:—రాబోయే session లో ప్రశ్న వేస్తే జవాబు చెబుతాను.

SRI G. YELLAMANDA REDDI:—ఈ trainees కు ప్రభుత్వమే ఏదైనా సంస్థలలో ఉద్యోగాలు యివ్వాలా? లేకపోతే వారి వారి స్వంతముగా పనులు చేసుకొనవలెనని అర్థమా? ఇందులో ప్రభుత్వంయొక్క ఉద్దేశ్యమేమిటి?

THE HON. SRI K. VENKATA RAO:—ప్రతి మనిషికి training యిచ్చి ఉద్యోగాలు యిచ్చే పరిస్థితులలో ఏ ప్రభుత్వముకూడా ఉండదు. సున్నిత

22nd August 1956]

మార్గాలలో training అయి, పనులు నేర్చుకున్నవారు, వారి వారి వృత్తులలో పనులు చేస్తూ, వస్తువులు తయారుచేసి ఎక్కువ లాభాలు సంపాదించుకుని జీవించ వలెననే ప్రభుత్వం యొక్క ముఖ్యోద్దేశ్యము. ఇలాంటి సున్నితమైన పద్ధతులలో, నవీన పద్ధతులలో వస్తువులు తయారుచేసి అమ్ముకోటానికి 3 వందలు, 4 వందలు, 5 వందల దాకా ప్రభుత్వము అప్పుకూడా యిస్తుంది.

Withdrawal of Land acquisition proposal in Metlapalli village.

192.

*170-Q: SRI V. VISWESWARA RAO:—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state:

(a) whether it is a fact that the Government withdrew the land acquisition proposal in Metlapalli village, Gannavaram taluk, Krishna District;

(b) whether the Government are aware of the fact that the land now proposed by the welfare department is not fit for inhabitation; and

(c) if so whether the Government take necessary steps to acquire the original land and distribute it for house sites?

THE HON. SRI G. LATCHANNA:—

(a) The answer is in the affirmative.

(b) The Collector of Krishna states that the alternative site pro-proposed by the Additional District Welfare Officer in O. S. No. 28/2 of Metlapalli (Village), Gannavaram Taluk and Krishna District was certified by the District Health Officer Krishna as suitable for house sites from the Public Health point of view.

(c) Does not arise.

ప్రభుత్వము యొక్క గ్రామ స్థలము అక్కడ ఉండగా, పొరబాటున private land కు acquisition proceedings తెచ్చినందువల్ల, ఆ జిల్లా కలెక్టరు అది పొరబాటు అని గమనించి ప్రభుత్వానికి ఆ విషయము రిపోర్టు చేశారు. దాని పర్యవసానంగా ఆ proceedings withdraw చేయించి ప్రభుత్వము యొక్క స్థలములోనే lay outs కు ఏర్పాట్లు చేయడము జరుగుతున్నది.

SRI V. VISWESWARA RAO:—ప్రభుత్వము యొక్క స్థలము ఎంత మాత్రము నివాస యోగ్యము కాదని డిప్యూటీ కలెక్టరు రిపోర్టు చేసినతరువాతనే ఆ lay outs ను ఏర్పాటు చేస్తున్నారా?

THE HON. SRI G. LATCHANNA :— డిప్యూటీ కలెక్టరు రిపోర్టు వ్రాశారని విశ్వేశ్వరరావుగారికి డిప్యూటీ కలెక్టరుగారు చెప్పారో, మరెవరు చెప్పారో, లేక అది వారి ఊహాగానమో తెలియదు. కాని అలాంటి రిపోర్టు ఏమీ వ్రాయలేదు. అక్కడ గ్రామములో అవసరమైనవారినందరిని కనుక్కొని, ఆ స్థలము visit చేసి, అది నివాసయోగ్యమని సర్టిఫికేటు మాత్రమే ప్రభుత్వానికి చేరింది.

SRI S. VEMAYYA :—ఈ దరఖాస్తు ప్రభుత్వానికి ప్రప్రథమముగా ఎప్పుడు చేరింది ? ఈ విషయము ఎంత దీర్ఘకాలంగా correspondence లో ఉండి, ఈ పొరబాటు జైటబడ్డదో చెబుతారా ?

THE HON. SRI G. LATCHANNA :— వేరే ప్రశ్న వేస్తే, తప్పకుండా జవాబు తెలుసుకోవచ్చు.

SRI V. VISWESWARA RAO :— ఆ స్థలములో యిదివరలో ఒక గ్రామము ఉండేది, అక్కడ మంచినీరు లేవని, నివాసయోగ్యమైన ప్రదేశము కాదని, ఆ ప్రదేశము విడిచిపెట్టి వేరేచోటులో గ్రామము నిర్మించుకున్నారు. అలాంటి నివాసయోగ్యము కాని ప్రదేశములో మరల గ్రామము నిర్మించటానికి lay outs కు పర్మాటు చేయడము ప్రయోజనకరము కాదని మంత్రిగారు గుర్తించారా ?

THE HON. SRI G. LATCHANNA :— అటువంటి రిపోర్టు ప్రభుత్వానికి రాలేదని మనవి చేస్తున్నాను. Health officer, ఇతరులు ఆ స్థలము visit చేసి, ఆ స్థలము అనుకూలమైనదని స్థిరపరచిన తరువాతనే దానికి lay outs తయారుచేస్తున్నాము.

Accident of the Bus ADS. 56

193.

*501-Q: SRI P. GUNNAYYA:—Will the Hon. the Minister for Co-operation and Commercial Taxes be pleased to state:

(a) the reasons for the accident which took place on 10-6-56 in respect of the bus ADS. 56 running from Parvathipuram to Srikakulam between Veeraghattam and Venkammacheruvu;

(b) the number of passengers in the bus and the number of passengers injured; and

(c) whether any compensation is given to the victims?

22nd August 1956]

THE HON. SRI D. SANJIVAYYA :—

(a) The bus ADS. 56 plying on the route Parvatipuram to Srikakulam met with an accident between M 10/6 and M. 10/7 of the Parvathipuram-Palakonda road due to the breakage of the sub-axil ring of the vehicle.

(b) There were 0 passengers in the bus at the time of accident and none was injured.

(c) Does not arise.

SRI P. GUNNAYYA :— అధ్యక్షా, మంత్రిగారు ఇంగ్లీషులోనే జవాబు చెప్పారు కాని నాకు అది ఏమిటో తెలియలేదు. చాలా ప్రమాద పరిస్థితికి సంబంధించిన ప్రశ్న కాబట్టి తెలుగులో సమాధానము చెబుతారా ?

Mr. SPEAKER :—ఎవరికినీ గాయాలు తగలలేదని చెప్పారు.

SRI P. GUNNAYYA :—ఆ విధముగా జవాబిస్తే, యిక బస్సులలో ప్రయాణము చేసే passengers కు accidents జరిగినప్పుడు, passengers కు గాయాలు తగిలి చనిపోతే, వారి కుటుంబాలకు ప్రభుత్వం compensation ఏమైనా యిచ్చే ఏర్పాటు వున్నదా ?

Mr. SPEAKER :— దానికి provision ఉన్నదండి. అయిననూ దానికి వేరే ప్రశ్న వేయండి. సమాధానము వస్తుంది.

Special enquiry into the needs of the Tobacco growers

194

* 323-Q : SRI M. NAGI REDDI : Will the Hon. the Minister for Agriculture be pleased to state :

(a) whether it is a fact that the Government of India propose to depute a Special Officer to enquire into the needs of the Tobacco Growers in Andhra State ; and

(b) if so regarding what matter the enquiry will be conducted ?

THE HON. SRI K. OBULA REDDI :— ప్రభుత్వం వారు ప్రత్యేకంగా ఒక ఉద్యోగిని పంపించారు. విచారణ జరిపించారు. కాని ఏలాంటి భోగట్టా రాలేదు. కాని పంపించింది మాత్రము వాస్తవమే. దొరపుగాకు పండించే రైతులు చాలా కష్టములలో ఉన్నారు. అందువల్ల యిటీవల గుంటూరులో దొరపుగాకు ఉత్పత్తిదార్లందరూ ఒక మహాసభను ఢిల్లీ వ్యవసాయ శాఖ మంత్రిగారైన జైమగారి అధ్యక్షతక్రింద జరిపించారు. అంతకు

పూర్వము ఈ ఉత్పత్తిదార్లకు ఉండే కష్టనిష్ఠూరాలు అన్నీ దర్యాప్తు చేయించటానికి ఒక కమిటీని ఏర్పాటు చేయాలి అనే ఉద్దేశ్యము ఈ ప్రభుత్వానికి ఉన్న మాట వాస్తవమే. కాని మైనుగారు వచ్చి ఈ సభను జరిపినతరువాత, మీరు కమిటీని యిప్పుడు వేయవద్దు, నేను ఢిల్లీకి వెళ్ళి ప్రత్యేకంగా ఒక ఉద్యోగిని ఈ విషయములో దర్యాప్తు చేయటానికి పంపుతాను అని చెప్పి వెళ్ళారు. దాని ఫలితముగా ఒకరిని పంపించారు. వారు విచారణ చేసిన సందర్భములో వారి findings యింకా ప్రభుత్వా కి రాలేదు. అవి వచ్చిన తరువాత Enquiry committee అవసరమని ప్రభుత్వానికి తోచినట్లయితే, ఏర్పాటు చేస్తారు.

SRI M. NAGI REDDI:—Tobacco growers కు ఉన్న కష్ట నిష్ఠూరాల నివారణకు ఒక Co-operative Society స్థాపించమని చాలా కాలముగా ఆందోళన చేస్తున్నారు. దానిపైన ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి? పైగా ఈ సంవత్సరము విదేశాలకు పుగాకు ఎగుమతి లేదని చెప్పడమువల్ల ఎక్కువగా stock నిలిచిపోయిందని వార్తలు వస్తున్నవి. ఈ స్టాకును అంతా ఎగుమతి చేయడానికి ప్రభుత్వము ఏమైనా చర్య తీసుకుంటున్నదా?

THE SRI K. OBULA REDDI:—దొరపుగాకు ఎగుమతికి వసతులు కల్పించడానికి Tobacco Export Promoters Council అని ఒకటి ఏర్పాటు చేశారు. వీరు విదేశాలకు వెళ్ళి మనకు యిక్కడ ఉత్పత్తి అయ్యే పుగాకు ఎగుమతికి విదేశాలలో Market facilities ఏర్పాటు చేసి వచ్చారు. ఆ కారణముగా ఉన్న stock విడుదల అయినది; పుగాకు ఉత్పత్తిదార్లకు చాలావరకు సౌకర్యాలు ఏర్పడ్డవి. అయినప్పటికినీ ప్రస్తుతము మార్కెటు tight గా ఉన్నదని అంటున్నారు. ఈ విషయములో ప్రభుత్వంకూడా ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నదన్నారు. Government of India వారు కూడా పుగాకు ఉత్పత్తిదార్ల విషయము చాలా సానుభూతితో విచారిస్తున్నారు.

SRI G. YELLAMANDA REDDI:— దొరపుగాకుకు ధరలు సక్రమంగా లేవని, దానికి ఒక సభ జరిపించండి అని మంత్రిగారికి రైతులు విన్నవించినట్లుగా తెలిసింది. ఈ సందర్భములో విదేశ కంపెనీలకు సంబంధించిన ఏజంట్లను గూడ మంత్రిగారు విచారించినట్లుగా తెలిసింది. దానిమీద ప్రభుత్వము యొక్క అభిప్రాయము ఏమిటి? ఏమి చర్య తీసుకోదలచింది?

THE HON. SRI K. OBULA REDDI:—మొన్ననే అలాంటి సభ ఒకటి జరిగినందువల్లనే రైతులకు ఇదివరకు వస్తూన్న ధరలకంటే ఇంకా నాణ్యమైన ధరలు రావడం జరిగిందని తెలుసుకోవాలి.

22nd August 1956]

SRI K. VIJAYA BHASKARA REDDI:— మంత్రిగారి సమాధానములో దొర పుగాకు రైతుల యిబ్బందులన్నీ విచారించినట్లుగా చెప్పారు. కాని మన దేశములో నాటు పుగాకుకూడా ఎక్కువగానే పండిస్తున్నారు. నాటు పుగాకు విషయములోగూడ ప్రభుత్వం శ్రద్ధతీసుకుని విచారిస్తారా?

SHE HON. SRI K. OBULA REDDI:—నాటుపుగాకు మనదేశములో వినియోగమవుతున్నది. కాని దొర పుగాకు విదేశాలకు ఎగుమతి కానున్నది. దొర పుగాకుకు మన దేశములో మార్కెటు సౌకర్యాలు లేవు గనుక ఆ విషయమై ఎక్కువగా ప్రభుత్వము శ్రద్ధ తీసుకోవలసి వస్తున్నది. నాటు పుగాకుకు అట్టి యిబ్బందులు లేవు గనుక, ప్రభుత్వం నాటు పుగాకు విషయంలో శ్రద్ధ వహించడము లేదు. నాటు పుగాకు విషయములోకూడా ఏవైనా యిబ్బందులు ఉంటే, అది ప్రభుత్వం దృష్టికి తెస్తే, తప్పకుండా శ్రద్ధ వహిస్తుంది.

SRI A. BAPINEEDU:— దొర పుగాకు ఉత్పత్తిదార్ల విషయములో కేంద్ర ప్రభుత్వం వారు దర్యాప్తు చేస్తున్నట్లుగా మంత్రిగారు చెబుతున్నారు. అయితే యిప్పుడు మన దేశములో విదేశ వ్యాపారస్థులు I. L. T. D. Company గాని, National Tobacco Company అని గాని, Ballot Company అని గాని, యిలాంటివి ఎన్నో కంపెనీలు వివిధ రకాలుగా అక్రమాలు చేస్తున్నారు గనుక యీ కంపెనీలు పుగాకు వ్యాపారాన్ని monopolise చేయకుండా యీ వ్యాపారమును ప్రభుత్వము ఎందుకు nationalise చేయకూడదు? ఆ విషయము కేంద్ర ప్రభుత్వానికి యీ ప్రభుత్వం సిపార్సు చేస్తారా?

THE HON. SRI K. OBULA REDDI:— ఈ వ్యాపారము అంతా nationalise చేయటానికి యిబ్బందులు చాలా ఉన్నవి. అది చేయాలంటే, చాలా పెద్ద సమస్య. మన ప్రభుత్వానికి మించిన సమస్య.

SRI PRAGADA KOTAIAH:— ఈ పొగాకు రైతులు సహకార సంఘాలు పెట్టి credit facilities కలుగచేయాలని చాలాకాలంగా కోరుతున్నారు. అలా పెట్టుకోవచ్చునని మీరుగారు కూడా సభలో చెప్పినట్లు తెలుస్తోంది. దీనికై ప్రభుత్వంవారు ప్రయత్నంచేస్తారా?

THE HON. SRI K. OBULA REDDI:— Members సహకారం ఉంటే ప్రభుత్వం తప్పకుండా ప్రయత్నంచేస్తుంది.

SRI N. C. SESHADRI:— మంత్రిగారు అనంతపురం జిల్లా పర్యటన చేస్తుంటే ఈ నాటుపొగాకు రైతులు curing facilities లేవని మనవిచేసుకున్నారు.

వారికికూడా curing facilities ఇవ్వడానికి barrens ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా?

THE HON. SRI K. OBULA REDDI :— నాటు పొగాకుకు barren పద్ధతే లేదు.

SRI N. VENKIAH : వర్జీనియా పొగాకుకు మొదట ఉన్నధరలు తరువాత లేవని ప్రభుత్వానికి తెలిసినదా? అందుకు ఏమైనా చర్యలు ప్రభుత్వంవారు తీసుకున్నారా?

THE HON. SRI K. OBULAREDDI :— తీసుకున్నారు.

SRI M. NAGI REDDI :—దొరపొగాకుకు curing facilities విషయంలో ఎప్పుడో కొన్ని సంవత్సరాలక్రితం కొన్నిలక్షల రూపాయలు ఖరీదుపెట్టి engines తెచ్చి గుంటూరులో రోడ్డుప్రక్క పడేశారు. ముఖ్యమంత్రిగారికి కూడా చూపించాను. దండగగా ఎంతకో పడిఉన్నాయి. వీటిని ఉపయోగించడానికి ప్రభుత్వం ఏమి చర్య తీసుకున్నారు?

THE HON. SRI K. OBULA REDDI :— అవును. చాలాకాలం దండుగగా పడిఉంది. గుంటూరు పొగాకు Marketing Committee వారు సంపాదించిపెట్టాలంటే ఈ ప్రభుత్వంవారు కేంద్రప్రభుత్వంవారితో సంప్రదించి రెండు లక్షల రూపాయిల అప్పు సంపాదించడానికి ప్రయత్నిస్తోంది.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—వర్జీనియా పొగాకు curing చేయడానికి డబ్బు ఉండడంలేదు కనుక కేంద్ర ప్రభుత్వం కొంతడబ్బు ఇచ్చి co-operative institutions పెడితే బాగుంటుంది అని అడగడం, కృష్ణమాచారిగారు ఆలోచిస్తామని అనడం జరిగింది. జైన్‌గారు కూడా బాగానేఉంది అన్నారు. దీని విషయం ఏమైనా ఆలోచించారా?

THE HON. SRI K. OBULA REDDI :—ఆలోచిస్తామని చెప్పాను కదా.

SRI B. V. SIVIAH :— మంత్రిగారు జవాబుచెపుతూ నాటుపొగాకు మనదేశంలోనే వినియోగం చేసుకుంటారు కాబట్టి దానికి marketing, ఎగుమతి సౌకర్యాలు అవసరంలేదని చెప్పారు. గుంటూరు జిల్లాలో చాలామంది రైతుల దగ్గర వాటుపొగాకు ఉండిపోయింది. పుట్టి రు 100 లకు కూడా కొనేవారు లేకుండా ఉన్నారనే సంగతి ప్రభుత్వానికి తెలుసా? గుంటూరు జిల్లాలో ఎంత వాటుపొగాకు ఉండిపోయిందో ఆలోచించి ఎగుమతి చేయడానికి సిఫార్సుచేస్తారా?

22nd Augst 1956]

THE HON. SRI K. OBULA REDDI:—ఇతరదేశాలకు ఎగుమతి అనేది నాటుపొగాకు సందర్భంలో ఉదయించనే ఉదయించదు.

SRI PRAGADA KOTAIAH:—మంత్రిగారు సమాధానం చెబుతూ సభ్యులు కృషిచేస్తే సహకార సంఘాలు పెడతాము అన్నారు. కృషిచేయడం అంటే - guarantee లేదుకాబట్టి వీరి ఎదయంలో అప్పులు ఇచ్చే బాంకులు సిద్ధంగా ఉండవు. అందుచేత co-operative societies పెట్టడం సాధ్యంకాదని co-operative department వారు స్పష్టంగా చెబుతున్నారు. దీనిని over-come చేయడానికి కృషిచేస్తారా ?

THE HON. SRI D. SANJIVAYYA:—ముస్సోకి conference లో అన్నిశాస్త్రీల Co-operative Ministers, కేంద్రంలోని Agriculture Minister వచ్చినారు. అక్కడ ఒక తీర్మానం చేశాము ఆరు factories పెట్టాలని; ఆంధ్రలో గుంటూరులో ఒక సిగరెట్టు ఫ్యాక్టరీ పెట్టాలని. ఆ ప్రకారం చర్య తీసుకుంటాము.

Text books for Elementary Schools,

195.

* 401-Q: SRI VAVILALA GOPALAKRISHNAYYA:—Will the Hon. the Chief Minister be pleased to state:

(a) whether the Government have decided on any policy of adopting Text Books to the Elementary Schools under the District Boards and Municipalities and notified them accordingly;

(b) if so, will the Government place the notification on the Table of the House; and

(c) is it a fact that these books will be in use only for one year ?

THE HON. Dr. B. GOPALA REDDI:—

(a) The answer is in the affirmative. The notification will be issued seperately.

(b) A copy* of the Press Release issued on the subject is placed on the Table of the House.

(c) The answer is in the affirmative.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:—జిల్లా బోర్డుల్లో మునిసిపాలిటీలలో పుస్తకాలు నిర్ణయించేటపుడు గవర్నమెంటు ఆలోచన చేస్తు

*Vide appendix I at page 358 infra.

న్నాము, దీనికి కావలసినఏర్పాట్లు చేస్తున్నాము అన్నారు. సంవత్సరానికి ఒకసారి మారుస్తున్నారు. కృష్ణాజిల్లాలో మొన్నటివరకు పుస్తకాలు నిర్ణయించలేదు. ఇతర జిల్లాల్లో కూడా ఉన్నది. పెట్టిన పుస్తకాలు 5 సంవత్సరాలవరకు మార్చకూడదని ఆర్డర్లు ఇస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :—కృష్ణా జిల్లా లో ఈ సంవత్సరం జరుగలేదు. పోయిన సంవత్సరం జరిగిన సంగతి అది. Writ petition వచ్చింది. దానివల్ల ఆలస్యం జరిగింది. అనేక ఇబ్బందులున్నాయి గనుక వీటిని తొలగించడానికి క్రొత్త ప్రణాళిక వేస్తున్నాము.

SRI M. NAGI REDDI :—జిల్లా బోర్డులు మునిసిపాలిటీల విషయంలో మాత్రం వర్తిస్తుంది అన్నారు. ఎందుచేత ? అన్ని జిల్లాలకు ఒకేరకంగా ఉండకుండా జిల్లా జిల్లాకు వేరుగా ఎందుకు ? 15% ప్రభుత్వానికి ఇవ్వాలి అన్నారు. Market price fix చేయకుండా 15% తీసుకుంటాము అంటే అదికూడా కలుపుకుని వారు rate వేస్తారు. దీనివల్ల పుస్తకాలు చవకగా లభించవు. దీని విషయం ఆలోచిస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :— మూడు ప్రశ్నలను ఒకే ప్రశ్నలో ఇమిడ్చారు నాగిరెడ్డిగారు. Mission Schools వాళ్లు వారి Text Books వారే వేసుకుంటారు. Jesus Christ గురించి కొన్ని పాఠాలు ఉండవచ్చు. అన్నీ తీసి secular గా వుండే Text Books పెట్టడానికి కొన్ని ఇబ్బందులు ఉండవచ్చును. జిల్లా బోర్డులు, మునిసిపాలిటీలలో successful గా ఉంటే మిగతావాటి విషయం ఆలోచించవచ్చు. శ్రీకాకుళం జిల్లానుంచి హిందూపురం వరకు ఎందుకు ఒకే పుస్తకాలు పెట్టకూడదు అన్నారు. ఇదికూడా ఆలోచించవలసిందే, గోవిందరాజులు కమిటీవారు రాష్ట్రాన్ని నాలుగు regions క్రింద విభజించాలని చెప్పారు. వారు చెప్పిన కారణం ఏమిటంటే, అలా విభజించని పక్షంలో ఒకే పబ్లిషరుకు monopoly వస్తుంది. ఆ పబ్లిషరు ఏ తెనాలినుంచో ఏలూరునుంచో వస్తాడు. అట్లా నాలుగు regions గా distribute చేస్తే నలుగురు publishers కు ఉత్సాహం కలుగ చేయవచ్చును. 15% విషయం పాఠ్యపుస్తకాలకు price ముందుగానే fix చేస్తారు. దానికి ఇప్పటికే కొన్ని నియమాలున్నాయి. ఆ price నిర్ణయంతో 2, 3 జిల్లాలకు ఒక region ను ఒక పబ్లిషరుకు అధికారం ఇస్తే కొన్నిలక్షల కాపీలు అమ్మకం అవుతాయి. అందులో 15% ప్రభుత్వానికి ఇస్తే ఎలా ఉంటుంది అని అడిగాము. Final orders ఏమీ ఇంకా వేయలేదు. వాళ్ల objections మాత్రం అడిగాము.

SRI T. JIYYAR DAS :—అధ్యక్షా, ఈ పాఠ్యగ్రంథాలు అన్నీకూడా వ్యక్తులు రచించినవి. వ్యాపారరీత్యా పోటీలోకి వస్తున్న గ్రంథాలలో ముఖ్య

ముగా వీటిలో పిల్లితలకు రెండు కొమ్ములుంటవి అని ప్రారంభము అయేవి. వాటిని మార్చి మన జాతీయ సృష్టికి సంబంధించిన గ్రంథాలను ప్రత్యేకముగా ప్రభుత్వము వారే వ్రాయించే ఏర్పాటు ఏమైనా ఉన్నదా ?

THE HON. Dr. B. GOPALA REDDI :—చాలా చాలా ఊహలు ఉన్నాయిగాని ప్రప్రథమముగా ఏదో కొంతపని చెయ్యవలెను కాబట్టి ఈ ప్రణాళిక చేసినారు. తరువాత క్రమేణ జియ్యరుదాసుగారు చెప్పినట్లు చెయ్యనచ్చును. ఇతర రాష్ట్రాలు ఏ విధముగా చేస్తున్నవో మనము ఆలోచించుకొనవచ్చును.

SRI PILLALAMARRI VENKATESWARLU :—ఇపుడు ఏదో regions ఏర్పాటు చేస్తాము. దానివల్ల publishers లో monopoly లేకుండా పోతుంది. అందువల్ల గోవిందరాజులుగారు నాలుగు regions చెయ్యమని అన్నారు. గాని అది సరైన పద్ధతికాదు. మొనాపొలి ఎవరికో ఒక్కరికి పోతుందని నాలుగు రీజియన్సు చెయ్యడమువల్ల ధరలలో వ్యత్యాసము వస్తుందన్న విషయము దృష్టిలో పెట్టుకొని అందరికి ఒకేవిధమైన Text Books ఉండవలెనని ప్రభుత్వం గుర్తిస్తుందా? Text Books లో రీజియనుకు, రీజియనుకు మార్పు ఉండడంవల్ల ఆఫీసర్లకు transfer అయినపుడు వారి బిడ్డలు చాలా ఇబ్బంది పడతారన్న విషయము గుర్తుపెట్టుకొని monopoly మాత్రమే కాకుండా మన State అవసరం గుర్తుపెట్టుకొని ఈ ఆర్డర్లను ప్రభుత్వం మారుస్తుందా ?

THE HON. Dr. B. GOPALA REDDI :—ఈ విషయము చాలా తృప్తికరముగా కమిటీవారు ఆలోచించినారు. హిందూపురంనుంచి శ్రీకాకుళం వరకు ఒకేవిధముగా చెయ్యడానికి సాధకబాధకాలు ఆలోచించాలి. స్థానికపదాలు ఇతరులకు అర్థం కాకపోవచ్చును. చంద్రగిరికోట అంటే దానినిగురించి శ్రీకాకుళం వారికన్న చిత్తూరు వగైరా ప్రదేశాలలో విద్యార్థులు ఎక్కువ ఆసక్తితో చదువుకొనవచ్చును. అట్లాగే వంశధారగురించి హిందూపురంలో చెప్పేదానికన్న అక్కడ ఉత్తరవెన్నారుగురించి చెపితే కొంత అర్థం అవుతుంది. స్థానిక విషయాల గురించి అక్కడ ఉన్న పరిజ్ఞానంలో చెపితే బాగాఉంటుంది. అన్నీ ఒకటే చెయ్యవలెనంటే కొంత కష్టంగాఉంటుంది. గోపిరెడ్డిగారి కథ, పల్నాటివీరుల చరిత్ర గుంటూరు జిల్లాలో చెప్పితే బాగా ఉంటుంది.

SRI P. SRIRAMULU :— Elementary Text Books గవర్నమెంటే ప్రచురిస్తు చేసేవిధానం బాగానే ఉన్నది. కాని schools open చేసిన మూడుమాసాల వరకూ Secondary School Text Books రాని పరిస్థితులు ఉన్నవి. అట్లు జరగకుండా ప్రభుత్వం సరియైన అదనులోనే పబ్లయి అయ్యేటట్లు చేస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :—ఈ విషయము చాలా శీఘ్రముగా ఆలోచించి అసలు ఈ సెకండరీబుక్సుకు ఈ మాదిరిగా ఆలస్యము కాకుండా చెయ్యటానికి time table ముందుకు వెళ్ళేరు. ఇంతకుముందు మే జూన్ నెలలోగాని Head-Masters నిర్ణయం చేసేవారుకారు. కాని, ఇప్పుడు వెనుకకు మూడునెలలు వెళ్ళాం. ఇకముందు సక్రమముగా మేనెలలోనే Text Books available గా ఉండేటట్లు ఒక calendar of dates తయారుచేసినారు. అందువల్ల అటువంటి ఆలస్యంకాదు. ఒకవేళ ఆలస్యం అవుతుందనే భయం ఇప్పుడే శ్రీరాములుగారికి వస్తే అటువంటి భయం లేకుండా కాలనిర్ణయం చేసుకొంటే ఈ ప్రమాదాలు రావు.

SRI PILLALAMARRI VENKATESWARLU :—Private institutions ను ఎందుకు పెట్టలేదు అని అంటే ఏవో కొన్ని principles ఉంటాయి ; Mission schools మతప్రచారము చేసుకొనడానికి అని అన్నారు. International Figures గురించి చెబితే ఏమీ అభ్యంతరం ఉండదు. ఈ రోజున కొన్నిస్కూల్సును మినహాయించడంవల్ల అక్కడఉన్న విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుందికనుక ఒక region లోనైనాసరే ఒకేవిధమైన Text Books పెట్టడానికి ప్రభుత్వం ఎందుకు ఆలోచించలేదు ?

THE HON. Dr. B. GOPALA REDDI :—ఇప్పుడు ఉన్న పద్ధతి ప్రకారం ఏ స్కూలువారు ఆ స్కూలుకు Text Books నిర్ణయించుకొనవచ్చును. ఇప్పుడు మనము కొత్తగా ప్రారంభం చేస్తున్నాము. జిల్లా బోర్డు మునిసిపల్ స్కూల్సు 80% ఉన్నవి. ఇది బాగా ఉంటే తరువాత extend చేసుకొనవచ్చును. కొన్ని పుస్తకాలలో రామాయణము, భారతము ఇవన్ని చెపుతాము; మరికొందరు మహాభారతం గురించి, మరికొందరు క్రైస్తును గురించి, ఈ మాదిరిగా స్థానిక విషయాల గురించి చెప్పుకొనవచ్చును. ఇది కాకుండా uniform గా పెడితే కొంత ఇబ్బంది రావచ్చును. ఇది ప్రాతిపదికగా ఆలోచిస్తున్నాము. ఇది బాగా ఉంటే తక్కిన స్కూల్సుకు, private schools కు compulsary చెయ్యవచ్చును.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—ఇది గ్రాంధిక భాషా, వ్యవహారిక భాషా ప్రాతిపదికమీద regions ఏర్పాటుచేస్తున్నారా లేకపోతే పోటీలేకుండ ఉండడానికి చూస్తున్నారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :— ఈనాడు అమలులోఉన్న rules ప్రకారము Text Books తయారుచేయించవలెను. Text Books ఏ మాదిరిగా చేయించవలెనో దానికి కొన్ని rules ఉన్నవి. ఇప్పుడు వానిని ఏమీ మార్చదలచుకోలేదు.

22nd August 1956]

Payment by Publishers for the Text books selected.

196.

*431-Q: SRI M. NAGI REDDI:— Will the Hon. the Chief Minister be pleased to state:

whether the Government have ordered that the publishers should pay to the Government an amount not less than 15% of the cost price of the text books prescribed for primary schools run by the District Boards and Municipalities?

THE HON. Dr. B. GOPALA REDDI:— The Answer is in the negative.

Amending the Zamindari Abolition Act.

197.

*684-Q: SRI P. GOPALU REDDI :— Will the Hon. the Minister for Revenue be pleased to state:

(a) whether Government have decided to amend section 38 of the Zamindari Abolition Act on the representation made by the Board of Trustees of Sri Subramanyaswamy temple, Tiruttani in Chittoor District; and

(b) if so, whether the Government propose to introduce a bill to that effect during the present session?

THE HON. SRI K. CHANDRAMOULI:—

Clauses (a) and (b) : The matter is under the consideration of the Government and necessary legislation will be undertaken after a final decision has been taken in the matter.

SRI P. GOPALU REDDI:—మనము ఈ ప్రస్తావనచేసి చాలా రోజులు అయినది. ఇంకా ఎంతకాలం పడుతుందో మంత్రిగారు చెప్పగలరా?

THE HON. SRI K. CHANDRAMOULI:— మేముకూడా త్వర లోనే చెయ్యవలెననే ఆలోచనలో ఉన్నాము. కాని దీనిని గురించి కావలసిన information సక్రమముగా రావ సి ఉన్నది. ధనం ఎక్కువగా వ్యయం అవు తుందనే విషయము ఆలోచించి సాధ్యమైనంత త్వరలోనే ఈ amendment తీసు కొని రావడానికి ప్రయత్నించుచున్నాము.

SRI B. SANKARAIAH:— ఇది ఏవిధమైన అమెండుమెంటో తెలియ చేస్తారా?

THE HON. SRI K. CHANDRAMOULI :— Charitable and

Religious Institutions కు సంబంధించినంతవరకు, estate గా కన్వర్టు అయిన తరువాత వాటిని తీసుకొని, మామూలుగా అందరికి ఇచ్చినట్లుగానే వాటికికూడా compensation, ఇవ్వాలి. పీటికికూడా Rent reduction వచ్చినది. కాని కొన్నింటికి చేసినపుడు annual allowance ఇస్తున్నారు. ఇటువంటి institutions కు తస్తీబు allowance అంటారు. ఇవి శాశ్వతముగా ఉండాలి కనుక వాటికి ప్రతిసంవత్సరం ఇస్తే బాగుంటుంది. ఒకసారి 10/- ఇస్తే రెండు ఏళ్లకు institutions పడిపోతాయి అనే దృష్టితో ఈ సెక్షను amend చేసి ఇవ్వవలచుకొన్నాము. ప్రతి సంవత్సరం ఇవ్వాలి కాని ఒక్కసారి కాదు కనుక payment by annuities అనేదే ఈ amendment యొక్క ఉద్దేశము.

SRI P. GOPALU REDDI :—రాబోయే సెప్టెంబరు సెషన్‌లో ఈ అమెండుమెంటు వస్తుందని నమ్మవచ్చునా ?

THE HON. SRI K. CHANDRAMOULI :— ఇప్పుడపుడే చెప్పలేము.

Regional Advisory Bodies for Development of Minerals.

198.

* 438-Q : SRI M. NAGI REDDI :— Will the Hon. the Minister for Planning and Industries be pleased to state :

(a) whether the Central Government have constituted four Regional Advisory bodies to advise on the implementation of the programme for the development of minerals ;

(b) the regional body to which the Andhra State has been attached ; and

(c) who is the Andhra representative on that Advisory Board ?

THE HON. SRI K. VENKATA RAO :—

(a) and (b) : According to a Press note issued by the Government of India, there will be four regional councils to advise the Government of India on the control, regulation and execution programme of mineral development one for each of the four regions namely North-West, Eastern, Central and Southern region. But the regional advisory bodies have not yet been constituted. The Andhra State is included in the Southern region.

(c) A representative of the State Government will be nominated as soon as the official communication is received from the Government of India regarding the Constitution of the Regional Advisory Bodies.

(ఎ) పత్రికలలో ప్రకటించిన ప్రకారము ఇండియా ప్రభుత్వమువారు ప్రాక్, పశ్చిమ, ఉత్తర, దక్షిణ ప్రదేశాలలో ఈ సంస్థలు ఏర్పాటుచెయ్యడానికి నిర్ణయించారు.

(బి) ఆంధ్రదేశము దక్షిణధృవంలో ఉన్నది.

(సి) India గవర్నమెంటువారినుంచి ఉత్తర్వురాగానే మహారాష్ట్రాంతరపున ఒక సభ్యుని ఏర్పాటుచెయ్యడము జరుగుతుంది.

SRI M. NAGI REDDI :— పత్రికలలో పడినదానిని బట్టి మంత్రిగారు చెప్పారు అంటే కేంద్రప్రభుత్వం regional కమిటీ ఏర్పాటుచేసినట్లు ఏమీ రాలేదా?

THE HON. SRI K. VENKATA RAO :—వస్తే అదే చెప్పియుందును.

SRI G. YELLAMANDA REDDI :— అధ్యక్షా ! అధికార సభ్యులనా, అనధికార సభ్యులనా నియమిస్తారు ?

THE HON. SRI K VENKATA RAO :—ఈ వేళే ఆరహస్యంచెప్పను.

SRI V. VISWESWARA RAO:— మంత్రిగారు పత్రికలలో వచ్చిన వార్తలు ఆధారముగా చెబుతున్నారు. అది సరికాకపోతే ఆంధ్రరాష్ట్రానికి ఏర్పాటు చేస్తారా ?

THE. HON SRI K. VENKATA RAO :— అవి Regional bodies. ప్రాక్‌పశ్చిమ ఉత్తరదక్షిణాలకు పెట్టడానికి గవర్నమెంటువారు నిర్ణయించుకున్నారు. Communication వస్తే దానిని గురించి ఏర్పాటుచేస్తాంగాని ఇంకొక body అనవసరం.

Extension of Electricity to Pullampet town.

199.

* 376-Q : SRI P. VENKATASUBBAYYA:— Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state:

the action taken on the memorandum presented to him on 17-6-1956 by Sri P. Venkatasubbaiah, M. L. A. and Sri A. V. Subbaiah, District Congress Committee member, Cuddapah, with regard to the extension of Electricity to Pullampet town and Obili and Chitvel firkas, in Rajampet taluk of Cuddapah District ?

THE HON. SRI G. LATCHANNA :—A proposal for extension of supply to Pullampet, Anantayyagaripalli, Kommanavaripalle and Vallurpalle villages at an estimated cost of Rs. 3,39,200 is under consideration of the Government.

[22nd August 1956

The question of giving electric supply to Poli, Kichamambapuram, Narayana Nelluru, Obili, Singareddipalle, Penagaluru, Tanguturu, Lebaka, Konapuram and Rangayapalle villages of Obili firka and Yellampeta, Madhavaram and Kotapadu villages of Siddhavattam taluk was investigated but the scheme was found to be unremunerative.

The question of giving electric supply to Obannapalli, Thimmasettipalle, Yellavarikhandrika, Nagavaram, Maharajapuram, Nagireddipalle, Kampasamudram, Kampasamudram Agraharam and Chitvel villages of Chitvel firka was first investigated during the period from October to December 1955 and re-investigated in March 1956 but the scheme was found to be unremunerative.

Further re-investigation will be taken up as and when additional loads come up in these areas.

THE HON. SRI G. LATCHANNA :—పుల్లంపేట, అనంతయ్యగారిపల్లె, కొమ్మునూరుపల్లి, వల్లూరుపల్లి గ్రామాలకు సుమారు 3 లక్షల 39 వేల 200 రూపాయలు ఖర్చుగా కలిగిన scheme ప్రభుత్వం పరిశీలన చేస్తున్నది. ఓబుల్ ఫిర్కాలో పోలి, కిచిమంబాపురం, నెల్లూరు, ఓబిలి, సింగారెడ్డిపల్లి, పెనగలూరు, టంగుటూరు, లేబాక, కోనాపురం, రంగాయపల్లి గ్రామాలకు శిద్ధవటం తాలూకాలో ఎల్లంపేట, మాధవరం, కోటపాడు గ్రామాలకు ఒక scheme ఏర్పాటు చేయడం సరైనటువంటి లాభసాటిగాలేదని అభిప్రాయపడడం, చిట్వేలు firka కు చెందిన ఓబన్నపల్లి, తిమ్మాశెట్టిపల్లి, ఎల్లవారు ఖండ్రిక, నాగవరం, మహారాజపురం, నాగిరెడ్డిపల్లి, చిట్వేలు గ్రామాలకు మరొక scheme కూడా తయారై అదికూడా remunerative గా లేకుండా వున్నందువల్ల తిరిగి extra load గురించి ఆలోచిస్తున్నారు. Extra load వచ్చిన తరువాత దీనిని పునఃపరిశీలన చేస్తారు.

SRI P. VENKATASUBBAYYA :— ఈ పరిశీలన పూర్తయి ఎప్పుడు అమలు పరుస్తారో తెలుసుకోవచ్చునా ?

THE HON. SRI G. LATCHANNA :—జిల్లాలవారీగా scheme లు వరుసక్రమము ననుసరించి ఒక list తయారు చేయవలెనని Chief Engineer ను కోరడమైనది. ఆ list, డబ్బుయొక్క అవకాశం కొలది, వరుసక్రమంగా అమలు పెట్టబడుతుంది.

SRI G. RAMI REDDI :—అధ్యక్షా, శిద్ధవటంనుంచి బద్వేలు వరకు చెన్నూరుమంచి మైదుకూరువరకు గల గ్రామాలకు సంబంధించిన విద్యుచ్ఛక్తి పథకం ఏమయినది ?

22nd August 1956]

THE HON. SRI G. LATCHANNA :—వేరే ప్రశ్న వెయ్యండి.

Furniture for District Board Schools in Srikakulam District.

200.

*455-Q: SRI P. NARASIMHAPPARAO :— Will the Hon. the Chief Minister be pleased to state:

(a) whether the Srikakulam District Board purchased furniture for the schools without calling for tenders;

(b) what is the value of the furniture purchased for 1954-55 and 1955-56;

(c) whether the District Board has communicated the approved tender rates to the various institutions while calling for their requirements or indents for the said two years;

(d) whether the furniture was supplied to the various institutions as per specifications required by the institutions in their indent; and

(e) whether the price of the furniture was paid before check-measurement, before delivery of the furniture to the institutions by the contractors and before receipt of certificates from the heads of the institutions to which the furniture was supplied?

THE HON. Dr. B. GOPALA REDDI :—

(a), (b), (c), (d) and (e) :— No information is available. A report has been called for from the Special Officer, Srikakulam District Board.

SRI P. NARASIMHAPPARAO :— ఈ question యిచ్చి 10 మాసాలయిపోయింది. First meeting అయిపోయింది. Second sitting లో వున్నాం. అదికూడా అయిపోయింది. Special Officer, P. A. లు ఈ మో స్తరుగా అన్యాయం చేస్తుంటే ఎంతవరకు Government ఆలోచిస్తారు? ఎంతవరకు ఊరుకుంటారని మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను. 10 మాసాలయినా జవాబు రాకపోవడం శోచనీయంగా వున్నదని మనవి చేస్తున్నాను.

Mr. SPEAKER :— ప్రశ్న వేయండి.

THE HON. Dr. B. GOPALA REDDI :— వేయి రూపాయలకు పైగా వున్నప్పుడు tenders పిలువాలని rules యిప్పుడే వున్నాయి. ఆ మాదిరిగా చేసివుంటారని అనుకుంటున్నాను. అవునా లేదా అనే విషయం Special Officer నుంచి report అడిగాము. Report త్వరలోనే రాగలదని ఆశిస్తున్నాను.

SRI P. NARASIMHAPPARAO:— ఎందుచేతనంటే లక్షా 25 వేల రూపాయల furniture తీసుకువచ్చారు. అసలు estimate, check measurement కూడా ఏ officer చేయడంలేదు. Government డబ్బు యీ మోస్తరుగా దుర్వినియోగం చేస్తూంటే అది ఏ విధంగా district లో వుంటుందో ఆలోచించవలసిందని మనవి చేస్తున్నాను.

THE HON. Dr. B. GOPALA REDDI:— గౌరవ సభ్యులు చెప్పేది అర్థం కావడంలేదు. Tenders call for చేశారనా? లేక చేయలేదనా?

SRI P. NARASIMHAPPARAO:— Government tenders call for చేశారా లేదా? Approval tenders కు యిచ్చారా లేదా? ఆ tenderer registered contractor అవునా కాదా? తరువాత checkmeasurement మీ Department Technical officer చేశాడా లేదా?

THE HON. Dr. B. GOPALA REDDI:— ఇది schools కు supply చేసిన furniture. దీనికి ఒక school విషయంగా బహుశః వేయి రూపాయలు లోపువుంటే tenders call for చేయవలసిన అవసరం లేదేమో; నాకు తెలియదు. లక్ష అనేది మొత్తం కావచ్చు. ఒక school ను తీసుకొన్నప్పుడు అది వేయి రూపాయల లోపలే వున్నటువంటిది.

SRI P. NARASIMHAPPARAO:—అలా యివ్వడం లేదు. మొత్తం మీదే tenders పిలిచారు.

THE HON. Dr. B. GOPALA REDDI:— We have no information.

SRI PILLALAMARRI VENKATESWARLU:—అధ్యక్షా, ఇప్పటికి 10 నెలల అయినది యీ ప్రశ్న వంపించి.

SRI P. NARASIMHAPPARAO:— Ten months అయిపోయింది ప్రశ్న వంపించి. First sitting అయిపోయింది. Second sitting కూడా అయిపోతున్నది. ఇప్పుడు మళ్లా వంపించి one month అయినది.

SRI PILLALAMARRI VENKATESWARLU:—Question యిచ్చి 10 నెలలు అయిన తరువాత no information అని సమాధానం వచ్చినట్లయితే ఇక రక్షణ అనేది ఎక్కడున్నది?

Mr. SPEAKER:—I quite agree with the Hon. Member that the answer given now is no answer. I will call for an answer.

22nd August 1956]

THE HON. SRI A. B. NAGESWARA RAO:–I assure the House that I will call for the information. I will contact the Special Officer today and I will furnish the information to-morrow.

SRI P. GUNNAYYA :— On a point of order, Sir, ఇప్పుడు ప్రధాన మంత్రిగారు శలవిచ్చారు. P. A. గారు యింకా furniture supply చేయకుండానే డబ్బు యిచ్చేశారు. మొన్ననే స్థానిక పరిపాలన మంత్రిగారు ఏమి చెప్పారంటే ఏదయినా తప్పుంటే మాకు చెప్పండి అన్నారు. 15 మంది M.L.A. లు సంవత్సరంనుంచి ఆ P.A. ను transfer చేయమంటే చేయలేదు.

Mr. SPEAKER —అది point of order కాదు.

Loans for Cottage Industries.

201. * 503-Q: SRI P. GUNNAYYA :— Will the Hon. the Minister for Planning and Industries be pleased to state:

(a) the amount provided in the State Budget for grant of loans for the development of Cottage Industries in 1956-57;

(b) the amount allocated out of it to Srikakulam District; and

(c) the amount of loans granted in 1955-56 to Srikakulam District?

THE HON. SRI K. VENKATA RAO:—

(a) A sum of Rs. 64,000 has been provided in the Budget Estimate for 1956-57 towards loans for the development of Cottage Industries.

(b) The Government have not allocated these amounts district-war.

(c) Rs. 7,300 (Rupees Seven thousand and three hundred only.)

(ఎ) 1956-57 సంవత్సరంలో 64 వేల రూపాయలు budget లో provision వున్నది.

(బి) జిల్లాలవారీగా యీ సొమ్ము పంచడంలేదు.

(సి) శ్రీకాకుళం జిల్లాలో రు 7,300 లు ఆప్పుక్రింద యివ్వబడింది.

SRI P. GUNNAYYA :—శ్రీకాకుళం జిల్లాలో యిచ్చివటువంటి డబ్బు తక్కువ. పూజ్యులు మంత్రిగారు కాస్త ఎక్కువ చేస్తారని ఆశిస్తున్నాము.

THE HON. SRI K. VENKATA RAO :—గున్నయ్యగారు దరఖాస్తు పట్టుకువస్తే అంతకు 10 రెట్లు యివ్వడానికి Government సిద్ధంగా వున్నది.

SRI P. SRIRAMULU :—Cottage Industries కు loan ఎంత మొత్తం యివ్వవచ్చు?

THE HON. SRI K. VENKATA RAO :—దానికి పెట్టుకునే దరఖాస్తును బట్టి వుంటుంది. ఇప్పుడుకనుక అది State Aid to Industries Act క్రింద అయితే యింత అని వున్నది. Corporation అయితే ఒకటున్నది. Indian Corporation అయితే ఎక్కువవున్నది. కాని సాధారణంగా Cottage Industries కు అంత పెట్టుబడి అవసరం లేదు.

SRI D. RAMABRAHMAM :— అధ్యక్షా, మొన్న Planning Seminar సందర్భంలో Textile Company నుంచి వచ్చినటువంటి 15 spindle yarn plant - ను కూడ కొన్ని society లు పెట్టుకొంటామని అంటే దానికి కూడా అప్పు మంజూరు చేసే అవకాశాలు కలిగిస్తారా ?

THE HON. SRI K. VENKATA RAO :— Society లకు అప్పు యివ్వడం గురించి Co-operative department ను అడగాలి. ఇది అసలెలాపనిచేస్తుందో చూడడానికి machine కోసం order చేశాము. వచ్చినతరువాత సాధకబాధకాలు చూచుకొని ఎట్లా చేయాలో ఆలోచించి ఎంతవరకు వీలుంటుందో చూస్తాం.

SRI G. YELLAMANDA REDDI :— అధ్యక్షా ! ఈ loans grant చేసే సందర్భంలో చాలా విపరీతమైన ఆలస్యం జరుగుతోంది. నెల్లూరు జిల్లాలో సంవత్సరం క్రితం నాడు apply చేసినప్పటికీ యింతవరకూ రాలేదు. మంత్రిగారు తక్షణం విచారణ చేయించి ఆలస్యం జరుగకుండా అందేటట్లు చేస్తారా ?

THE HON. SRI K. VENKATA RAO :— నా notice లోకి వచ్చిన అన్ని విషయాలలో తక్షణం loans sanction అయ్యేటట్లు చూస్తున్నాం. ఇంకా ఏమయినా వుంటే నా దృష్టికి తీసుకురండి.

SRI T. JIYYAR DASS :— అధ్యక్షా ! Cottage Industries క్రింద తోళ్ల పరిశ్రమ కూడా వస్తుందా ? వస్తే తోళ్లపరిశ్రమ చేసే, హరిజనులు, గ్రామాలలో వుండేటటువంటివారికి ఏ విధమైన property లేదు. అట్టి property పైన security యివ్వండే ఏరకమైన loans యివ్వకూడదని Assistant Director of Industries and Commerce అభ్యంతరం పెడుతున్నారు. అది మీ notice కు వచ్చిందా ?

THE HON. SRI K. VENKATA RAO :— నా notice కు రాలేదు కాని హరిజనులైనా గిరిజనులైనా, వృద్ధ జనులైనా, బాలురైనా కూడా అందరికీ security లేకుండా వృత్తి నడిపించుకొనేవారికి 400 రూపాయలు, 800 రూపాయలు, 500 రూపాయలు అప్పు యివ్వవచ్చునని order యిదివరకే అమలులో వున్నది. ఎవరికైనా local Director అలా యివ్వకపోతే నా దృష్టికి తీసుకు రావలసినది.

22nd August 1956]

SHORT NOTICE STARRED

Preparation of 'Asavas and Arishtas'.

201-A.

SNQ. 878-B-Q: SRI A. KALESWARA RAO:—Will the Hon. the Minister for Local Administration and Prohibition be pleased to state:

(a) whether it is a fact that the Public and some Ayurvedic doctors have made representations to the Government to remove the restrictions placed on the preparation of 'Asavas' and 'Arishtas' under the Prohibition Act;

(b) whether the Honourable the Minister has told them that the restrictions would be removed;

(c) if so, when those restrictions would be removed; and

(d) at what stage the matter now stands?

THE HON. SRI A. B. NAGESWARA RAO:—

(a) The answer is in the affirmative.

(b) I told them that the matter would be considered by the Government.

(c) & (d) The matter is under the consideration of the Government.

SRI B. SANKARAIAH:— అసలు మొట్టమొదట ఎందుకు నిషేధించారు.? ఇవి త్రాగినవారి ఆరోగ్యం చెడిపోయిందా?

THE HON. Sri. A. B. NAGESWARA RAO:—అప్పుడు యిదికూడా intoxicating drinks అని నిషేధించారు. All India Ayurvedic Conference, Andhra Ayurvedic Conference చాల మంది ఆయుర్వేద మండలులు representation చేసిన తరువాత దీర్ఘంగా ఆలోచించి నిన్నటి రోజునే ప్రభుత్వం యీ నిర్ణయం తీసుకున్నదని మనవి చేస్తున్నాను.

[*Note*:—An asterisk * at the commencement of a speech indicates revision by the Member.]

II. MOTION UNDER RULE 74 OF ASSEMBLY RULES.

(1) Non-availability of Text-books

Mr. SPEAKER:—Sri S. Vemayya wants to draw the attention of Government regardinig non-availability to pupils and students of text-books though the schools are opened three months back.

THE HON. Dr. B. GOPALA REDDI :— I have no information.

గౌరవనీయులైన సభ్యులుకూడా చెప్పలేదు. అది ఎక్కువగ సుబ్బారెడ్డి గారికి తెలిసి ఉంటుంది - వారంరోజులక్రింద వచ్చాయట.

SRI A. C. SUBBA REDDI:—The books have been received three days back.

(2) Retrenchment of elementary school teachers in the Andhra State.

Mr. SPEAKER:—Some time back Sri G. Yellamanda Reddi gave notice of a motion to call the attention of Government to the retrenchment of elementary school teachers in the Andhra State.

THE HON. Dr. B. GOPALA REDDI:— అది చాల పెద్ద విషయం. వారికి un-employment లేకుండా చేయవలెనని కదా మీ ఉద్దేశం! అది చేయడానికి మేము సర్వవిధాలా ప్రయత్నం చేస్తున్నాం. ఉద్యోగం లేకుండా వారిని వీధులలోకి పంపించాలని మా ఉద్దేశం కాదు. 20 ని 25 చేస్తే దానివల్ల కొంత strength ఎక్కువ అవుతుందని మా ఉద్దేశం. ఆర్థికంగా మిగులుతుందా లేదా అనే point కంటే కూడ దానివల్ల ఎక్కువ ఉత్సాహం తీసుకొని enrolment of students ఎక్కువగా జరుగుతుందనే ఉద్దేశంతో చేస్తున్నాం. దానివల్ల కొంత మందికి effect అవుతుంది. కాని వారందరికి కూడ ఎక్కువ schools పెట్టి ఉద్యోగాలు కల్పించడానికి మేముప్రయత్నం చేస్తాం. ఆ విషయం D. P. I. గారితో కూడ మాట్లాడాను.

SRI PILLALAMARRI VENKATESWARLU:— కొంతమంది services dispense చేస్తూ నోటీసులుకూడా serve చేశారు. వెంటనే ఆపుచేయమని ఉత్తరువులు పంపిస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI:— రూల్సు ప్రకారం 3 నెలల నోటీసు ఇవ్వాలి కాబట్టి నోటీసు ఇచ్చారు. Notice does not mean termination of services. Rules ప్రకారం ఇచ్చారు. We are trying to provide all

of them in the new schools. Enrolment ఎక్కువఅవుతుంది. More sections will have to be opened. We shall see how far we can help them.

SRI G. YELLAMANDA REDDI :— ఇక retrenchment ఈ point మీద జరగదని ముఖ్యమంత్రిగారు వాగ్దానము చేసినట్లు తీసుకోవచ్చునా ?

THE HON. Dr. B. GOPALA REDDI :—అట్లా మీరు హరిశ్చంద్రుడి వాగ్దానం తీసుకోబోకండి. మేము ప్రయత్నం చేస్తున్నాం. కొద్దిగా ఉంటే ఉండవచ్చును. కాని ఎంత తగ్గించడానికి వీలుఅవుతుందో అంత తగ్గించడానికి ప్రయత్నం చేస్తాం. కేవలం ఏ retrenchment ఉండదని నేను చెప్పలేను.

III. HALF-HOUR DEBATE ON ALLOCATION OF CENTRAL REVENUES BY THE FINANCE COMMISSION.

Mr. SPEAKER :—I have suspended the rule regarding the order of business for to-day. Sri Vavilala Gopalakrishnayya may now speak.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— అధ్యక్షా ! ఈ Finance Commission ఐదు సంవత్సరముల కొకసారి రావలెనని మన Constitution లో ఉన్నది. 1920 వ సంవత్సరం వరకు ఒక ప్రత్యేక నిర్ణయ మంటూలేకుండా, డబ్బు అంతా కేంద్రీకరణ అయిఉండేది. కాని 1920 వ సంవత్సరంలో రాష్ట్రాలకు కొంత డబ్బు ఈయవచ్చుననే అభిప్రాయంతో ఈ Commission ను వేయడం ప్రారంభించారు. మొదట Meston అనే ఆయన అధ్యక్షత క్రింద ఒక కమిటీ వేసి, Meston award తీసుకొని వచ్చి దాని ప్రకారంగా వారు రాష్ట్రాలకును, కేంద్రానికిని ఉండవలసిన డబ్బును కొంత వికేంద్రీకరణ చేశారు. ఆ తర్వాత ఇది చాలదని నెహ్రూ కమిటి (Motilal Nehru అధ్యక్షులుగఉన్న కమిటీ) రాష్ట్రాలకు కేంద్రానికి ఉండవలసిన ఆదాయాలు విరివిగా ఉండాలని చెప్పారు. అటుతర్వాత గవర్నమెంటువారుకూడా నిర్ణయించి కేంద్రానికి కొంత డబ్బు, రాష్ట్రానికి కొంతడబ్బు ఉండవలెనన్నారు White paper లో కేంద్రానికి ఎంత ఉండవలెనో రాష్ట్రాలకి అంత ఉండవలెనని ఒక నిర్ణయం చేశారు. తర్వాత 1935 Act వచ్చింది. కొత్తగ రాష్ట్రాలు ఏర్పడ్డాయి. ఆటోనిమియర్ అనే ఆయనచేత రాష్ట్రాలకు ఎంత డబ్బు ఇవ్వాలనో చెప్పించారు. దాంట్లో మొట్ట మొదట రాష్ట్రాలు ఏవి అయితే అభివృద్ధికరంగా, స్వయం సమృద్ధిగా లేవో వాటికి ప్రత్యేకంగా డబ్బు ఇవ్వటానికి నిర్ణయించారు. అక్కడనుంచి చరిత్ర ఆలోచిస్తే, మళ్లీ మాతన రాజ్యాంగం వచ్చేవరకు పెద్దమార్పులు రాలేదు. 1947లో భారత దేశానికి స్వరాజ్యం వచ్చిన తర్వాత సర్కారు గారిని arbitrator గా వేసి

ఆయనచేత డబ్బు నిర్ణయించారు. దాని తర్వాతకూడ తేలకపోతే దేశముఖ్ గారు ఒక award ఇచ్చారు. దాని తర్వాత Constitution వచ్చింది. ఆ తర్వాత నియోగి గారి కమిటీ వేసినారు. వారు award ఇచ్చారు. అదే ఇపుడు అమలు జరుగుతూ ఉన్నది. దాంట్లో మనం కొంత ప్రయోజనం పొందుతూ ఉన్నాం. ఆ నియోగి కమిటీ చర్యలు 5 సంవత్సరములు పూర్తిఅయిపోయింది. ఇపుడు మళ్లా సంతానం గారిని అధ్యక్షులుగ వేశారు. దానికి మనము కావలసిన నివేదికను పంపించవలసిన అవసరం ఉన్నది అని అధికార సభ్యుల తరపున అంతా అభిప్రాయపడుతూ, ప్రభుత్వం తన బాధ్యతను చేస్తున్నది గాని ప్రజాభిప్రాయంకూడా చెప్పవలసిన అవసరం ఉన్నది గనుక చెప్పదలచుకొన్నాను. Income-tax ఏ ఏ ప్రాంతాలకు, ఎంత ఇవ్వటం అని ఆలోచిస్తున్నారు. Income-tax విషయం వచ్చినపుడు అంతకుముందు ఆదాయాన్ని బట్టి ఇస్తూ ఉండేవారు. కాని నియోగి కమిషన్ చివరకు జనాభా ప్రాతిపదిక మీద ఇస్తే బాగుంటుందని నిర్ణయించారు. అదిచాల హర్షించ తగినదే. కాని జనాభా ప్రాతిపదికమీద పూర్తిగా ఇవ్వలేదు. దాంట్లో 80% జనాభా ప్రాతిపదికమీద, 20% ఆదాయంమీద ఇచ్చారు. అది కాకుండా రాబోతున్న నియోగి కమిషన్ కోరేది ఏమంటే మొత్తం ఆదాయం అంతాకూడ జనాభా ప్రాతిపదికమీద విభజించవలెనని కోరుతున్నాం. ఈ సందర్భంలో కమిషన్ దృష్టికి ఒక విషయం గుర్తుకు తీసుకొని రాదలచాను. 1931 వ సంవత్సరంలో India Reforms పైన వ్రాసిన white paper లో ఒక సూచన ఇచ్చారు. 1935 నుంచి 75% వరకు ఈ మొత్తంలో రాష్ట్రాలకు Income-tax నుంచి ఇస్తే బాగా ఉంటుంది అని చెప్పారు.

ఆ 80%, 75% వరకు ఆ ప్రకారంగా ఇవ్వాలని నేను కోరుతున్నాను. దాంట్లో ప్రత్యేకంగా రెండువిధాలుగా కాకుండా మొత్తంగా population basis మీద ఇవ్వాలని కోరుతున్నాను. వాండ్లు excise duty వేస్తున్నారు. ఇది రెండు రకాలుగా ఉంది. ఇదివరకు మూడు నాలుగు వస్తువులమీదనే వేస్తున్నారు, కాని ఇపుడు 16 వస్తువులమీద వేస్తున్నారు. ఆజాబితాఅంతాచెప్పాలంటే time అవుతుంది. ఆ 16 వస్తువులమీద వసూలుచేసే మొత్తాన్నికూడా విభజన చేయవలెను. ఇదికూడ వసూలు చేస్తూనే ఉన్నారు. కాని pool చేస్తున్న amount ఎంతవరకంటే, మూడు items మీదనే pool చేస్తున్నారు. అందువల్ల 16 items మీద pool చేసి అది divide చేస్తే బాగా ఉంటుందని, ఇదికూడా 75% ప్రకారంగా population basis మీద విభజన చేయవలెనని కోరుతూ ఉన్నాను. కొన్ని రాష్ట్రాలలో ముఖ్యంగా అస్సాము, బీహారు, బెంగాలు, ఒరిస్సా రాష్ట్రాలలో అక్కడ jute పండిస్తున్నా

రనే పేరుతోటి, వారిడబ్బు సెంట్రల్ గవర్నమెంటు తీసుకొంటుంది గనుక వారికి rebate ఇస్తున్నారు. Tobacco మనరాష్ట్రంనుంచి ఎక్కే పెద్దవస్తువులలో ఒకటి.

మన రాష్ట్రంనుంచి ఎక్కువగా ఎగుమతి అవుతున్న వస్తువులలో పొగాకు ఒకటి. వర్జీనియా పొగాకు నూటికి 95 పంతులు మనదేశంలోనే ఉత్పత్తి అగుచున్నదని Taxation Committee వారు చెప్పియున్నారు. పొగాకువల్ల 95% ఆదాయం వస్తోందని చెప్పారు. ఆ ప్రాతిపదిక మీదనే పొగాకుమీద వచ్చే ఆదాయమును మన రాష్ట్రానికే ఉపయోగించునట్లు చేయాలని కోరుతున్నాను. కనీసం 75% అయినా మన రాష్ట్రానికి ఇప్పించవలెనని కోరుచున్నాను. రాష్ట్రాలకు grants-in-aid పద్ధతి ద్వారా సహాయం చేయాలని నిధియోగ కమిటీ శిఫార్సు చేసింది. మనం ఆశించినంతగా మన రాష్ట్రం అభివృద్ధి చెందలేదు. ఆర్థికంగా వెనుకబడి ఉన్నాము. ఈ వెనుకబడి ఉండుటను తొలగించుటకుగాను మనకు కొంత డబ్బు ఇవ్వవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని కోరాలి.

విద్యా విషయంలో ఒక్క U. P. ని మినహాయిస్తే మిగతా అన్నిరాష్ట్రాల కంటె మనం వెనుకబడి ఉన్నాము. ఇతర రాష్ట్రాలలో వలెనే మనకుకూడా కళాశాలలున్నాయి. విద్యా విషయమై మనం చాలా తక్కువ ధనం ఖర్చుచేస్తున్నట్లు తెలుస్తోంది.

మనం విద్యకు తక్కువ ఖర్చు చేస్తున్నాము. కాబట్టి మనం విద్యలోగాని, సంస్కృతిలో గాని అభివృద్ధి చెందుటకు వీలులేకపోతోంది.

పరిశ్రమల విషయంలో వస్తువుల అమ్మకం సరిగా సాగుటలేదు. Sales-tax మున్నగువాటివల్ల ఆదాయం వచ్చుటకు వీలుండుటలేదు. పరిశ్రమలకు కొంత డబ్బుయివ్వాలి. పరిశ్రమలకు, విద్యకుగూడ కొంతధనంఇచ్చినట్లయితే ఆర్థికంగానూ, సాంస్కృతికంగానూ కూడ మన రాష్ట్రం అభివృద్ధి చెందుటకు అవకాశం ఉంటుంది. విద్యావిధానానికి మన రాష్ట్రప్రభుత్వం కొంతడబ్బు యిస్తోంది. మనం తెలంగాణాతో మితం కాబోతున్నాము. తెలంగాణా విద్యా విషయంలో బాగా వెనుకబడివుంది. తెలంగాణాలో 60 హైస్కూళ్లు మాత్రమే ఉన్నాయి. గుంటూరు జిల్లాలో 120 హైస్కూళ్లవరకు వున్నాయి. 1958 వ సం. కు prohibition ను పూర్తిగా అమలుజరపాలని Prohibition Committee వేర్కొన్నది. దానిని అమలు జరుపబోతున్నారు. ఇప్పుడు తెలంగాణావారికి దాని ద్వారా వచ్చే ఆదాయం రాదు. ఈ మధ్యన రంగారెడ్డిగారు మాట్లాడుతూ "మాకున్నటువంటి safe guards లో భాగమైనప్పటికిన్నీ prohibition ను మేమే తీసుకురాబోతున్నాము" అన్నారు.

తెలంగాణాకు దానిద్వారా 6 కోట్ల రూ॥లు ఆదాయం వస్తోంది. అది అమలు జరిపినట్లయితే ఆడబ్బును విద్యకుగాని, పరిశ్రమలకుగాని ఖర్చు చేయుటకు వీలుండదు. 6 కోట్ల deficit లోకి వస్తాము. నూతన రాష్ట్రంలో విద్యాభివృద్ధికి గాను ఇదివరకు ఇచ్చేదానికన్నా ఎక్కువ మొత్తమును ఇవ్వవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. దక్షిణదేశంలో technical colleges కు ఎక్కువ ధనం వస్తున్నది. Regional Committee వారు పెట్టే technical institutions ను మద్రాసులో పెట్టడం జరిగింది. అటువంటి ఒక institution ను నూతన ఆంధ్ర ప్రదేశ్‌లో పెట్టినట్లయితే సాంకేతిక విద్య నేర్చుకోడానికి అవకాశముంటుంది. విద్యాభివృద్ధికి అవకాశం వుంటుంది.

మనం వైద్యం విషయంలో చాలా వెనుకబడి వున్నాము. తగినన్ని ఆసుపత్రులు లేవని తెలుస్తోంది. మనం ఇతర రాష్ట్రాలతో పోల్చిచూచుకుంటే వెనుకబడి వున్నాము. ఉమ్మడి మదరాసు రాష్ట్రంలోకంటే ఇప్పుడు అభివృద్ధిచెందాము. దీనికి ప్రజల సహకారం లభిస్తోంది. ప్రజలుగాని, ప్రభుత్వంవారు గాని ఈ విషయంలో అనుమానపడనక్కరలేదు. పరిశ్రమలకు grants రూపంలో డబ్బు యిస్తున్నారు. అప్పుగా 15 నుండి 30 కోట్ల వరకు ఇస్తున్నారు.

వడ్డీలేకుండా అప్పు ఇచ్చినట్లయితే మనం తలపెట్టిన ప్రాజెక్టులన్నింటినీ నిర్మించుకోగలము. Deficit budjet లో ఉన్నట్టి మన రాష్ట్రం వడ్డీతోసహా అప్పు తీర్చవలసినట్లయితే డబ్బంతాకూడ వడ్డీలకే సరిపోతుంది. ఇప్పుడు పరిశ్రమలకు వడ్డీ లేకుండా అప్పు ఇస్తున్నారు. అట్లాగే ప్రాజెక్టుల విషయంలోకూడా వడ్డీ లేకుండా అప్పు లిచ్చి, ప్రాజెక్టులు వినియోగంలోనికి వచ్చిన నాటినుండి తిరిగి వసూలు చేస్తే బాగుంటుందని నా అభిప్రాయం. ఈవిధంగా మనం Finance Commission ను కోరాలని నా అభిప్రాయం.

"The Finance Commission will also consider the nature of the grants-in-aid, such as whether they should be fixed or progressive, general or specific, conditional or unconditional." అని కూడా ఉన్నది.

దానిని progressive గా ఉండేటట్లు చేయాలి. అభివృద్ధిలోనికి తీసుకురావడానికి ప్రభుత్వంవారు తగిన చర్యలు తీసుకున్నప్పుడే డబ్బు యివ్వడానికి వీలుంటుంది.

Elementary school teachers చాలా అధ్వాన్నస్థితిలో ఉన్నారు. కేంద్ర ప్రభుత్వంవారు కొంత సహాయం చేస్తానుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వంకూడా కొంత ఇవ్వాలి. వారు ఒక పంచవత్సరమే యిచ్చి మరుసటి సంవత్సరం ఇవ్వక పోయినట్లయితే వారు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తారు.

ఆ సంవత్సరంనుంచే deficit budjet ప్రారంభ మవుతుంది. Elementary school teachers కు standard scales వుండాలంటున్నారు. ఆ teachers జీతాలు పెంచాలని కోరుతున్నాను.

ఇంకా మిత్రులంతా మాట్లాడుతారు కనుక ఇతర విషయాలు వారికి వదిలి పెడితే న్యాయంగా వుంటుందనుకుంటాను. కేంద్ర ప్రభుత్వాన్ని మనం సహాయం కోరడం సబబు. మనకు నూతన రాష్ట్రం యేర్పడుతోంది. మనం ఒక్క 10 సంవత్సరాలు మాత్రమే బాధపడవలసి వస్తుంది. కేంద్ర ప్రభుత్వం మనకు సహాయం చేసి 10 సంవత్సరముల అనంతరం మనం స్వయంసమృద్ధంగా వున్నపుడు తిరిగి పుచ్చుకుంటే బాగుంటుంది.

మనదేశంలో ఖనిజ సంపద చాలావుంది. వాటిని వాడుకోవాలి. వాటిని ఎవరికైనా incentive గా యిద్దామంటే రాష్ట్రప్రభుత్వం దగ్గర డబ్బు లేదు. ఈ విషయం కేంద్రప్రభుత్వ దృష్టికి రావడంలేదు. ఖనిజములను బయటకు తీసి పరిశ్రమలను స్థాపించినట్లయితే పారిశ్రామికంగా అభివృద్ధిచెంది నిరుద్యోగ సమస్యను తీర్చుటకు అవకాశముంటుంది.

పరిశ్రమల స్థాయి పెరిగినందువల్ల sales-tax మున్నగు వాటిద్వారా మనం స్వయంసమృద్ధి కావడానికి అవకాశం వుంటుంది. దానికి సహాయం చేయవలసిందిగా కమిషన్‌ను కోరాలని నా అభిప్రాయం. ఈ విషయమై ప్రభుత్వంవారు తగు శ్రద్ధ తీసుకొని ఆలోచించాలని కోరుతున్నాను.

SRI V. VISWESWARA RAO :— అధ్యక్షా ! 5 సం. లకు ఒకసారి Finance Commission ఏర్పడుతూ, ఏయే రాష్ట్రానికి ఎంతభాగం నిర్ణయించాలని ఆలోచించి నిర్ణయించడం జరుగుతోంది. ఇదివరకు ఉమ్మడి మద్రాసురాష్ట్రంలో వుండగా నియోగి కమిటీ ఏర్పడింది. మద్రాసురాష్ట్రంనుండి మనరాష్ట్రం విడిపోయినప్పుడు జరిగిన partition ప్రకారం మనకు రావలసిన allocations అన్నీ వచ్చాయి. Excise duty విషయంలో కేంద్రప్రభుత్వం మన రాష్ట్రప్రభుత్వాన్ని తక్కువగా చూడడం జరుగుతోంది. ఈ విషయం మొన్న ప్రశ్నోత్తరాల సందర్భంలో కూడా వచ్చింది. పొగాకుమీద వచ్చే excise duty అంతా మన ఆంధ్ర దేశంలోనే వసూలుకావడంలేదు. దీనివలన కేంద్ర ప్రభుత్వానికి 36, 37 కోట్ల రూ. ల ఆదాయం వస్తోంది. అందులో సగంపైగా మన రాష్ట్రంనుంచే వస్తున్న సంగతి మనందరకూ తెలుసు. భారతదేశంలో పండే మొత్తం పొగాకులో సగంకన్నా ఎక్కువ మనరాష్ట్రంలోనే తయారవుతోంది.

ఆ పొగాకును curing చేయుటకు, సిగరెట్‌గా మార్చుటకు ఇతరదేశములకు ఎగుమతి చేయుచున్నారు. ఆ వ్యాపారం భారతదేశం ports నుంచి జరగక పోవుటచేత ఆ ఆదాయం అంతా ఇతర రాష్ట్రాలనుంచి వచ్చే ఆదాయంగానే పరిగణించి మన రాష్ట్రంనుంచి పొగాకువల్ల వచ్చే ఆదాయం చాల తక్కువ అని చెప్పడం జరుగుతోంది. ఇట్లా జరుగుట న్యాయంకాదు. మొత్తం పొగాకువల్ల వచ్చే excise duty లో సగంపైగా ఒక్క ఆంధ్రదేశంలో తయారయ్యే పొగాకువల్లనే వస్తోందని కేంద్రప్రభుత్వంవారు గమనించవలసి యున్నది. దీని ద్వారా మనకు rebate రూపంలో యివ్వాలని Commission ను కోరాలి. ఇప్పుడు అస్సాం, బెంగాల్, ఒరిస్సా రాష్ట్రాలలో Jute పండిస్తున్నారు. ఆ Jute మీద excise duty వుందని; ఆ రాష్ట్రాలకు కొంత rebate యిస్తున్నట్లుగా నియోగి కమిటీవారు చెప్పారు. అట్లాగే మనకుకూడ కొంత rebate ఇవ్వాలని కోరాలి. మనం మద్రాసు రాష్ట్రంనుంచి విడిపోయాము. హైద్రాబాద్‌తో కలిసి నూతనంగా యేర్పడబోయే 'ఆంధ్రప్రదేశ్' లో కేంద్రప్రభుత్వం regional గా ఏర్పాటుచేసిన technical institutions ను మద్రాసు వలెనే మనరాష్ట్రంలో కూడా ఏర్పాటుచేయడం అవసరం.

ఈ మధ్యనే కేంద్ర ప్రభుత్వము Engineering College ని అభివృద్ధి చేసుడానికి చేసిన ప్రయత్నమంతా గిండి కాలేజీకే చేశారు. ఆంధ్రదేశంలో ఉన్నటువంటి ఏ కాలేజీని కూడా అభివృద్ధి చేయడానికి గాను ప్రత్యేకించి గ్రాంట్సు ఇవ్వడానికి కూడా పూనుకోలేదు. గిండి కాలేజీలోనే ఎక్కువమంది విద్యార్థులను చేర్చుకోవడం దానిలోనే కొన్ని specialised courses పెట్టడం, కేంద్రప్రభుత్వ నిర్వహణ క్రింద తీసుకోవడం కూడా జరిగింది. ఆ విధంగా ఆంధ్రదేశంలో స్థాపించినటువంటి technical కళాశాలలకు ఇంతవరకు కేంద్రప్రభుత్వము ఏమీసహాయంచేయడంలేదు. Agricultural Research Institute కూడా మద్రాసులో పెట్టడమే జరిగింది. ఇట్లాగే అనేక సందర్భాలలో దక్షిణప్రాంతానికని పేరుపెట్టిన colleges అన్నీ కూడా మద్రాసులోనో, బెంగుళూరులోనో పెట్టడం జరిగింది. ఆంధ్రదేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని చెపుతూ, తీరా స్థలనిర్ణయం చేయబోయేటప్పుడు అవన్నీ కూడా ఇంకో రాష్ట్రానికి పోవడం జరుగుతోంది. అందువల్లనే ఆంధ్రదేశంలో ఏపరిశ్రమ పెట్టడం జరగలేదు. Sales-tax మీద ఎంతఆదాయంతీసుకోవాలనుకున్నప్పటికి "గొట్టెకు బెత్తెడుతోకే" అన్నట్లు మనదేశం పారిశ్రామికంగా అభివృద్ధిచెందని కారణంచేత sales-tax మీద వచ్చే ఆదాయంకూడా పరిమితంగానే ఉన్నది. Income-tax విషయంలో కూడా ఆంధ్రదేశంనుంచి చాల తక్కువ వస్తున్నది. మన రాష్ట్రంలో వసూలుఅయ్యే Income-tax ను జనాభా ప్రాతిపదికమీద

పంచిపెట్టడంవల్ల మనకు కొంచెము అదనంగా వస్తోందనే మంత్రిగారు చెప్పడం జరిగింది.

కాని excise duty లో rebate ఇవ్వకపోవడంలో అదనంగా ఎంత income-tax వచ్చినప్పటికీ కూడా అది భర్తీ చేయలేకపోతున్నది. అందువల్ల excise duty వల్ల వచ్చేదానిలో చాల ఎక్కువ భాగము rebate ఇవ్వమని కేంద్ర ప్రభుత్వాన్ని కోరవలసిన అవసరం ఉన్నది. అందుకు మన అభిప్రాయంకూడా దానిలో తెలియ పరచాలి.

ప్రత్యేకించి budgets విషయంకూడా చూడాల్సిన అవసరం ఉన్నది. Capital outlay లో లేకపోయినప్పటికీ revenue budget లో తరచుగా లోటు ఉంటూనే ఉన్నది. గత 8 సంవత్సరాలుగా మంత్రిగారు లోటు బడ్జెట్ అనే చెపుతున్నారు. ఏది పెట్టాలన్నప్పటికి 7½, 8 కోట్లు లోటు budget వచ్చింది. ఇంకా పెరిగిపోతుందని అంటున్నారు. కేంద్ర ప్రభుత్వము ఈ finance allocations చేసేటప్పుడు రెవెన్యూ బడ్జెట్‌లో వచ్చేటటువంటి లోటును గుర్తులో పెట్టుకొని, వాటిని సరిపెట్టుకోవడానికి వీలుగా కేంద్రప్రభుత్వం యొక్క allocations మార్చాల్సిన అవసరం ఉన్నది. ఇంకా ఎక్కువ వెనుకబడి లోటు బడ్జెటు ఎక్కువగా ఉన్నటువంటి రాష్ట్రాలకు ఇంకా ఎక్కువ డబ్బు ఇవ్వాలని, ఆవిధంగా చేసినపుడు ఆంధ్రరాష్ట్రానికి ఎక్కువ డబ్బు ఇవ్వాలని ఆంధ్ర ప్రభుత్వము కేంద్రప్రభుత్వానికి ఈ రెండు సూచనలు చెయ్యాలని కోరుతున్నాను.

SRI N. VENKAIAH:—అధ్యక్షా! మన రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వము ఏమి ఇస్తుందో నిర్ణయించే అమూల్యమైన సమయం వచ్చింది. 5 సంవత్సరాల కొకసారి మనం కోరడం, వారు నిర్ణయించడం జరుగుతుంది. ఈ వచ్చిన అవకాశాన్ని చాల జాగ్రత్తగా మన ముఖ్యమంత్రిగారు ఉపయోగిస్తారని, తగినంత వాటా రాబట్టడానికి తీవ్రకృషి చేస్తారని ఆశిస్తున్నాను. మనం కోట్ల కొలది బట్టలు కొంటున్నాము గాని అది మన రాష్ట్రంలో ఉత్పత్తి కావడంలేదు. అలాగే మనకు రేవుపట్టణం కూడా లేదు. మనం ఎన్నో కోట్ల రూపాయలు విదేశాలకు పంపిస్తున్నాము. గాని అది అంతాకూడా మద్రాసు రేవుద్వారా జరుగుతోందనే విషయం గుర్తుంచుకోదగినది. Government కు ఎక్కువ ఆదాయం కలిగించే టటువంటి వేరుసెనగకాయ, పొగాకు మొదలగు అనేక వ్యాపారవస్తువులను మనం ఉత్పత్తిచేస్తున్నాము. కాని అవి ముడివస్తువులు మాత్రమే. అవి ఇతర రాష్ట్రాలకు వెళ్ళి అక్కడ వస్తువులు చెల్లింపబడుతున్నాయి. అందువల్ల ఈ విషయాలన్నిటిని గమనించి హెచ్చుమొత్తం మన రాష్ట్రానికి

వచ్చేందుకు తీవ్రకృషి చేయవలసి ఉన్నది. పైగా మనం ఇచ్చటనే సిగరెట్ ఫ్యాక్టరీలు, పేపరు సెనగ ఈ వస్తువులను వివిధరకాలుగా తయారుచేసే ఫ్యాక్టరీలను నేతపరిశ్రమకు కావలసిన ఫ్యాక్టరీలను వృద్ధి చేసుకోవలసిన అవసరం ఉన్నది. అవి వృద్ధి చేసుకోవడానికిగాను జనాభానానుసరించి, రాష్ట్రీ ఆదాయాన్నానుసరించి కేంద్ర ప్రభుత్వాన్ని కోరితే పెచ్చుమొత్తాలు రావడానికి అవకాశాలు ఉంటాయి. ఇప్పటి పరిస్థితులలో మనవల్ల Government కు పన్ను పరోక్షంగా చెందుతోందే గాని ప్రత్యక్షంగా చెందడంలేదు. మన రాష్ట్రంనుంచి పొగాకు, బట్టలు వగైరాల వల్ల దాదాపు 30 కోట్ల రూపాయలకుపైగా Central Government కు చెందుతోంది. కాని మనకు చాల కొలదిమొత్తం వస్తోంది. అందువల్ల, ఎంతో అభివృద్ధి దశకు రావలసిన మనదేశంలో ఎన్నో పరిశ్రమలను, ఎన్నో reservoir లను నిర్మించుకొని అన్నివిధాల అభివృద్ధి చెందడానికి ప్రాథమిక దశలో ఉన్న ఈ సమయంలో పెచ్చుగా కృషిచేసి పెచ్చుమొత్తం ప్రత్యేకింపబడేలాగు ముఖ్యమంత్రిగారు చాల శ్రద్ధగా ప్రయత్నిస్తారని ఆశిస్తూ విరమిస్తున్నాను.

SRI S. VEMAYYA ;—అధ్యక్షా ! ఈ సందర్భంలో ఒక్క విషయాన్ని మాత్రం ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తాను. Mica mines యొక్క licence fees విషయంలోగాని, royalty కి వచ్చే మొత్తంలోగాని, dead rent విషయాలలో ముఖ్యంగా మనకు రావలసిన వాటా రాకుండా పోతోంది. Royalty fix చేసేటప్పుడు కూడా సరుకు ఎక్కడైతే ఉత్పత్తి అవుతుందో అక్కడ చేస్తామన్నట్లుగా తెలుస్తోంది. కాని దానిని తీసుకొచ్చి మరల అమ్మకం చేసేటటువంటి డిపోలలో అక్కడ split చేసి export చేసేటటువంటి ప్రదేశాలలో దానిని చేసినట్లయితే ఎక్కువ రావడానికి కూడా వీలవుతుంది. మనకు ఇచ్చేటటువంటి royalty లో గాని, mica mines వల్ల వచ్చేటటువంటి share లోకూడా మనకు రావలసినటువంటిది రాకుండా పోతున్నది. కేంద్ర ప్రభుత్వంనుంచి రాబట్టుకోవడానికి మార్గములుకూడా ఉన్నాయి. ఎట్లాగంటే ప్రతి collector office లోకూడా mica mines కు సంబంధించినటువంటి ఇనస్పెక్టర్లును, staff ను, గుమస్తాలను వగైరాలను కూడా మనం maintain చేస్తున్నాము. కాబట్టి వాళ్ల పిబ్బంది జీతాలు వగైరాలన్నీకూడా మన రాష్ట్రీప్రభుత్వమే భరించుకొంటుంది. కేంద్రప్రభుత్వం ఏమీ ఇవ్వడంలేదు. మనకు వచ్చేటటువంటి royalty అంతా వాళ్లే తీసుకొంటున్నారు. Staff ని మాత్రం మనం భరిస్తున్నాము. మైకాకు సంబంధించిన పనులు చేసేటటువంటి ఉద్యోగస్తులందరిని కేంద్ర ప్రభుత్వమువారే భరించినట్లయితే మన రాష్ట్రం కొంత డబ్బు మిగుల్చుకోడానికి వీలు ఉంటుంది. అందువల్ల ముఖ్య

మంత్రిగారు ప్రయత్నించి ఆ staff ను కేంద్రప్రభుత్వం డబ్బులో భరించేటట్లు చేయాలి. Royalty fix చేసుకొనేప్పుడు ఉత్పత్తి కేంద్రంలో కాకుండా export చేసేటటువంటి ప్రదేశాలలో చేసినట్లయితే ఎక్కువ డబ్బు వస్తుంది. ప్రస్తుతం export కు చాల ప్రతిబంధకంగా ఉంటోందని చాలామట్లు accumulation of stock పర్చడి వ్యాపారం స్తంభించిపోయినట్లు కూడా తెలుస్తోంది, మన ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వము ఇద్దరు సంప్రదించుకొని ఇప్పుడున్నటువంటి చిన్న చిన్న licence లకు బాధలేకుండా తొలగించి మిగిలి నటువంటి stock విషయంలోను, royalty విషయంలోను, export విషయంలోను మన ప్రభుత్వమే కృషి చేస్తుందని ఆశిస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వము, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి, రాష్ట్ర ప్రభుత్వమే కొన్ని mines నడిపినట్లయితే ఎక్కువ డబ్బు వస్తుందని తెలుస్తోంది. అది ఎంత వరకు నిజమో తెలుసుకొనుటకు లోగడ నెల్లూరు జిల్లాలోను మరికొన్ని జిల్లాలలోను కొన్ని ప్రయత్నాలు జరిగినాయి. కాని పనికి మాత్రం పూనుకోలేదు. దీనికి మంత్రిగారు పూనుకొని, మనకు royalty నుంచి వచ్చేటటువంటి ఆదాయాన్ని రాబట్టుతారని ఆశిస్తూ ఇంతటితో ముగిస్తున్నాను.

SRI C. P. THIMMA REDDI:— అధ్యక్షా ! ముఖ్యంగా మన ఆంధ్ర దేశమునుంచి excise duty ఎక్కువగా పోతూవుంది. మన రాష్ట్రములో commercial crops ఎక్కువగా పండుతున్నాయి. Commercial crops అంటే oils వగైరాలు, వేరుశనగ, మిర్చి, పొగాకు ఇవన్నీ కూడా మనదేశములో ఎక్కువగా పండిస్తున్నాము. అవన్నీ కూడా towns కు పోయి, అక్కడనుంచి cities కు పోతున్నాయి. సిటీలలో ఎక్కువ లాభాలు ఆర్జిస్తున్నారు. ఇప్పుడు incometax వగైరాలన్నీ population basis మీద ఇస్తున్నామని అంటున్నారు. కాని ఈ commercial crops వల్ల వచ్చే పన్నునుంచి ఇచ్చే విషయములో, ఏ ప్రదేశములో ఎక్కువగా పండినది అనేటటువంటిది కూడా గుర్తించవలసి యుంటుంది. అంతే కాకుండా, ఇప్పుడు oil tax వచ్చిన తరువాత ఇది చాలా వివరీతంగా ఉన్నది : అనగా wagon ఒకటింటికి సుమారు 7, 8 వందల రూపాయలు కట్టవలసినట్లుగా ఉన్నది. ఈ tax అంతా ఇప్పుడు మనమే bear చేస్తున్నాము. ఈ సరుకు అంతా బొంబాయి మొదలగు పట్టణాలకు పోతూవున్నది. వాళ్లు అక్కడ tax bear చేయడంలేదు. మనమే పెట్టుకొంటున్నాము. ఇది అంతాకూడా Central Government కు పోతూయున్నది. కనుక వీటివల్ల వచ్చే ఆదాయంనుంచి మనకు ఎక్కువ రావలసి యున్నది. లేకపోతే మనకు చాలా అవ్యాయం జరిగినట్లు అవుతుంది. కనుక ఇక్కడ ఉన్న బీదప్రజలు కష్టపడి పండిస్తూ ఈవేళ taxation భరించేటటు

వంటి పరిస్థితులలో ఈ వచ్చే ఆదాయంనుంచి మనకు ఎక్కువగా ఇవ్వవలెనని, అందుకు ప్రభుత్వము ప్రయత్నం చేయవలెనని మనవిచేస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

SRI PILLALAMARRI VENKATESWARLU :-అధ్యక్షా! Finance Commission కు మన ప్రభుత్వము ఇదివరకే సమాధానము పంపించడం జరిగింది. అందువల్ల ఇప్పుడు మనము చెప్పేటటువంటి అభిప్రాయాలన్నీకూడ, ఈ ఉపన్యాసాలన్నీకూడ Finance Commission వారికి పంపిస్తే బహుశా కొంత ఉపయోగంగా ఉంటుందేమోగాని లేకపోతే అంత ఉపయోగంగా ఉండదేమోనని అనుమానంగా ఉన్నది. అసలు ఇదివరకే, Finance Commission దగ్గరనుంచి సమాచారము రాగానే, సభయొక్క అభిప్రాయము తెలుసుకోడానికి ఒకరోజు కేటాయించి ఉన్నట్లయితే చాలా బాగుండేదని నేను అనుకొంటున్నాను. అయినప్పటికినీ, మళ్ళీ మంత్రుల అభిప్రాయాలు పంపించడంతోపాటు సభ అభిప్రాయంకూడా పంపిస్తే ఉపయోగంగా ఉంటుందేమో, ఇంకా ఎక్కువ మొత్తాలను మనరాష్ట్రానికి రాబట్టడానికి వీలుంటుందేమోనని ఆశిస్తున్నాను. ఇప్పుడు మేము చెప్పేటటువంటివి అన్నీకూడా ఏ విధంగా ఇంకా ఎక్కువడబ్బు రాబట్టడానికి వీలుంటుందని, న్యాయాన్ని ఆధారంచేసుకొనే చెప్పుతున్నామనేది - మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాము. వారుకూడా ఆ భావంతోనే పరిశీలిస్తారని నేను ఆశిస్తున్నాను. తరువాత ఇప్పుడు centre తనయొక్క సహాయాన్ని states కు ఇచ్చేటప్పుడు అవలంబించే పద్ధతులు కొన్ని ఉన్నాయి. ఈ states కు వచ్చేటటువంటి ఆదాయం ఎంత, దీనంతకు ఇది ఎంత ఖర్చుపెట్టుకోగలదు, దీని revenue deficit ఎంత అనేవిషయాలు మాత్రమే చూస్తున్నారు. ఇది సరైన పద్ధతి కాదని నేను అనుకొంటున్నాను. ఎందువల్లనంటే ఎక్కడైతే పరిశ్రమలు పెట్టారో, ఎక్కడెక్కడైతే పెద్ద పెద్ద పట్టణాలు అభివృద్ధి చెందాయో, ఆ ప్రాంతాలలో ఎక్కువ ఆదాయం రావడానికి వీలుంటుంది. పరిశ్రమలన్నీ అహ్మదాబాదు, బొంబాయి మొదలగు పట్టణాలలో పెట్టుకొని, ఆదాయం మీకు రావడంలేదుగనుక మేము ఎప్పుడుకూడా మీకు తక్కువే ఇస్తామని చెప్పేటటువంటి సూత్రం సరియైనదికాదు. ఈనాడు కేంద్ర ప్రభుత్వము అవలంబిస్తునది అదే. మీకు రివిన్యూ deficit ఉన్నది, మీ రివిన్యూ deficit మీరే పూర్తిచేసుకోవాలి, మీ కిచ్చేది matching loans ప్రకారమే ఇస్తున్నాము. మీరెంత ఖర్చుపెడుతున్నారో దానికి proportionate గా ఉంటుందని చెప్పుతున్నారు. ఈనాడు ఉన్నటువంటివాళ్లు ఎవరైనా ఒక వెయ్యి రూపాయలు ఖర్చుపెట్టినట్లయితే, ఆ వెయ్యికి ఇంకొక వెయ్యిరూపాయలు మేము

అదనంగా ఇస్తామని చెప్పారు అనుకోండి. అంటే వెయ్యిరూపాయలు లేనటువంటివాళ్లకు, అనగా 50 రూపాయలు ఖర్చుపెట్టేటటువంటివాళ్లకు ఏ విధంగాను లాభము లేదన్నమాట. అది ఉన్నవానికే సహాయము చేసినట్లవుతుంది. కనుక లేనటువంటిరాష్ట్రానికి సహాయంచేయడానికి కేంద్రప్రభుత్వము ముందుకురావడం లేదనేటటువంటి అభిప్రాయము మాత్రము మాకు ఉన్నది. అందువల్ల Finance Commission ఇదివరకు అవలంబిస్తున్న విధానంమాత్రం చాలా అసంతృప్తికరంగా ఉన్నది. ముఖ్యంగా Finance Commission, కేంద్రప్రభుత్వము కూడా ఎక్కువ అభివృద్ధిచెందినటువంటి ప్రాంతాలకే ఇంకా ఎక్కువ అభివృద్ధి చెందడానికి అవకాశం ఇస్తుంది గాని ఈ uneven development పోగొట్టడానికి అభివృద్ధిలేనటువంటి ప్రాంతాన్ని కూడా అభివృద్ధిచేసే పద్ధతులు అవలంబించలేదు అనేటటువంటిది మనకు స్పష్టంగా బోధపడుతుంది. మనముందు పెట్టినటువంటి press note లో కొన్ని points మనకు తెలియజేశారు. వాటిమీద మన అభిప్రాయము చెప్పితే సరిపోతుందేమో అనుకొంటాను. ఇప్పుడు ఈ incometax ఏ విధంగా పెంచాలనేటటువంటిది ఉన్నది. అదేవిధముగా excise duty పెంచే విషయం ఉన్నది. ఇప్పుడు incometax లో 55 percent రాష్ట్రాలకు పంచుతున్నారు. ఆ 55 percent లోను 20 percent collection basis మీదనూ, 80 percent, population basis మీదను పంచుతున్నారు. కాని excise duty విషయం చూచినప్పుడు, దానిలో 40 percent states కు allot చేస్తున్నారు. దీన్ని పూర్తిగా population basis మీదనే చేస్తున్నారు. ఈ విధంగా ఈ రెండింటిని రెండురకాలుగా పంచడానికి కారణమేమిటో, దీని వెనుకాల ఉన్న logic ఏమిటో బోధపడడంలేదు. ఈనాడు బొంబాయిలో incometax ఎక్కువ రావచ్చు, మద్రాసులో ఎక్కువ రావచ్చు, అహ్మదాబాదులో ఎక్కువరావచ్చు. కాని అంత incometax ఆంధ్రరాష్ట్రములో రావాలంటే ఎక్కడనుంచి వస్తుంది? ఇది ఎక్కువ వ్యవసాయపు దేశము. ఎక్కడో కొద్దిమంది పెద్దపెద్ద భూస్వాములు తప్ప మిగిలినవాళ్లందరికి కడుపునిండా తినడానికి అవకాశం లేనటువంటి ఈ దేశంలో మీ వద్ద ఎక్కువ income-tax రావడం లేదు గనుక మీకు తక్కువ మొత్తమే ఇస్తామని చెప్పడం సరియైనటువంటి పద్ధతికాదు. Income tax విషయంలో 20 percent collection basis మీద 80 percent population basis మీద ఇవ్వడమంటే, ముఖ్యంగా అభివృద్ధిచెందిన ప్రాంతాలలో ఎక్కువ income tax వసూలు అవుతుంది. వాటికి ఎక్కువ వచ్చే అవకాశముంటుంది. గాని వెనుకబడిన ప్రాంతాలకు తక్కువ వస్తుంది. అందువల్ల income-tax allot చేసే విషయంలో మొత్తం అంతాకూడా population basis మీద చేస్తే న్యాయంగా ఉంటుందని నా ఉద్దేశము. ఇప్పుడు

బొంబాయి, అహ్మదాబాదు, ఈ పెద్ద పట్టణాలలో ఎక్కువ income-tax వసూలు అవుతున్నదంటే, అక్కడ ఉన్న వ్యాపారస్థులకు, industrialists కు చుట్టుప్రక్కల ఉన్న అన్నే రాష్ట్రాలనుంచి వ్యాపారం జరుగుచూ ఆ విధంగా వారికి ఎక్కువ ఆదాయము వస్తున్నది. దేశం మొత్తమీద జరిపే వ్యాపారంవల్ల వారికి ఆదాయం వస్తున్నప్పుడు, దానిమీద వచ్చేటటువంటి పన్నును దేశంలో అన్ని మూలలకు సమానంగా పంచాలని నా ఉద్దేశము. ఇంక excise duties చూద్దాము. ముఖ్యంగా పొగాకు groundnut మొదలగు raw goods నుంచి ఎక్కువ excise duty వస్తున్నది. ముఖ్యంగా పొగాకు మీద వచ్చే excise duty లో అత్యధిక భాగము ఆంధ్ర దేశము నుంచి పోతున్నది. ఆంధ్రదేశములో మనము ఈనాడు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాము. ఈ సందర్భంలో ముందు కేంద్ర ప్రభుత్వానికి, మన ఆర్థిక మంత్రిగారికి ఒక విషయము మనవి చేస్తున్నాను. ఈనాడు మనకు ఉన్నటువంటి deficit తో మనము ఎంతో ఖర్చుపెట్టుకొంటున్నప్పటికీ, ఎంతో ఎక్కువ పన్నులు వేసుకోవడం వల్ల మనకు ఈనాడు మూడు కోట్ల చిల్లర మాత్రమే deficit ఉన్నది. ఈ deficit ను అంతా పూడ్చుకోవాలంటే ఇప్పటికంటే ఇంకా రెట్టింపు పన్నులు వేసుకొంటేనే గాని ఇది సాధ్యంకాదు. ఆస్థితిలో ఉన్నాము మనము. ప్రజల కొనుగోలు శక్తిని దృష్టిలో పెట్టుకొని, ఇంత పన్ను వేయడానికి అవకాశమున్నదా అంటె నాకు ఏ మాత్రము అవకాశం కన్పడడం లేదు. మన ఆర్థిక మంత్రిగారు ఏదో పట్టుదలతో తన పార్టీ వాళ్లందరినీ ఏదో విధంగా ఒప్పించి చివరకు ఇక్కడ ఈ బిల్లు ప్రవేశపెట్టినప్పటికీ, ఆ పార్టీవారైనా సరే, ఈ పార్టీ వారైనా సరే అతికష్టంగా దీనిని అంగీకరిస్తున్నారేగాని మన దగ్గర డబ్బు ఉండి ఇవ్వకపోతే ఎట్లా అనేటటువంటి ఉద్దేశంతో ఇవ్వడంకాదు. అట్లా వాళ్లు కొద్దిమంది ఉంటే ఉండవచ్చు. కాని మామూలు ప్రజానీకాన్ని దృష్టిలో పెట్టుకొన్నప్పుడు, వాళ్ళకు కొనుగోలుశక్తి లేకపోడంవల్ల ఈ పన్నులు ఇచ్చుకోలేకుండా పోతున్నారు. అలాంటివారిమీద sales-tax ఇవన్నీ రోజు రోజు వేస్తూనే ఉన్నాము. ఈలాంటి పరిస్థితులలో మీకు రివిన్యూ deficit ఉన్నది అంటే మద్రాసులాగా, బొంబాయిలాగ మన ఆంధ్రదేశములో పరిశ్రమలు అభివృద్ధి చెందనంతవరకు మన deficit ఇట్లాగే ఉంటుంది, అనేది మరచిపోకూడదు. మన deficit wipe out కావాలంటే మన ఆంధ్ర దేశములోకూడా పరిశ్రమలు అభివృద్ధి చేయడానికి చూసుకోవాలి. అందుకు కేంద్ర ప్రభుత్వము ఏమీ ప్రయత్నం చేయలేదు. ఆలాంటి పరిస్థితులలో మన దేశమునుంచి పోయేటటువంటి Excise duty ని divide చేసేటటువంటి పద్ధతి ఏ విధముగా ఉండాలి అన్నట్లయితే, ఎక్కడైతే ఈ raw materials ఎక్కువగా ఉత్పత్తి అవుతుందో, ఎక్కడనుంచి

అయితే వస్తుందో, దానికి proportionate గా ఈ Excise duties divide చేయవలసిన అవసరమున్నదని అనుకొంటాను. ఇప్పుడు 20 కోట్లు, 30 కోట్లు మన tobacco నుంచి Excise duties కి పోతున్నది. మన ఆంధ్ర దేశములో ఎంత అయితే పొగాకు తయారవుతున్నదో, దానికి proportionate గా ఈ పన్ను నుంచి మనకు allot చేయవలసి యున్నది. అలా చేసినట్లయితే మనకు న్యాయంగా ఉంటుంది. అయితే ఇప్పుడు ఈ income-tax లో 55 percent states కు distribute చేస్తామని, కాని Excise duties నుంచి 45 percent మాత్రమే distribute చేస్తామని అంటున్నారు. ఈ వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడమే మీఆశయమైనట్లయితే, income-tax ను 40 per cent కో 30 per cent కో తగ్గించి Excise duties ను ఎక్కువగా పెంచి back-ward states అభివృద్ధి పరచే విధంగా చేయాలని నేను చెప్పుతున్నాను.

కాని అది ఏమీ జరగలేదు. అది జరగకుండా excise duty క్రింద 40% అని అంటున్నారు. ఈనాడు నేను మంత్రివర్గాన్ని కోరేది ఏమిటంటే, excise నుంచి వచ్చే మొత్తమునంతయు పూర్తిగా states కే distribute చేయాలని, raw meterial ఎంత ఉత్పత్తి అవుతున్నదో అది అంతా కూడా distribute చేయాలని అంటున్నాను.

తరువాత estate duties ను గురించి ఒక విషయము చెబుతున్నాను. ఇది population basis మీద divide చేస్తే సరిపోతుందనే అభిప్రాయములోఉన్నాము. కేంద్రప్రభుత్వానికి చెల్లించేటువంటివడ్డీ చాలా ఎక్కువగానేకన్పిస్తున్నది. కేంద్ర ప్రభుత్వమునుంచి మనము కోట్లకొద్దిరూపాయలు అప్పుగా తీసుకొని వచ్చినప్పుడు దానిమీద నూటికి 4% ప్రకారము వడ్డీ చెల్లించడములో అది ఎంత మొత్తము అవుతుందో ఆలోచించాలి. కొన్నిచోట్ల వడ్డీకి సహానముగా నైనను return కూడ రావడంలేదు. ముఖ్యంగా కరువు ప్రాంతాలలో మనము ప్రాజెక్టులు కట్టుకున్నప్పుడు, దానిమీద return కేంద్రప్రభుత్వానికిచెల్లించే వడ్డీకిఅయినా సరిపోదు. వడ్డీకన్న తక్కువగానే వస్తున్నది. తుంగభద్ర high level channel ద్వారా famine stricken areas లో వచ్చే income return ఎంత అవుతున్నదో దృష్టిలో పెట్టుకుని, దానిని ఆధారముగా తీసుకుని వడ్డీ రేటును నిర్ణయింపు చేయించాలి. అంతేగాని ముందుగానే 4% వడ్డీ కేంద్ర ప్రభుత్వము fix చేసిన విధముగా ఒప్పుకొని అప్పు తెచ్చుకోకుండా, మనకు వచ్చే return ను బట్టి ఏ రెండు వరుసెంటో, 2½ వరసెంటో వడ్డీ fix చేయించుకోవాల్సింది. అంతేగాని రాష్ట్ర ప్రభుత్వాల నెత్తిమీద 4 వరసెంటు వడ్డీవేసి రుద్దటానికి ప్రయత్నిస్తే, అంత

పెచ్చు రేటు రాష్ట్రప్రభుత్వములు భరించటానికి చాలా కష్టముగా ఉంటుంది. అందులో మనకు యిక్కడ maintenance expenditure చూస్తే ప్రతి సంవత్సరము మనము కేంద్రప్రభుత్వానికి కట్టే వడ్డీ అంతా లెక్కవేసిమాస్తే, కోట్ల కొలది అవుతున్నది. మొదటినుంచి యిప్పటివరకు లెక్కచూస్తే వడ్డీయే కోట్లకు మించి పోతున్నది. కాబట్టి వడ్డీ రేటును తగ్గించమని కేంద్రప్రభుత్వాన్ని కోరవలసి యున్నది. వడ్డీని విడదీసి అవతల పెట్టేటట్లయితే మన రెవిన్యూ deficit తగ్గించ డానికి వీలుగా ఉంటుంది. అందుకనే వడ్డీ రేటును తగ్గించాలంటాను.

తరువాత grants-in-aid విషయము తీసుకుంటే, రాష్ట్రప్రభుత్వాలకు యిచ్చే grants లో చాలా తేడాలు ఉంటున్నవి. పశ్చిమ బెంగాలును మన రాష్ట్రి ముతో పోల్చిచూస్తే, అది చాలా అభివృద్ధి చెందింది. అదేవిధముగా బొంబాయి రాష్ట్రముకూడ అభివృద్ధి చెందింది. అస్సాముకూడ అదేవిధముగా అభివృద్ధికి వచ్చింది. అస్సాము రాష్ట్రమునకు general resources క్రింద ఒక కోటి రూపా యల grant యిస్తున్నారు. ఒరిస్సాకు 75 లక్షలు, పంజాబుకు 125 లక్షలు యిస్తున్నారు. అలాంటప్పుడు మన రాష్ట్రమునకు ఎంత యిస్తున్నారో చూడండి. Education grant క్రింద అస్సాముకు grants-in-aid క్రింద ఒక కోటి యిస్తున్నారు గనుక, education క్రింద ఏమీ యివ్వడము లేదనుకోండి. ఒరిస్సాకు education క్రింద 97 లక్షలు యిచ్చారు. అంటే general resources, వీటికి, వాటికి అన్నింటికి కలుపుకొని మొత్తము మీద అస్సాము రాష్ట్రమునకు ఒక కోటి 70 లక్షల వరకూ యిస్తున్నారు. అదేవిధముగా పంజాబుకు 87 లక్షలు యిస్తున్నారు. బీహారుకు కూడ 245 లక్షలు education క్రింద యిస్తున్నారు. బీహార్ కంటే మనము education విషయములో ముందుకు పోయినా మంటారా? ఆంధ్ర రాష్ట్రము ఏర్పడి యిప్పటికి మూడు సంవత్సరములైనా పూర్తికాలేదు. ఈ మూడు సంవత్సరములలో బీహారుకు 245 లక్షలు యిస్తున్నప్పుడు, మన రాష్ట్రమునకు యిచ్చేది చాలాతక్కువే. ఈ మూడు సంవత్సరా లలో మన రాష్ట్రములో ఉపాధ్యాయుల జీతాలు పెంచేటట్లయితే ప్రభు త్వము సహాయము చేస్తామని అన్నారు. దానికి మన గోపాలరెడ్డిగారు వెంటనే ప్రశ్న వేస్తున్నారు. ఈ సంవత్సరమునకు యిస్తాము సరే. వచ్చే సంవత్సరము ఎక్కడినుండి తీసుకువచ్చి యివ్వమంటారు అని అడుగుతున్నారు. నిజమే. మనగోపాలరెడ్డిగారు ఆర్థికశాఖకూడ చూడడమువల్ల వారికి యీ అంకెలు అన్నీ కళ్లఎదుట కనబడతాయికాబోలు. ఆ అంకెలన్నీ చూచేటప్పటికి, అందులో నుంచి ఒక్క కాని డబ్బు ఖర్చు చేయాలంటే వారి మనస్సుకు చాలా కష్ట

ముగా కనబడుతూ ఉంటుంది. వారి స్వంతడబ్బు అయితే ఎక్కువగా ఖర్చుచేస్తారేమో గాని, ప్రభుత్వపు డబ్బు ఖర్చు చేయటానికి యిష్టపడరు. ఇవ్వండి అంటే, ఎవరిమీద పన్ను వేయమని అంటారు అని అడుగుతారు. బీహారుకు 245 లక్షల గ్రాంటు యిస్తున్నారే, మరి ఆంధ్రరాష్ట్రము ఏమిపాపము చేసింది, యింత తక్కువ యివ్వటానికి, అని కేంద్రప్రభుత్వమును ఎందుకుఅడగకూడదు? ఇందులో నాకు చాలా అనుమానము కలుగుతున్నది. ఎందువల్ల మనము కేంద్రప్రభుత్వము నుంచి, యితర రాష్ట్రాలకు యిచ్చేమాదిరిగానయినా, యీ grants ను పొంద లేకపోతున్నాము? యీ grants యీ నాడు fix చేసినవి కాదు. పోనీ ఎప్పుడైనా fix చేయనివ్వండి. First five year plan జరిగేటప్పుడు మనము Composite Madras State లో ఉన్నాము. మనము అక్కడ ఉన్నప్పుడు మనము ఎన్నో కష్టాలు, అనర్థకాలు చూచాము, విన్నాము, అనుభవించాము. ఈనాడు మనకు ప్రత్యేకంగా రాష్ట్రము ఏర్పడ్డది గదా! మనకు రాష్ట్రము కొత్తగాఏర్పడ్డప్పుడు ఇది ముందుకుపోవాలి అనే కనికరమైనా కేంద్రప్రభుత్వానికి లేకపోవడము చాలా విచారకరముగా ఉన్నది. బీహారు రాష్ట్రమునకు 245 లక్షలు education క్రింద grant యిస్తున్నప్పుడు దానితోబాటు మన రాష్ట్రమునకు గూడా యివ్వాలనే బాధ్యత కేంద్రప్రభుత్వానికి ఉండడము అవసరము. Constitution అమలు జరిపేటప్పుడు, యీ grants అన్ని రాష్ట్రాలకు సరిసమానంగానయినా యివ్వడంలేదు. మనకు గూడ బీహారు రాష్ట్రముతో బాటు యిస్తే మనకు ఉన్న deficit కొంతవరకయినా తగ్గిపోతుంది గదా! ఈ grant మనకు సరిగా రాకపోవడము మనలకు చాలా బాధాకరంగా ఉన్నది. General resources క్రింద ఒరిస్సాకు 125 లక్షలు యిచ్చారు. అదేవిధముగా మనకుగూడా రావాలిగదా. బీహారుకు యిచ్చినంతైనా మనకు రావాల్సిఉంటుంది. రాష్ట్రాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని యీ grants ను యిస్తే, మనకు యింత deficit బడ్జటు ఉండేదికాదు. గిండీలో యింజనీరింగు కాలేజి ఎంతో అభివృద్ధిఅయిఉంది. అలాంటి వృద్ధిఅయినకాలేజీని యింకా వృద్ధిచేయటానికి చూస్తున్నారు. వృద్ధి అయినవాటినే యింకా వృద్ధిచేయాలని చూస్తే, యిక వెనుకబడిన రాష్ట్రాలసంగతి ఏమిటి? రాష్ట్రాలలో ఏవేవి వృద్ధికి రాలేదు అని అయినా కేంద్రప్రభుత్వము దృష్టిలో పెట్టుకుని grants యిస్తే, రాష్ట్రాలలో education మొదలైనవి వృద్ధిలోకి తెచ్చుకోటానికి అవకాశము కలుగుతుంది. అదే విధముగా మద్రాసు హార్బరు ఎంతో వృద్ధిలో ఉన్నప్పుడు యింకా దానినే వృద్ధి చేయాలని చూస్తున్నారు. వృద్ధి అయినవాటికే యింకా grants యివ్వడంవల్ల, మన రాష్ట్రమునకు తగినంత grants యివ్వడానికి వీలులేకుండా పోతున్నది. ఇది సరియైన పద్ధతి కాదని మేముఅనుకుంటున్నాము. కాబట్టి కేంద్రప్రభుత్వము యివి

అన్నీ ఆలోచించి మనకు grants కొంత liberal గా యివ్వటానికి చూస్తే, మన రాష్ట్రమును గూడ వృద్ధిచేసుకోటానికి అవకాశము కలుగుతుంది. మన రాష్ట్రములోని resources అన్నీ వృద్ధిచేసుకోవాలని అనుకున్నప్పుడు, మన ముఖ్య మంత్రిగారిని, ముందు మామూలు ప్రజానీకము మీదనే ఖర్చుచేయమని అంటున్నాను. Tobacco వ్యాపారము అంతా మన రాష్ట్రములో విదేశీయ కంపెనీల చేతులలో ఉన్నది. కోట్లకొలది డబ్బు విదేశీయ కంపెనీలద్వారా పోతున్నది. దీనిని అరికట్టడానికి మార్గము ఏమిటో ఆలోచించలేదు. మన దేశములో వచ్చేడబ్బు అంతా tobacco మీదనే వస్తున్నది. బ్రిటిషు కంపెనీల చేతులలోనుంచి తీసుకుని యీ trade ను nationalise చేస్తే ద్వితీయ పంచవర్ష ప్రణాళికనైనా మనము పూర్తిగా అమలు జరుపుకోగలుగుతాము. ఈ విషయము కేంద్రప్రభుత్వముతో చర్చించి, యిది nationalise చేయటానికి మార్గాలు ఆలోచించాలని అంటున్నాను. కేంద్ర ప్రభుత్వంతో ఎప్పుడో చెప్పవలసింది. అది nationalise చేయటానికి అందులో చాలా సాధకబాధకాలు ఉన్నాయని చెప్పవచ్చు. ఆ సాధకబాధకాలన్నీ ఎదుర్కొని, యీ tobacco trade ను nationalise చేయటానికి మార్గాలు ఆలోచించమని మేము ఎప్పటినుంచో కోరుతూ వస్తూన్నాము. బ్రిటిషు సామ్రాజ్యవాదుల చేతులలో మన దేశము ఎన్నో సంవత్సరాలుగా నలిగిపోయి యున్నది. వాళ్ళ చేతులలో మనము ఎన్నో బాధలు పడ్డాము. ఆ బాధలనుంచి యిప్పుడు బైటపడ్డాము. ఈజిప్టు ఆదర్శప్రాయముగా తయారైంది. Suez Canal ను nationalise చేయాలని చూస్తున్నారు.

Mr. SPEAKER :—Are you sure of finding a market for tobacco?

SRI PILLALAMARRI VENKATESWARLU :—Yes, Sir.

Mr. SPEAKER :—Where?

SRI PILLALAMARRI VENKATESWARLU :— Every where, Sir. In many places. Tobacco కొనటానికి బ్రిటిషువాళ్లే అక్కరలేదు. ఇంకా ఎన్నో దేశాలు కొనుక్కోటానికి సిద్ధముగా ఉన్నవి. ఇది గాక bus transport ను గూడ nationalise చేయమని ఎంతోకాలముగా చెబుతూవస్తున్నాము. అది యింతవరకూ ప్రభుత్వము తలపెట్టలేదు, అది nationalise చేస్తే ప్రభుత్వానికి ఎంతో ఆదాయము వస్తుంది. అప్పుడు మనకు deficit అనేది ఉండకపోవచ్చు. Bus routes private owners చేతులలో ఉన్నవి. వాళ్లు కోట్లకొలది డబ్బు గణించుకుంటున్నారు. ఈ విషయము ప్రభుత్వానికి తెలిసికూడా దీనిని nationalise చేయ దలచలేదు. ప్రభుత్వానికి ప్రస్తుత ఆర్థిక పరిస్థితులనుబట్టి,

యీ bus transport ఎంత త్వరలో nationalise చేస్తే అంతమంచిది. రాష్ట్రమంతటా ఒకేసారి take up చేయకపోయినా step by step, by slow degrees చేసి, అందులో ఉన్నసాధకబాధకాలు కనిపెట్టండి. ముందు కృష్ణాజిల్లాలో కనీసము రెండురూట్సులో నయినా అమలుపరచండి. ఆ జిల్లాలో చాలా రూట్సు ఉన్నవి. నష్టమువస్తే, అది ఎత్తివేయవచ్చునుగదా. ఈ విషయము ముందు ఆలోచించమని మంత్రిగారిని కోరుతున్నాను. Bezwada to Bandar route లేకపోతే Bandar to Avanigadda route చాలా ముఖ్యమైనది. ఇక్కడ చాల traffic ఉన్నది. ముందు ఈ రూట్సు take up చేస్తే, ప్రభుత్వానికి ఎంతో ఆదాయము వస్తుంది. ఈ రూట్సు విషయములో యిదివరకు ఎన్నో తగాదాలు కూడా వచ్చినవి. ఇది ప్రభుత్వానికి గూడ తెలునునుగదా. ముందు యీ రెండు రూట్సు take up చేయమని విన్నవిస్తున్నాను.

Mr. SPEAKER :—We are now at the allocation of the Central revenues and not forming a range in our own revenues.

SRI PILLALAMARRI VENKATESWARLU :— ఇవి అన్నీకూడ చేయవలసిందని యిందులో డబ్బు ఎక్కువగా ప్రభుత్వానికి రాగలదు అనే విషయముమీదనే నేను యీ విషయమును గురించి ఎక్కువగా చెప్పవలసి వచ్చింది. కాబట్టి రాష్ట్రముయొక్క general resources అభివృద్ధికిగాను education కు యింకా ఎక్కువగా grant యివ్వమని కేంద్ర ప్రభుత్వాన్ని అర్థించవలసిందిగా కోరుతున్నాను. Excise duties నుంచి కేంద్రప్రభుత్వం యిచ్చే grant ను ఎక్కువ చేయాలని కోరవలసి ఉన్నది. ఏ ఏ రాష్ట్రములలో ఎంతెంత ఉత్పత్తి అవుతున్నదో, దీనిని బట్టి grant ను పెంచాలని అర్థించవలసి యున్నది. Estate duty గాని, మరేదైనాగాని population basis మీద proportionate గా యిస్తే మన రాష్ట్రానికి ఎక్కువ రాగలదని సూచిస్తూ కేంద్రప్రభుత్వము నుంచి ఎక్కువగా allot చేయించుకోటానికి ప్రయత్నించవలసిందిగా కోరుతూ విరమిస్తున్నాను.

THE HON. Dr. B. GOPALA REDDI :— అధ్యక్షా, చాలా ప్రధానమైన విషయాన్ని మన వావిలాల గోపాలకృష్ణయ్యగారు యీ half-an-hour debate లో తీసుకుని వచ్చారు. ఆవిషయములో వారికి సమగ్రమైన information యివ్వలేక పోయినాము. ఆ విషయము చాలా confidential గా ఉన్నకారణము చేతనే వారు దీనికి half-an-hour debate కోరారు. పోయిన సంవత్సరము Finance Commission వచ్చినప్పుడు మనకు ప్రత్యేకంగా రాష్ట్రము పర్వడి ఉండలేదు. ఆ రోజుకు మనకు రాష్ట్రము పర్వడి ఉండిఉన్నట్లయితే బహుళ వారుకూడ

అది గమనించి ఉండేవారని అనుకుంటున్నాను. ఆనాడు మన రాష్ట్రము మద్రాసు రాష్ట్రములో అంతర్భాగముగా ఉండడము వల్లనూ, మద్రాసు రాష్ట్రము advanced రాష్ట్రముగా ఉన్నందువల్లనూ, వారు ఆవిధముగా పరిగణించి దీనికి యేమియూ యివ్వనక్కరలేదు అనే భావముగా వారు అనుకుని ఉన్నారు. కాని దానికి సంబంధించిన లెక్కలు యిప్పుడు నావద్ద ఉన్నవి. చూపుతాను. ఆ ప్రాంతాలకంటే ఏ ఏ ప్రాంతాలు ఉచితముగా సహాయము పొందుతున్నాయో, ఆ ప్రాంతాలకంటే మనము వెనుకబడిపోయి యున్నాము. అయినప్పటికీనీ, మనకు Finance Commission వారి ద్వారా ఒక దమ్మిడీకూడా రావడములేదు. Income-tax క్రిందగాని, excise duty క్రిందగాని, death duties క్రిందగాని మనకు అదివరకు ఏమి వస్తున్నదో, అంతేకాని, మనకు ప్రత్యేకంగా elementary education క్రిందగాని, grants క్రిందగాని యితరత్రాగాని ఒక్క దమ్మిడీకూడ ఎక్కువగా రావడములేదు. అస్సాము రాష్ట్రమునకు సంవత్సరమునకు ఒక కోటి రూపాయలు చొప్పున ప్రణాళిక అయిదు సంవత్సరముల period కు అయిదు కోట్ల రూపాయలు ఉచితముగా ఇచ్చారు. ఒరిస్సాకు గూడ సంవత్సరము ఒకటికి 75 లక్షలు యిచ్చారు. ప్రతి సంవత్సరముగూడ ఈ 5 సంవత్సరముల period లోను 75 లక్షల ప్రకారము ఇచ్చారు. ఇదిగాక elementary education grant క్రింద యీ అయిదు సంవత్సరములున్నూ వరుసగా ప్రతి సంవత్సరము 95 లక్షలు యిస్తూ వచ్చారు; కుల్లుకు 472 లక్షల రూపాయలు ఒరిస్సాకు యిచ్చారు.

పంజాబు రాష్ట్రానికి సంవత్సరానికి 125 లక్షల రూపాయలు ఇస్తున్నారు. Elementary education క్రింద 5 సంవత్సరాలలో 84 లక్షల రూపాయలు ఇచ్చినారు. మొత్తంమీద 6 కోట్ల 9 లక్షల రూపాయలు పంజాబుకు ఇచ్చినారు. బీహారు రాష్ట్రానికి ఎలిమెంటరీ ఎడ్యుకేషను క్రింద 2 కోట్ల 48 లక్షల రూపాయలు 5 సంవత్సరాలలో ఇచ్చారు. పశ్చిమ బెంగాలుకు సంవత్సరానికి 80 లక్షల రూపాయలు ఉచితంగా ఇచ్చినారు. Elementary education క్రింద మాత్రం ఏమీ ఇవ్వడంలేదు. మొత్తంమీద పశ్చిమ బెంగాలుకు 4 కోట్ల రూపాయలు 5 సంవత్సరాలలో ఇచ్చినారు. మధ్యప్రదేశ్‌కు సంవత్సరానికి ఇంత అని ఏమీఇవ్వలేదు. కాని elementary education క్రింద 150 లక్షల రూపాయలుఇచ్చినారు. మొత్తంమీద వివిధ రాష్ట్రాలకు కేంద్రప్రభుత్వం వారు 23 కోట్ల 79 లక్షల రూపాయలు ఉచితంగా వెనుకబడిన ప్రాంతాలు అనే పేరుతో ఈ అయిదు సంవత్సరాలలోను పంచిపెట్టారు. అందులో ఒక దమ్మిడీ అయినా ఆంధ్రరాష్ట్రానికి రాలేదు. మనం మద్రాసు రాష్ట్రంలో ఉండేవారము కాబట్టి మద్రాసు రాష్ట్రం advanced state గా ఉన్నది కాబట్టి మనకు ఏమీ రాలేదు.

22nd August 1956]

SRI PILLALAMARRI VENKATESWARLU :— ఈ ఉచితంగా ఇచ్చే grants Finance Commission వారు నిర్ణయించిన తరువాత ఇచ్చినారా ? లేక Central Government వారే ఇచ్చినారా ?

THE HON. Dr. B. GOPALA REDDI:—ఇవి అన్నీ ఆనాడు Finance Commission నిర్ణయించినవే. Government of India ఆ నిర్ణయాలను ఒప్పుకున్నారు. ఆనాడు ఆంధ్రరాష్ట్రం అనేది లేదుకాబట్టి మన case default లో పోయింది. ఇవన్నీ అప్పులుగా ఇచ్చినవికావు : Elementary Education క్రింద earmark చేయబడిన outright grants.

SRI PILLALAMARRI VENKATESWARLU :—ఇవన్నీ elementary education కోసము earmark చేసిన grants అంటున్నారు, వీటిని పంచేవిషయమై గతంలోపర్పడిన Finance Commission రాష్ట్రాలవారీగా నిర్ణయం చేశారా ? లేక Central Government వారే నిర్ణయం చేశారా ?

THE HON. Dr. B. GOPALA REDDI:—Finance Commission ఈ grants పంపిణీ విషయమై సూచనలు చేశారు, వాటిని కేంద్రప్రభుత్వంవారు ఒప్పుకున్నారు, ఈ విషయం 107 పేజీలో ఉన్నది, అందులో వారు నిర్ణయం చేశారు. ఆనాడు ఆంధ్రరాష్ట్రం లేదుకాబట్టి 23 కోట్ల, 79 లక్షల రూపాయల లోను ఒక దమ్మిడీకూడా మనకు రాలేదు. పంజాబుకు 6 కోట్ల 9 లక్షల రూపాయలు, ఒరిస్సాకు 472 లక్షలు, అస్సాంకు 5 కోట్లు, పశ్చిమబెంగాలుకు 4 కోట్లు ఇచ్చారు - మనకుమాత్రం ఒక దమ్మిడీ రాలేదు. మరొక విషయంకూడా చూద్దాము. మనం విద్యక్రింద per capita ఎంత ఖర్చు చేస్తున్నామో చూడండి ; ఇతరరాష్ట్రాలలో ఏవిధంగా ఖర్చుచేస్తున్నారో చూడండి. ఆంధ్రలో 2.3 మనం per capita ఖర్చుచేస్తున్నాము, పశ్చిమ బెంగాలులో 3.7 ఖర్చుచేస్తున్నారు, మధ్య ప్రదేశ్‌లో 3.4 ఖర్చు చేస్తున్నారు, మద్రాసు రాష్ట్రంలో 3.3 ఖర్చు చేస్తున్నారు, ఉత్తర ప్రదేశ్‌లో 2.2 మాత్రం ఖర్చు చేస్తున్నారు, బొంబాయి రాష్ట్రంలో 4.5 ఖర్చు చేస్తున్నారు. బీహారు రాష్ట్రంలో 2.6 ఖర్చు చేస్తున్నారు. ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే మనరాష్ట్రంలో per capita చాలాతక్కువగా ఖర్చు చేస్తున్నాము. అయినా మనకు ఇంతవరకు దమ్మిడీ రాలేదు. బీహారులో per capita మనకన్న ఎక్కువ ఖర్చు చేస్తున్నా 2 కోట్ల 48 లక్షల రూపాయలు పొందారు. వాళ్లు 2.6 ఖర్చు చేస్తున్నారు ; మనం 2.3 మాత్రమే ఖర్చుచేస్తున్నాము. ఆనాడు వెనుకబడినప్రాంతాలవే కారణంతో సహాయంపొందిన కొన్ని రాష్ట్రాలకంటె ఆంధ్రరాష్ట్రం వెనుకబడిఉన్నా ఒక దమ్మిడీ కూడా సహా

యం పొందలేకపోయాము. ఇంక వైద్య సదుపాయాల విషయం తీసుకుందాము. ఇందులో కూడా మన రాష్ట్రం చాలా వెనుకబడి ఉన్నది. ఏదో ముందుకు పోతున్నాము అని అనుకుంటూమే కాని లెక్కలు తీసిచూస్తే అట్లా కనిపించదు. ఇతర రాష్ట్రాలలో per capita ఖర్చు తీసుకునిచూద్దాం. బొంబాయిలో 1·1 ఖర్చు చేస్తున్నారు. బొంబాయి రాష్ట్రంలో ఖర్చు చేసేదానిలో సగం కూడా మనం ఖర్చుచేయడంలేదు. పశ్చిమబెంగాలులో 1·8 ఖర్చుచేస్తున్నారు వైద్యసహాయానికి. ఈమాదిరిగా మనం లెక్కలు తీసుకుని చూస్తే health, agriculture మొదలైన అన్నింటిలోను మనం వెనుకబడే ఉన్నాము అనవలసి వస్తుంది. ఈనాడు మనం పరిశీలించి చూస్తే, ఎన్ని పన్నులను రైతులమీద వేసినా మన deficit పోతుందనే నమ్మకం నాకు లేదు. Agricultutal incometax, commercial crops మీద surcharge, standardisation ఇంకా ఎన్నిచేసినా మన deficit తగ్గిపోతుందనే నమ్మకం నాకు లేదు. స్కూళ్లు, ఆసుపత్రులు ఎక్కువ అవుతున్నాయనుకోండి. మన deficit పూడే పరిస్థితి మాత్రం ఏమీ కనిపించడంలేదు. దీనికి ఏదో ఒక drastic remedy ఇండియా గవర్నమెంటువారు కనుక్కోవాలి. Finance Commission వారు ఈ విషయంలో శ్రద్ధ తీసుకుని, ఇదివరకు ఎలాంటి సహాయం జరుగలేదు కాబట్టి ఆంధ్ర రాష్ట్రానికి ఎక్కువగా సహాయం అందేట్లా చేస్తారని ఆశిస్తున్నాను. ఈ సందర్భంలో మేము చేయవలసిన పని ఏమో చేస్తున్నాము. ఈ విషయంలో మేము ఏ మాత్రం అశ్రద్ధ చేయడంలేదు. ఏ వత్తిడి కలుగ చేయాలని ప్రతిపక్ష సభ్యులు కోరుతున్నారో అటువంటి వత్తిడిని మేము కలుగచేస్తున్నాము. ఇది ఒక పార్టీకి సంబంధించిన విషయంకాదు. ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన విషయం. ఆంధ్రదేశం ఎంత వెనుకబడి ఉన్నదో మనకు తెలుసును. అదే మేము చెబుతున్నాము. ఈ విషయాన్ని సమగ్రంగా సంతానంకమిటీవారు ఆలోచిస్తారనే అనుకుంటున్నాను. ప్రభుత్వంవారే కాకుండా వ్యక్తిగతంగా కూడా Finance Commission కు సభ్యులు వ్రాయవచ్చును. Chambers of Commerce or any individual can make representations అని Finance Commission వారు చెప్పినారు. వారి circular లో ఈ సందర్భంలో ప్రతిపక్ష వాయకుడు సుందరయ్యగారు హాజరు కాకుండా ఉండడం విచారకరమైన విషయం. వారు ఈవిషయంలో ప్రత్యేకంగా study చేసిఉన్నారు. వారి సలహా తీసుకోడానికి ఇక్కడలేకుండా ఉన్నారు. వారికి ఇటీవలనే operation అయినదని విన్నాను. వారికి శీఘ్రంగా ఆరోగ్యం చేకూరుతుందని సత్వరంగా మన మధ్యకు రాగలరని ఆశిస్తున్నాను. Income-tax ప్రత్యేకంగా ఒక రాష్ట్రానికి సంబంధించిన విషయంకాదు. దాదాపు అన్ని రాష్ట్రాలు దామాషా పద్ధతిని

రాష్ట్రాలకు income-tax పంచాలని కోరినవి. Finance Commission వారు నూతనమైన సూత్రం ప్రవేశ పెట్టారు. 20% మినహాయించి మిగతా 80% ఇతరులకు ఇవ్వాలనిచెప్పారు. వెనకో Finance Ministers Conference లో చెప్పాము. దామాషా పద్ధతిని - తల ఒక్కింటికి ఇంత అని, రాష్ట్రాల మధ్యన పంచాలని. ఇదే అభిప్రాయాన్ని బొంబాయి, బెంగాలు రాష్ట్రాలు తప్ప అన్ని రాష్ట్రాలు ఒలపరచినాయి. బొంబాయి బెంగాలు రాష్ట్రాలవారు మాత్రం income-tax ఎక్కువగా వసూలు అయే రాష్ట్రాలకు ఎక్కువగా ఇవ్వాలని వాదించారు. బిర్లా లాభం సంపాదించినాడు అంటే దేశమొత్తంమీద అన్నిచోట్ల కలిపి సంపాదిస్తాడు. ఆయన వ్యాపారం ఒక రాష్ట్రానికి పరిమితమైనది కాదు. Income-tax మాత్రం ఏ బొంబాయిలోనో, ఢిల్లీలోనో కడతాడు. అంతమాత్రంచేత బొంబాయికో ఢిల్లీకో సంబంధించిన విషయంకాదది. అందుచేత అన్ని రాష్ట్రాలమధ్య దామాషా పద్ధతిని పంచాలని మేము అన్నాము. బొంబాయి, బెంగాలు రాష్ట్రాలవారు మాత్రం - బొంబాయి, కలకత్తా పెద్ద వ్యాపార కేంద్రాలు కనుక - అక్కడ వసూలయే income-tax లో కొంతభాగం వారికి ఇచ్చి మిగతాది దామాషాగా పంచాలని చెప్పారు. దానిమీద 20% వసూలయినచోట, 80% దామాషా పద్ధతిమీద పంచాలనే నిర్ణయం చేశారు. ఇది న్యాయం కాదని దామాషా పద్ధతిని పంచాలని మనం కోరుతున్నాము. Excise duties విషయంలో వావిలాల గోపాలకృష్ణయ్య గారు చెప్పినారు. ఈనాడు మూడు వస్తువులపై మాత్రమే మనకు excise duty పంచిపెడుతున్నారు. దాదాపు 12 వస్తువులమీద duty వసూలుచేస్తున్నా tobacco, vegetable products, matches మీద మాత్రమే మనకు పంచిపెడుతున్నారు. Matches మీద ఏమి పంచుతున్నారో తెలియదు; మనకు match factories ఏమీలేవు. ఈ విషయంలో మనం కోరేది ఏమిటంటే - ఈ మూడు వస్తువులమీదనే కాకుండా, duty వసూలుచేసే అన్ని వస్తువులమీద మనకు పంచాలని చెబుతున్నాము. ఏ విషయంలోను కూడా మేము కొంచెమయినా అశ్రద్ధ వహించడంలేదు. Estate duty ని కూడా income-tax మాదిరిగానే రాష్ట్రాలమధ్య పంచుతున్నారు - 20% వసూలయినచోట, 80% రాష్ట్రాలమధ్య. మనం దీనినికూడా దామాషా పద్ధతినే పంచాలని కోరుతున్నాము. పెద్దవాళ్లకు ఉండే properties ఒక రాష్ట్రంలోనే ఉండవు. దేశమంతటా ఉంటాయి. కట్టడం ఎక్కడో ఒకచోట కట్టవచ్చు, అందుచేత మరణ సుంకాన్ని కూడా దామాషా పద్ధతిని పంచాలని చెబుతున్నాము. అన్నింటికన్న మొదట చెప్పినట్లు — కేంద్రప్రభుత్వం రాష్ట్రాలకు 23 కోట్ల రూపాయలు పంచినపుడు, మనకు ఒక దమ్మిడీ కూడా 5 సంవత్సరాల కాలంలో రాలేదు. వచ్చే

5 సంవత్సరాలలోఅయినా న్యాయంజరగాలని కోరుతున్నాము. ఈ విషయంలో ప్రతిపక్షంవారు కూడా శ్రద్ధవహించినందుకు వారికి నా కృతజ్ఞత. ఇది అందరికి సంబంధించిన విషయం. రాయల్టీల విషయంలో సెప్టెంబరులో కళా వెంక ట్రావుగారు ఒక బిల్లు తీసుకువస్తారు. ఇందులో మైకా మొదలయినవన్నీ చేరిపో తాయి. Better control of mica trade ఉంటుంది. దీనివల్ల evasion తగ్గవచ్చును. Buses విషయంలో కూడా మేము ఆలోచిస్తున్నాము. ఇంతమంది కోరుతున్న ప్పుడు ప్రపంచంలో ఎక్కడా లేదని వాయిదా వేయడం మంచిదికాదు. ఆలో చిస్తున్నాము. గోపాలకృష్ణయ్యగారు మేము ఈ Finance Commission విష యంలో సరిగా చేస్తున్నామా లేదా అనే సందేహంతో ఈ చర్చను కోరారు. అటువంటి సందేహానికి ఆస్కారం లేదని మన case సరిగానే ఇస్తున్నామని వారికి హామీ ఇస్తూ వారు ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

III NON-OFFICIAL BUSINESS

NON-OFFICIAL BILL

The Andhra Legislative Assembly proceedings (protection of publication) Bill 1956

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—Mr. Speaker, Sir, I beg to move for leave to introduce the Andhra Legislative Assembly Proceedings (Protection of Publication) Bill, 1956.

Mr. SPEAKER :—I wish to know whether the Leader of the House opposes it.

THE HON. Dr. B. GOPALA REDDI :— ఎందుకుగాను ఈ బిల్లు పెడుతున్నారో స్పష్టము కాలేదు. వివరముగా చెప్పవలెనని కోరుచున్నాను.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— ఇండియా రాజ్యాంగము 1950 లో ఏర్పడినపుడు దానిలో శాసనసభలలోను, పార్లమెంటు లోను సభ్యులు తమ అభిప్రాయములు స్వేచ్ఛగా చెప్పుకొనవచ్చును అనే రక్షణ ఏర్పాటు చేసినారు. అదేవిధముగా శాసనసభలు, పార్లమెంటు చర్చలను publish చేస్తే వాటికికూడా రక్షణ ఉంది.

అయితే కొత్త ఆక్టు వచ్చేవరకు ఇంగ్లీషు పార్లమెంటరీ విధానము అమలు జరుపవలసి ఉంటుంది అని మన శాసనములో ఉంది. దానిలో

"The freedom of press and the debate on proceedings in Parliament are not to be impeached or questioned in any court or place of Parliament". అని ఉంది.

ఇంగ్లండులో Bill of Rights అనే Act ఉంది. అదేవిధమైన ఆక్టు చేసుకొనే వరకు ఇప్పుడున్న చట్టం అమలులో ఉంటుంది. Parliamentary Papers Act of 1840 లో

"It shall be lawful in any civil or criminal proceedings to be commenced or prosecuted for printing any extract from or abstract of such report, paper, votes or proceedings to give in evidence under the general issue, such report, paper, vote or proceedings and to show that such extract or abstract was published bonafide and without malice; and if such shall be the opinion of the jury, a verdict of not guilty shall be entered for the defendant or defendants." అని ఉంది.

ఈ సందర్భములో అపుడు కొన్ని కేసులు జరిగినవి. హైకోర్టు proceedings తీసుకున్నది. ఇంగ్లండులోనే గాక ఇతర దేశాలలో కూడా ఈ విధమైన రక్షణ ఉన్నది. అమెరికాలో దాదాపు 14 రాష్ట్రాలలో శాసనము తీసుకువచ్చారు. France లో Freedom of the Press Act అని 1851 లో తెచ్చారు. ఈ proceedings ను protect చెయ్యడానికి Switzerland లో "Swiss Penal Code 1937" అనే Act తీసుకొనివచ్చారు. ఆస్ట్రేలియాలో కూడా అట్లాగే చేసేశారు. Canadian Cr. P.C 320 సెక్షను దీనికోసము మార్చారు. ఇండియాలో పార్లమెంటులో చర్చలు ప్రారంభము అయినపుడు ఒక కేసు వచ్చింది. Dr. Suresh Chandra Banerji గారికి సునితా గౌరాగారికి వివాదం వచ్చింది. రాష్ట్ర శాసన సభ్యుడుగా ఆయన ఇచ్చిన ఉపన్యాసమును paper లో publish చేసినాడు. సునితా గౌరా దానిపై కేసు పెడితే విచారణచేసి ఇండియాలో రక్షణ రాలేదు కాబట్టి మేము ఒప్పుకోడానికి వీలులేదన్నారు. శాసనసభలో ఉపన్యాసముచెయ్యడానికి హక్కు ఉన్నదిగాని ఆ ఉపన్యాసాన్ని తన పత్రికలో వేసుకొన్నాడు కనుక ఆ ప్రకటనను మేము నిషేధిస్తున్నామన్నారు. ఇంగ్లండులో నుండు 1953 లో Press Commission వారు ఇలా అన్నారు.

"We recommend, however, that exemption to section 499 of the I. P. C. be amended by inserting the words 'of Parliament or State Legislature' to give effect to the principle of Wason and Walter."
అని అలాంటి సౌకర్యములు ఇచ్చినారు.

ఆ కేసులో Wason తన ఉపన్యాసము ప్రకటనచేసి తనను అగౌరవ పరచినారని దానిమీద Queens Court కు వెళ్లినపుడు 1868 లో ఈ విధముగా ఒక నిర్ణయము చేసినారు.

Sri Vavilala Gopalakrishnayya] [22nd August 1956

"How could the communication between the representatives of the people and their constituents which are so essential to the working of the representative system be usefully carried on if the constituencies were to be kept in ignorance of what their representatives are doing." అని చెప్పారు.

ఇది అందరికి తెలిసిఉండవలెను కనుక వీటికి రక్షణ ఇవ్వాలని వారు అన్నారు. తరువాత Macdonal Right యొక్క case లో 1908 లో ఇదేసమస్య వచ్చినది. Parliamentary Papers Act ను తీసుకువచ్చి రక్షించారు. 1951 లో సునీతాగౌరా కేసులో

"We have to apply the criminal law of the land and unless reports and proceedings of the Legislative Assembly are given the privilege of the Indian Law we cannot possibly extend the principle of Wason and Walter to the proceedings of the country?" అని చెప్పారు.

తన ఉపన్యాసము తన పత్రికలో వేసికొనుటకు వీలులేదు అని చెప్పబడింది.

Mr. SPEAKER:—You are making a much longer speech than is warranted under rules. You are explaining and quoting instances of how other countries are doing, how other countries have passed laws. We are concerned only with the principle of this Bill and not the principle of other Acts or other Bills.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:—మన పార్లమెంటులో ఒక బిల్లు తీసుకొని వచ్చారు. అది పార్లమెంటు కే. రాష్ట్ర శాసనసభలకు వర్తించాలని చూస్తే సెలక్టుకమిటీ ఒక మాట చెప్పింది.

"The committee appointed by Parliament on the Proceedings of Legislature (Protection of Publication) Bill, 1956 are of the opinion that the provisions of the Bill should be confined to reports of proceedings of either Houses of Parliament only and that it should be left to the States to enact if they so think fit, similar laws concerning the publication of reports of proceedings of the State Legislatures." అనిచెప్పబడింది.

శాసనసభలో మనము ఇచ్చిన ఉపన్యాసములు పత్రికలలో వచ్చినపుడు ఎవరైనా కేసు పెట్టడానికి అవకాశము ఉన్నది. శాసనసభలో మన అభిప్రాయములు చెప్పినపుడు ఒక మనిషిని కించపరచడానికి గాని, ఒకరిని నీచపరచడానికి గాని, ఒకరిని defame చెయ్యడానికి గాని, malice ఉంటేగాని నిషేధించాల్సిన అవసరం ఉంది. అందుకే నాబిల్లురీత్యా malice తో చేసిన proceedings ఉంటే ఈ

రక్షణరాదు. రెండవది good intentions కూడా ఉండవలెను అనేది బిల్లులోఉంది. పార్లమెంటు అంగీకరించింది. శ్రీ గోవిందవల్లభ పంతు తక్కిన విషయాలు రాష్ట్ర ప్రభుత్వాలు చూసుకుంటాయి అని అన్నారు. నాబిల్లులో ఒక provision ఉంది.

"Save as provided in sub-section 2 no person shall be liable, civil or criminal, in any court in respect of publication in a newspaper of a substantially true report of any proceedings of either House of Parliament unless the publication is approved to have been made without malice. Nothing in sub-section (1) shall be construed as protecting the publication of any matter or report the publication of which is not for the public good." అని ఉంది.

రెండు conditions పెట్టి మనుష్యుల గౌరవము శాసన సభ్యుల హక్కులు రక్షింపబడాలని ఈ బిల్లు తీసుకొని వచ్చాను. తక్కిన రాష్ట్రాలు తీసుకురాలేదు ఇటువంటి బిల్లు.

Mr. SPEAKER :— On whom is the burden of proof?

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— కోర్టుంది కదండీ? Publisher prove చేస్తాడు. ఇదివరకున్నటువంటి proceedings, యితరదేశములో వున్నటువంటి case law చూసుకుంటే, ఎవరైతే accused గా వున్నారో వారే యిది malice కాదు, good intentions తో చేశామని prove చేసుకోవలసిన బాధ్యత వుంటుంది. ఆ విధంగా proceedings వున్నాయి. శాసనసభ్యులు నిజముగా పూర్తిగా అందరికీ చెప్పుకొనే సౌకర్యం లేకపోయినట్లయితే ప్రజాస్వామ్యం ఎక్కడిది? అందువల్ల యీ Bill కు అంగీకరిస్తారని ఆశిస్తున్నాను.

THE HON. Dr. B. GOPALA REDDI :—అధ్యక్షా, ఈ ప్రతిపాదనను నేను అంగీకరించలేక పోతున్నాను. గోపాలకృష్ణయ్యగారు కోరేది ఏమిటంటే Assembly member లు ఏ విధంగా అయినా మంత్రులమీద కాని ఉద్యోగులమీద గాని ఏమిచెప్పినా వారిని prosecute చేయడానికి వీలులేదు. కాని అవే విషయాలు paper లలో వేయడానికి వీలులేదు. ఒక ఉద్యోగిమీద గాని, మంత్రిమీద గాని, వ్యాపారస్థులమీద గాని లేనిపోని అభాండములు వేసి శాసనసభ్యులు మాట్లాడినా వాటిని పత్రికలలోవేయడానికి అనుమతిని వారు కోరుతున్నారు. ఆ విధమైన అనుమతులు ఇంగ్లండులోను ఫ్రాన్సులోనూ వున్నాయని ఇతిహాసములుచెప్పినారు. సరే కాని, యీనాడు అక్కడి పరిస్థితులు ఇండియాలోని పరిస్థితులు ఒకే తీరుగా లేవు. అక్కడ పత్రికలు యిక్కడకంటె ఎక్కువ బాధ్యత కలిగినవి. ఒక వ్యాపారి

మీద సత్యదూరమైన ఆరోపణలు చేస్తూ ఒక శాసన సభ్యుడు మాట్లాడవచ్చును. కాని వాటినే పత్రికలలో headlines వేసి ప్రచురించడం న్యాయంకాదు. ఇప్పుడు యీ బిల్లు అవసరంకాదు. ఎందుకంటే మన శాసనసభ్యులకు కావలసినది వారి ఉపన్యాసముల ప్రచారమే అయితే అది నిర్విఘ్నంగా సాగిపోతూంది. శాసనసభ్యుల ఉపన్యాసములు ప్రతి వార్తాపత్రికలోను పడుతున్నవి. అభాండముల ప్రచురణకు అవకాశం యిమ్మనడం అన్యాయం అనుకుంటాను. ఇప్పుడు మనకున్న వార్తాపత్రికలలో కొన్ని దినపత్రికలు ఉత్తమ ప్రమాణాల నందుకున్నాయి. కాని మాసపత్రికల ధోరణి చూస్తే జుగుప్సాకరముగా వుంది. సినీమా తారలను గురించి libellous statements ప్రచురిస్తున్నారు. అదే విధంగా వ్యాపారులమీద ఉద్యోగుల మీద అభాండములతో గూడిన ఉపన్యాసములు ప్రచురించడం మంచిదికాదు.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:— ఇది సినిమాతారలను గూర్చి కాదు. శాసనసభ్యులు కూడా దురుద్దేశంతో చేసిన ఉపన్యాసముల ప్రచురణపై చర్యకు వీలుంది. యీ Bill లో మంచి ఉద్దేశ్యం అయితేనే ప్రచురించవచ్చు.

THE HON. Dr. B. GOPALA REDDI:—అసెంబ్లీ మెంబర్లు తమ యిష్టానుసారంగా మాట్లాడినప్పుడు వాటినే మేము ప్రచురించాము, మా తప్పేమీ లేదు అంటాయి పత్రికలు. పరిస్థితులు యింకామారాలి. ఈ విషయం చర్చించడానికి బిల్లు తెస్తానని నిన్న గోపాలకృష్ణయ్యగారు చెప్పినప్పుడు వారి ఉత్సాహాన్ని భంగపరచడానికి యిష్టంలేక యీదినం బిల్లు ప్రవేశపెట్ట సమ్మతించాము. అసెంబ్లీలో అన్ని విషయాలు మాట్లాడడానికి వీలుంది. కాని, వ్యక్తిగతమైన దూషణలు కొన్ని ఉంటాయి. Chief Engineer మీద, Chief Conservator of Trusts మీద అభాండములు వేసి లంచములు తీసుకున్నాడంటూ చెబితే అది సత్యం కాకపోవచ్చు. అయినా సత్యం అయినట్లు headlines యిచ్చి ప్రచురించడానికి ఒప్పుకోడం న్యాయం కాదనుకుంటాను. అందువల్ల యీ Bill ను అనుమతించలేకపోతున్నాను. ఈ తడవకు దీనిని వాయిదావేసి గోపాలకృష్ణయ్యగారు నిరుత్సాహపడకుండా పరిస్థితులు మారిన తరువాత తీసుకురావచ్చును.

Mr. SPEAKER:—The question is:

"That leave be granted to Sri Vavilala Gopalakrishnayya to introduce the Andhra Legislative Assembly Proceedings (Protection of Publication) Bill, 1956."

The motion was lost and leave refused.

22nd Augst 1956]

NON-OFFICIAL RESOLUTION
COMPLETION OF THE CONSTRUCTION OF NAGARJUNASAGAR PROJECT

SRI G. YELLAMANDA REDDI: Mr. Speaker, Sir, I beg to resume my speech on the resolution I moved on 17th August which runs thus: "THIS Assembly recommends to the Government to take steps to complete the construction of Nagarjunasagar Project at a stretch and to extend the right side canal so as to give greater benefit to the dry lands as recommended by the Khosla Committee."

అధ్యక్షా, నాగార్జునసాగర్ ప్రాజెక్టు విషయం అనేక సందర్భాలలో మన అసెంబ్లీలో ప్రశ్నల రూపంలోనూ, ఉపన్యాసముల రూపంలోనూ వచ్చినది. కాని యింతవరకూ కూడా యీ project కు సంబంధించిన ప్రజలలో గాని గౌరవ సభ్యులలోగాని సందేహం నివృత్తిచేసే విధంగా తృప్తికరంగా ప్రభుత్వంనుంచి యింతవరకు సమాధానం మాకు రాలేదు. ఇది చాలాముఖ్యమైనటువంటి, సుమారు 16–17 లక్షల మంది ప్రజానీకానికి సంబంధించిన సమస్య కాబట్టి ఎన్నోసార్లు ఆందోళన చేశారు. ఈ నాగార్జున సాగర్ గురించి ఆంధ్రదేశంలో అన్ని జిల్లాలవారము ఏకగ్రీవంగా దీని కోసం పోరాడాము. Planning Commission కూడా Khosla Committe ని వేసి యీ project చాలా ఉత్తమమైనదని నిరూపించడం ద్వారా ఆంధ్రప్రభుత్వం కూడా దానికి కృషి చేసినందువల్ల కేంద్ర ప్రభుత్వం దానిని అమోదించడం జరిగింది.

Project ను ఒకే దశలో - at one stretch - నిర్మించాలని నేను తీర్మానంలో కోరుతున్నాను. ఈ విషయమై మన రాష్ట్ర ప్రభుత్వంవారు, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని వచ్చి, ఆ విధంగా ప్లానింగు కమిషనువారు అంగీకరించేటట్లుగా చేయవలసి యున్నది. అట్లాకానిచో తర్వాత ఎన్నో ప్రతిబంధకములు ఏర్పడ వచ్చును. ఇదివరకు తుంగభద్ర ప్రాజెక్టు విషయంలోకూడా ఒకేదశలో నిర్మించే పద్ధతి అనుసరించకపోవడం వల్ల చాలా కష్టపడవలసివచ్చింది. మొదటిలో తుంగ భద్ర పని కొంత పూర్తి అయిన తర్వాత మూడు నాలుగు సంవత్సరాలు ఆగి పోవలసి వచ్చింది. ఎంతో ఆందోళనచేసి, మంత్రులు ఎన్నోసార్లు Delhi కి పోయి వచ్చిన పిమ్మటగాని ఎగువ కాలవ ఏర్పాటు జరుగలేదు. ఇపుడు ఇటువంటి ప్రతి బంధకాలే నాగార్జున సాగరు విషయములో కలుగవచ్చునని రైతులు, ముఖ్యంగా నెల్లూరు, గుంటూరు జిల్లాలలోని మెట్ట కాలూకాలలోని పెచ్చు ప్రజలు, ఆందో ళన చెందుతున్నారు. ఒకదశ మాత్రమే జరిగి, రెండవ దశ చేర్చకపోయినట్లయితే, వెనుక తుంగభద్ర ప్రాజెక్టు (ఎగువ కాలవ) విషయంలో జరిగినట్లే. ఇపుడు

రెండవ దశ చేర్పించి అమలు జరుపడం చాల కష్టమైపోతుంది. ఇలాంటి విషయాలలో, కేంద్రప్రభుత్వం ప్లానింగు కమిషనువారు ఒక నిర్ణయం చేసిన తర్వాత అదే అంతిమ నిర్ణయమై పోతుంది. మార్పించడం అసాధ్యమవుతుంది. కావున project ను పరిశీలించి ఆమోదించి నపుడు ప్రాజెక్టుకు సంబంధించిన అత్యవసరమైన అన్ని విషయాలను చర్చించి maximum benefit కలిగేటట్లు ఒకేదశలో నిర్మాణం పూర్తి అయ్యేటట్లు చూడక పోయినట్లయిన బ్రహ్మాండమైన నాగార్జునసాగర్ ప్రాజెక్టు, ఏ ఆశయములకై కోరుచున్నామో ఆ ఆశయములు జయప్రదము కాజాలవు. ఆ మెట్ట తాలూకాలలోని ప్రజల భయాందోళనలు తగ్గిపోవడమేగాక, వారికి రావల సినటువంటి పెచ్చు సౌకర్యాలు ఇందుమూలంగా లభించనేరవు. ఉపముఖ్య మంత్రిగారు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధవహించి మెట్ట ప్రాంతాల ప్రజల అనుమానాలను పోగొట్టి, వారికి హామీ ఇవ్వాలని నేను మనవిచేస్తున్నాను. ఖోస్లా కమిటీవారు ప్రాజెక్టు విషయమై పరిశీలన చేసినపుడు, మద్రాసు ఇంజనీర్లు మెట్ట తాలుకాలలోని అన్ని ప్రాంతాలకు ఈ నీటివసతి కలిగే విధంగా కాక కొన్నికొన్ని ప్రాంతాలను మినహాయించడం జరిగింది. ఆ ప్రాంతాలన్నింటిని అందులో తప్పకుండా చేర్పించే ప్రయత్నం చేయవలెనని మనవిచేస్తున్నాను. ఈ కాల్వ విషయమై పరిశోధనలు జరుగుతున్నట్లును, tenders ను కూడ పిలుస్తూ ఉన్నట్లును మాకు అనధికారరీత్యా తెలుస్తుంది. ఈ విషయమై ప్రభుత్వంవారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, కుడికాల్వ capacity ని పెంచి, మెట్ట తాలూకా ప్రజలందరికి ఉపయోగించే విధంగా నిర్ణయించి వారికి న్యాయం జరిగేటట్లు మార్గాన్ని నిర్ణయించాలని కోరుతున్నాను. ఈ మెట్ట ప్రాంతాలలో ముఖ్యంగా నెల్లూరు జిల్లాలో, వర్షపాతం చాల తక్కువ. చాలా ప్రాంతాలలో సాగుచేసిన పాపాన పోలేదు. అందువల్ల అక్కడివారికి కుడికాలవక్రింద జరుగవలసినంత మేలు జరుగని ఎడల వారికి చాల నిరాశ కలుగుతుంది. ముఖ్యమంత్రిగారు గోదావరి నీటిని కృష్ణలోకి మళ్లించాలని అన్నారు. ఆ విధంగా మళ్లించినప్పటికి పై మెట్టప్రాంతాలకు ఏమాత్రం ఉపయోగకరంగా ఉండదు. అందుచేతనే ఈ కుడికాల్వను పెన్నారు దక్షిణభాగమువరకూ తీసుకపోవాలనే సూచనలు చేయబడినవి.

కావలి – కనుపూరు కాల్వ విషయంలో గూడా ప్రభుత్వానికి ఇదివరకు చాలామార్లు మనవిచేశాను.

Administrative కారణాలవల్ల ఈ project ను రెండు దశలలో నిర్మిస్తామని అంటున్నారు. అందువల్ల వచ్చే ఇబ్బందులు ఇదివరకే మనవిచేశాను. తుంగ

భద్ర ఎగువ కాల్వ విషయమై పడిన శ్రమ, చేసిన ఆందోళన తిరిగి చేయవలసి వస్తుందని మాకు అనుమానాలు కలగడం సహజం. మొదటిదశ అయిన తర్వాత, రెండవదశ ప్రారంభించడానికి ఆలస్యంజరుగుతుంది. అందువల్ల నష్టంకలుగుతుంది. కేంద్రప్రభుత్వాన్ని ఇపుడు డబ్బు యిమ్మని మనం అడగడంలేదు. కాని కేంద్రప్రభుత్వాన్ని ఒకేదశ అనే పేరుతో, దానికి కావలసిన sanction సంపాదించడానికి, మన ఆంధ్ర ప్రభుత్వం కృషి చేయవలెనని కోరుతున్నాను.

ఈ ప్రశ్న ఇదివరకు మన అసెంబ్లీలో రెండు, మూడు సార్లు వచ్చింది. ప్రయత్నం చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పారు. కాని ఎంతవరకు జరిగిందో, దానికున్నటువంటి అవకాశాలేమిటో, ఇబ్బందు లేమిటో మాకు తెలియజేయలేదు. ఒకే దశలో ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేయాలని మనమంతా అడగవలసిన అవసరం వున్నది. మొదటి దశలో కాలువను వెడల్పు చేస్తారనీ, రెండవ దశలో పూర్తిచేయుటకు అవకాశం వుంటుందని పత్రికలలో వచ్చిన వార్తలను బట్టి తెలుస్తున్నది. దానిని మన ప్రభుత్వంవారు తిరస్కరించినట్లు కూడా తెలుస్తోంది. ఈ సంగతి నిజమే అయితే చాలా ప్రమాదం వుంటుందని వేరే చెప్పనక్కరలేదు. మొన్న వచ్చిన ప్రశ్నల సారాంశం కూడా ఇదే. కుడి కాలువను మొదటినుంచి 21 వేల క్యూసెక్కుల capacity తో ప్రారంభించాలి. అట్లా చేసినట్లయితేనే ప్రాజెక్టు త్వరగా తక్కువఖర్చుతో పూర్తిచేయగల్గుతాము.

మొదటి దశలో ఏ 7,500 లకో, 10 వేల క్యూసెక్కులకో చేసినట్లయితే అనేక యిబ్బందు లుంటాయి. అవసరమైతే 21 వేల క్యూసెక్కులనుంచి 30 వేల క్యూసెక్కుల వరకూ capacity ని పెంచి ఒకేసారి 24 వేల క్యూసెక్కుల నీరు పోవడానికి వీలుగా కుడికాల్వపనిని ప్రారంభించినట్లయితేనే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

కుడికాల్వకు సంబంధించి ఖోస్లా కమిటీవారు సూచించిన విధంగా చేయుటకు ఎంతవరకు చర్యలు తీసుకున్నాము? దానికి ప్రజల సహకారం ఎంతవరకు లభించగలదు? అనేది ఆలోచించాలి. ప్రాజెక్టు అంతా కూడా ఒక దశలో చేయుటకు కేంద్రప్రభుత్వంయొక్క అనుమతిని సంపాదించడానికి మనం కృషి చేయవలసిన అవసరం వుంది.

ఈ సమస్యలు ఈనాడు మనకున్నాయి. 2, 3 జిల్లాలకు సంబంధించిన ఈ పెద్ద ప్రాజెక్టు నిర్మాణం విషయంలో ప్రజలసహకారాన్ని తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వానికి వుంది. పాత పద్ధతుల నుపయోగించి చేసినట్లయితే సకాలంలో పని

పూర్తిచేయడం కష్టం. కాలువను త్రవ్వే విషయంలో ఏ విధంగా ప్రజా సహకారాన్ని పొందాలి, ఏ విధంగా చేసినట్లయితే అనుకొన్న కాలంకంటె ముందుగా ముగించగలము, అనే విషయాలను ప్రభుత్వంవారు ఆలోచించవలసి యున్నది.

ప్రజా సహకారాన్ని పొందుటకు వున్న అవకాశాలను ప్రభుత్వంవారు ఆలోచించవలసి యున్నది. ఈ ప్రాజెక్టుల దగ్గర పనిచేసే కార్మికులకు ప్రభుత్వంవారు తగిన సౌకర్యాలను కల్గించుటలేదు. వారికి తగు సౌకర్యములను కలుగజేసినప్పుడు ఆ కూలీలు అది తమ పనిగా భావించి ఉత్సాహంతో పని చేయడానికి వీలుంటుంది. అట్లా చేసినట్లయితే ఆ ప్రాజెక్టు ప్రాంతాలలో ఉండే వివిధ పార్టీల వారంతాకూడా ఏవిధమైన భేదాభిప్రాయాలు లేకుండా దీనిని బలపరుస్తారు. నెల్లూరుజిల్లాలోని ప్రజలందరూకూడా సహకారం ఇస్తారు. ప్రభుత్వంవారు ఆయా ప్రజల సహకారాలను పొందుతూ సక్రమంగా చేసినప్పుడే అన్ని సమస్యలు పరిష్కారం కాగలవు. ఈ విషయాలన్నింటినీ ప్రభుత్వంవారు సానుభూతితో ఆలోచించాలని కోరుతున్నాను. ఏ విధమైన ఆక్షేపణలేకుండా ప్రభుత్వంవారు అంగీకరించుటకు వీలుగానే ఈ తీర్మానం వ్రాయబడింది. కాబట్టి ఉప ముఖ్యమంత్రిగారు ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి మన అసెంబ్లీయొక్క అభిప్రాయాలను తెలియజేయవలసిందిగా కోరుతూ విరమిస్తున్నాను.

SRI N. VENKAIAH:—అధ్యక్షా! మన రాష్ట్రంలోని 6 జిల్లాలకు, హైద్రాబాద్ రాష్ట్రంలోని 2 జిల్లాలకు ఉపయోగించుటకు వీలయ్యే ఒక మహా సాగర్ ప్రాజెక్టు నిర్మించుటను ప్రారంభించినందులకు ప్రభుత్వంవారిని అభినందిస్తున్నాను. 5 వందల అడుగులకన్నా ఎత్తుగా ఈ తూము వుంటుంది కాబట్టి ఆంధ్రదేశంలోని 60 లక్షల ఎకరాలను సాగుచేయుటకు వీలుంటుంది. అయితే ఈ 60 లక్షల ఎకరాలకు కావలసిన నీటిని ఈ ప్రాజెక్టుద్వారా అందించుటకు వీలుండదు. అందువల్ల దీనిని పరిమితం చేయక తప్పదు. గోదావరినుంచి నీరు వెళ్లుటకు తగిన ఎత్తులో కాలవ నిర్మాణం సాగించుట కష్టం. ఎత్తయిన ప్రదేశాలలో కాలవల నిర్మాణం సాగిన తరువాత శబరి మున్నగు నదులు వచ్చి కలిసిన తరువాత ఏలూరు దగ్గరగాని, పోలవరం దగ్గర ఒక రిజర్వాయర్‌ను తప్పకుండా నిర్మించవలసివుంటుంది. అయితే ఈ రిజర్వాయర్ నుంచి నీరు వచ్చుటకు తగిన ఎత్తులో కాలవలను ఉపయోగించుటకు అవకాశం లేదు. ఈ నీటిని కృష్ణా డెల్టాకుపయోగింప చేయగల్గినప్పుడు నాగార్జునసాగర్ ప్రాజెక్టు వల్ల నీరు దక్షిణ ప్రాంతానికి ఎక్కువగా ఉపయోగించే అవకాశాలున్నాయి.

సోమేశ్వరం దగ్గరనుంచి ఐపూరు, సూళ్ళూరుపేట, గూడూరు, కాళహస్తి తాలూకాలకు నీరు సులభంగా అందించడానికి అవకాశం వుంటుంది. ఖోస్లాకమిటీ వారు నిర్ణయించిన ప్రకారం ఈ తూము 24 వేల క్యూసెక్కులనీటిని అందించగలదు. దానినే ఇప్పుడు 21 వేలకు తగ్గించారు. గోదావరి నీరు 30 లక్షల ఎకరాలకు అందించాలంటే దానికి 30 వేల క్యూసెక్కులు పరిమితం చేయగల తూమును నిర్మించడం చాలా అవసరం. ప్రస్తుతం 2, 3 lines కొలవబడినాయి. దక్షిణ కాల్వను హై లెవెల్‌లో తీసుకుపోయినా, low level లో తీసుకొనిపోయినా—ఈ రెండింటికీ ఖర్చులో ఎంతో తేడా వుండదని తెలుస్తోంది. High level ద్వారా తీసుకొచ్చినట్లయితే కరువుతో బాధపడుతున్న గుంటూరు జిల్లాలోని వినుకొండ తాలూకాలో 20 వేల ఎకరాలు, మార్కాపూరు తాలూకాలో 20 వేల ఎకరాలు, నెల్లూరు జిల్లాలో 1·60 వేల ఎకరాలు అదనంగా సాగులోనికి తీసుకు రావడానికి అవకాశం వుంటుంది. రాయలసీమ ప్రాంతంలోని నగం భూమి సాగులోకి వచ్చే అవకాశం వున్నపుడు వినియోగించుకోవాలి.

తుంగభద్ర కడప కాల్వలకు ఎక్కడైనా రిజర్వాయర్ నిర్మించినట్లయితే రాయలసీమలోని 20 వేల ఎకరాలు సాగులోకి వచ్చే అవకాశం వుంటే పరిశీలించాలి.

THE HON. SRI N. SANJEEVA REDDI:—K. C. Canal వల్ల కొన్ని లక్షల ఎకరాలకు నీరు వస్తుంది. అట్లాంటివి యింకా వున్నాయి. కావాలంటే verfiy చేసుకోండి.

SRI N. VENKAIAH — K. C. Canal, తుంగభద్ర కూడా వుంటాయి. కట్టబోయేవి కూడా వుండవచ్చు. కాని ఇప్పుడు నిర్మాణంలో వున్నవిమాత్రం ఒక్కటికూడా 20 వేల ఎకరాలకు నీటిని అందించలేదు. గండికోట, సంగమేశ్వరం లాంటివి నిర్మించినట్లయితే 20 వేల ఎకరాలకు మించి నీటి నందించుటకు అవకాశం కల్గవచ్చును. మార్కాపూర్ తాలూకాలో 20 వేల ఎకరాలకు పైగా సాగుకు అవకాశం కలిగించే high level channel ను ప్రభుత్వంవారు దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నా, నెల్లూరు జిల్లాకూడా క్షామబాధితమై కేవలం వర్షాధారంమీద వేసే పైరులు చక్కగా ఫలించని గరపనేలలో 1,60,000 ఎకరాలకు ఉపయోగిస్తోంది అంటే మనం ఎంతో సంతోషపడాలి, కాబట్టి ఆ కాలువ level తగ్గకుండా ఉండేందుకు ప్రయత్నము చేయవలసిందని నేను కోరుతున్నాను.

Sri N. Venkaiah] [22nd August 1956

దాదాపు 80 వేల ఎకరాలు సాగుచేయకలిగిన గుళ్లకమ్మ ఒక పెద్ద నది. దాని final estimate కూడా 1939 వ సంవత్సరంలో పూర్తి అయింది. కాని యుద్ధానంతర plan లో చేర్చబడి, నిర్మాణం చేయకుండా ఉపేక్షింపబడుతూ వచ్చింది. ఈనాడు నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతోంది కాబట్టి దాని నిర్మాణం నిలిపివేసే స్థితిలో ఉండవచ్చు. గుళ్లకమ్మ నది వరదలవల్ల ఎంత నష్టము, ఎన్ని బాధలు కలుగుతున్నాయో ప్రభుత్వమువారు తెలుసుకొనే ఉంటారు. ఆరుసంవత్సరముల క్రిందట రైల్వేలైను కయితే నేమి, ట్రంకు రోడ్డు కయితేనేమి, ఇంకా ఇతర రోడ్లకుగాని దాదాపు 20 లక్షల ఆస్తినష్టపరచిన సంగతి Government కు తెలిసే ఉంటుంది. అందువల్ల Government కు అపార నష్టం కలిగిస్తూ, ప్రజలకు అనేక కష్టనష్టాలు కలిగిస్తూ, అనేక ఊళ్లను తుడిచిపెట్టి, జనాన్ని నశింపు చేస్తూఉండే గుళ్లకమ్మనదికి ఏదోవిధంగా వరద నిరోధక సాధక మైన ఆనకట్ట కట్టడం అత్యవసరం. ఆ ఆనకట్ట నాగార్జున సాగర కాలువ పోయే ప్రదేశంలోనే ఎల్లంపల్లి వద్ద నిర్మాణం చేసేట్లయితే కొంత నీరును ఆపి ఎక్కువ ప్రమాదకరం గాకుండా ఉంటుంది.

అయితే ఆ నీరును అక్కడనుంచి నెల్లూరుజిల్లాప్రాంతానికి నాగార్జునసాగర్ కాలువతోపాటు ఉపయోగించవచ్చు. వంతెన నిర్మాణానికి కొన్ని లక్షలు కాక తప్పదు. కనుక దానిని reservoir గానే ఉంచేట్లయితే వరదనిరోధకంగాను, ఆ నీటిని ఉపయోగించుకొనే విధంగాను ఉంటుంది. ఎప్పుడైనా 100 మైళ్ళ కాలువ మరమ్మత్తులో ఉన్నప్పుడు ఈ నీటిని ఏ లోటు లేకుండా గుళ్ళకమ్మ reservoir నుంచి సాగుకు అందించవచ్చు. అలాగే పైనుంచి నీరును reservoir లో నింపుతూ క్రింద కాలువ మరమ్మత్తు చేయవచ్చు. వ్యవసాయానికి చాల ఉపయోగ కరంగా ఆ నదిని ఉపయోగించవచ్చు. కాబట్టి ఈ విషయాన్ని ప్రభుత్వం తప్ప కుండా ఆలోచించి ఆమోదిస్తుందని నమ్ముతున్నాను. ఈ నాగార్జునసాగర్ కాలవ 500 అడుగులలో వెడుతూఉంటే 150, 200 అడుగులలో ఉండే సత్తెనపల్లి తాలూకా భూములు ఈ కాలువక్రింద సాగు కాకుండా మినహాయింపబడుతు న్నాయి. ఎందుకని అంటే పులిచింతలకొరకు అని అంటారు. పులిచింతల జలాశయం నిర్మాణం అయినపుడు ఆ నీరు ఉపయోగించుకుంటే ఉపయోగించవచ్చు. అప్పుడు ఈ నీరును దక్షిణప్రాంతానికి పంపించవచ్చు. పైనుంచి కాలువ నీరు దొర్లుతూ వచ్చి భూములను నింపుతూ ఉంటే మెట్ట వ్యవసాయం ఎలా సాధ్యంఅవుతుంది ? కాబట్టి ఈ రెండు లక్షల ఎకరాలు మినహాయించకూడదని, అదికూడా ఈ ఆయ కట్టు క్రింద చేర్చవలసిందని కోరుతున్నాను. కాబట్టి ఈ విషయాలన్నీ ప్రభుత్వము

వారు ఆలోచించి ఆ మహాసాగరాన్ని, కృష్ణానది నీరును, గోదావరి నీరును సద్వినియోగంచేసి దక్షిణప్రాంతాలను కూడా సస్యశ్యామలం చేయడానికి పీలైనంత వరకు ఆలోచిస్తారని, high level channel తూము నిర్మాణానికి హెచ్చుగా ప్రయత్నిస్తారని, గుళ్ళకమ్మ reservoir కట్టుతారని విశ్వసిస్తూ, దానికి అనుకూలంగా మంత్రిగారు ఆలోచించాలని కోరుతూ విరమిస్తున్నాను.

SRI M. RAJESWARA RAO :— అధ్యక్షా, మిత్రులు ఎలమందా రెడ్డి గారు ప్రతిపాదించినటువంటి తీర్మానంలో సహజంగా మాకేమి అభ్యంతరం లేక పోయినా, ఇందులో కొన్ని విషయాలను సంజీవరెడ్డిగారు clear గా తెలియపరిస్తే మాకు ఉన్నటువంటి సందేహాలు తీరుతాయి. అసలు ప్రస్తుతం నిర్మించవలసి కొన్నట్టి estimate ప్రకారం ఈ రెండు కాలువలనుంచి ఎంత నీరు discharge చేయడానికి అవకాశం ఉన్నదో వారు సరిగా చెప్పినట్లయితే, కుడి కాలువకు ఇప్పుడు ఉన్నటువంటి capacity కంటె భోస్లా కమిటి recommend చేసిన 24 క్యూసెక్కుల నీరు ఇవ్వడానికి అవకాశం ఉన్నదో లేదో అర్థం అవుతుంది. నేను కృష్ణా జిల్లానుంచి వచ్చాను కాబట్టి ఈ సందర్భంలో నాకు కొన్ని ప్రత్యేకమైన considerations ఉన్నాయి. అవి నేను ఈ సభముందు పెట్టాల్సిన అవసరంకూడా ఉన్నది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు గురించి ఆందోళన చేసినది ఒక్క గుంటూరు జిల్లావారు, నెల్లూరు జిల్లావారు మాత్రమే కాదు. అందరము కలసి సమిష్టిగానే ఆందోళన చేశాము. నాగార్జునసాగర్ ప్రాజెక్టువల్ల అన్ని జిల్లాలకు, కనీసం దగ్గర ఉన్నటువంటి జిల్లాలకైనా సరిపోయినంత నీరు అవకాశం ఉన్నంతవరకు లభించాలనే ఉద్దేశ్యంతోనే అందరముకూడా దానికోసం పాటుపడ్డాము. అది సఫలీకృతం అయింది. అయితే ఇప్పుడు ఉన్నటువంటి అంచనాల ప్రకారం right bank canal వల్ల ఎక్కువ భాగం గుంటూరు జిల్లాకు, కొంత భాగం నెల్లూరు జిల్లాకు, కొద్ది భాగం కర్నూలు జిల్లాకు వస్తున్నట్లు కనబడుతోంది. అయితే మేమందరముకూడా సమిష్టిగా పాటుపడ్డందుకు గాను కృష్ణాజిల్లాకు గాని, పశ్చిమగోదావరి జిల్లాకు గాని దానివల్ల ఎక్కువ ఫలితం ఉన్నట్లు కన్పించలేదు. ఎందుచేతనంటే - left bank canal ను తీసుకువెళ్లి మున్నేరు దగ్గర హైదరాబాద్‌లో విడిచిపెట్టిన కారణం చేత - నందిగామ తాలూకాలో 2 వేల ఎకరాలకు మినహా మరి ఎక్కడాకూడా ఈ రెండు జిల్లాలలో ఈ కాలువ క్రింద సాగవుతున్నట్లు కన్పించలేదు. అయితే దీనిని ప్రభుత్వమువారు పునరాలోచనచేసి తమ్మిలేరు వరకు తీసుకువస్తే బాగుంటుందనే అభిప్రాయానికివచ్చి, వారు నిర్ణయంచేసిన ఫలితంగా 6 లక్షల ఎకరాలకు పైగా కృష్ణా జిల్లాలోను, 30 వేల ఎకరాలు మాత్రం పశ్చిమ గోదా

వరి జిల్లాలోను సాగుకు వచ్చినట్లు కన్పిస్తోంది. పశ్చిమ గోదావరిజిల్లాకు ఈ 30 వేల ఎకరాలకు మినహా ఇంకా ఎక్కువ ఏమి లాభించేటట్లు కనబడడం లేదు. అందువల్ల left bank canal ను కనీసం 88 మైళ్ల వరకు పొడిగించి, ఇప్పుడు ఉన్నటువంటి discharge ని 11 వేల నుంచి 14 వేల వరకైనా పెంచినట్లయితే దాదాపు 13, 14 లక్షల ఎకరాలు సాగు కావడానికి అవకాశం ఉన్నదని" రెండు జిల్లాలవారు కలిసి ప్రభుత్వానికి మనవి చేశారు. ఆనాడు సంజీవరెడ్డిగారు ఈ రెండు జిల్లాల M.L.A. ల సమావేశానికి వచ్చినపుడు ఈ విషయాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తామని చెప్పారు. దాని Control Board వారుకూడా ఆమోదించినట్లు వింటున్నాము. అందుకు సంజీవరెడ్డిగారిని అభినందించవలసినదే. ఇప్పుడు మనం గమనించవలసిన విషయం ఒకటి ఉన్నది ఎలమందా రెడ్డిగారికి కూడా నేను మనవి చేస్తున్నాను.

ఇప్పుడున్నటువంటి 11 వేల క్యూసెక్కుల నీరును 14, 15 వేలకు పెంచినా కూడా ఇంకా 4, 5 వేల క్యూసెక్కుల నీరు right bank canal కు ఇవ్వడానికి అవకాశం ఉంటే మా కేమి అభ్యంతరంలేదు. అసలు ఆ అవకాశం ఉన్నదో లేదో P. W. D. మంత్రిగారు తెలవిచ్చినట్లయితే దానిని మేమంతాకూడా ఆమోదించవచ్చు. మేము సర్కారుజిల్లాల వాళ్లముకదా అని గుంటూరు, కృష్ణా, గోదావరి, నెల్లూరు జిల్లాలవారే కాకుండా రాయలసీమవారికి కూడా ఇతోధికంగా ఇది ఉపయోగపడాలనే కోరుతున్నాము. అందుచేతనే సిద్దేశ్వరం ప్రాజెక్టు కట్టాలనే అభిప్రాయం మొదటనుంచి సంజీవరెడ్డిగారు వ్యక్తం చేస్తున్నాకూడా మే మెవ్వరము వ్యతిరేకులము కాము. ఈ reservoir దగ్గర ఏమాత్రం నీళ్ళు మిగిలినా రాయలసీమవారికి సరఫరా చేయవలసిన అవసరం ఉన్నది. సిద్దేశ్వరం ప్రాజెక్టుకు కావలసినటువంటి నీరుకూడా ఏదో కొంత ప్రతిపత్తిలో వారికి ఇవ్వడానికి సరిపోగా ఇంకా ఉంచే కుడికాలువకు ఇవ్వడానికి మాకు అభ్యంతరం ఉండదు. హైదరాబాద్ మనలో కలిసిపోతోంది గనుక హైదరాబాద్ వారు తీసుకుపోతున్నారని complaint చేయడానికి కూడా అవకాశం లేదు. అదికూడా మనలో ఒకభాగం క్రింద భాగించవలసినదే. కుడికాలువవల్ల అవతల జిల్లాలవారు ఎంత ఉపయోగం పొందుతున్నారో, కృష్ణా, గోదావరి జిల్లాలవారు కూడా అంత ఉపయోగం పొందాలనే మేమంతా అభిప్రాయ పడుతున్నాము. అందువల్ల ఈ రిజర్వాయరు దగ్గర ఏమాత్రం excess water ఉన్నా ఆ నీటిని left bank canal ద్వారా ఇవతలకు ఇవ్వడానికి ప్రయత్నం చేయాలని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ నాడు మా రెండు జిల్లాలకు పెద్ద ప్రాజెక్టులు వచ్చేటటువంటి సూచన లేమీ కనబడడం లేదు. 122 కోట్ల

రూపాయలు ఖర్చుపెట్టి నాగార్జునసాగర్ ప్రాజెక్టు కడుతున్నప్పుడు మళ్లీ ఆంధ్ర దేశంలో 20 సంవత్సరాల లోపల పెద్ద ప్రాజెక్టు వస్తుందనే విశ్వాసం మాకు లేదు. పైపెచ్చు ఇదివరకే మాకు రామపాదసాగర్ ప్రాజెక్టు వస్తుందని చెప్పారు. ఇప్పుడు ఆ ఆశకూడా కనబడలేదు. ఆంధ్రప్రభుత్వం సూచించే టటువంటి రామపాదసాగర్ ప్రాజెక్టుకు 25 కోట్ల రూపాయలు అవుతుందని, అదికూడా flood control scheme క్రింద కట్టాలని వారు అభిప్రాయ పడుతున్నప్పుడు అది irrigation scheme క్రింద మాకేమి ఉపయోగపడదు. దానివల్ల, పోలవరం తాలూకాదగ్గరో, ఎక్కడో 30 మైళ్ళ కాలువ వృధాగా పోగా $2\frac{1}{2}$ లక్షల ఎకరాలకంటె ఎక్కువ సాగయ్యే అవకాశంకూడా లేదు. కాబట్టి ఒకవేళ రామపాదసాగర్ ప్రాజెక్టు వచ్చినప్పటికి దానివల్ల కృష్ణాజిల్లాకు గాని, పశ్చిమ గోదావరి జిల్లాకుగాని ఉపయోగం లేదు. ఇతర ప్రాంతాలకంటె ఎప్పుడూ ఎక్కువ నష్టము బుడమేరువల్ల మా కృష్ణా, గోదావరి జిల్లాలకే కన్పిస్తోంది.

కాబట్టి ఇప్పుడు మేము ఎక్కువగా నష్టపడుతున్నాము. వచ్చే 20 ఏళ్ల లోపల మాకు ఏ పెద్ద ప్రాజెక్టు వచ్చే అవకాశం కూడ కన్పడడం లేదు. అందువల్ల ఈ నాగార్జునసాగర్ ప్రాజెక్టు యొక్క ఫలితాన్ని, దానికి సమీపంలో ఉన్న జిల్లాలన్నీ అనుభవించాలని మనమంతా అభిప్రాయ పడవలసియున్నది. అందు కోసం ఇప్పుడు ఈ right bank canal కు అంగీకరించబడిన discharg కంటె ఇంకా ఎక్కువ ఇవ్వాలని చెప్పేముందు, దీనివలన ఈ వెనుకబడినటువంటి ఈ రెండు జిల్లాలకుకూడ కొంచెము ఎక్కువ చేయడానికి అవకాశమున్నదేమోనని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేయవలసిన బాధ్యత కొంత ప్రతిపక్షము మీదకూడ ఉన్నదని నేను మనవిచేస్తున్నాను. అందుచేత ఈ విషయాన్ని ప్రభుత్వము మరల ఆలోచించవలెనని మనవిచేస్తున్నాను. మొట్టమొదట కుడికాలవకు 11 వేలు అంగీకరించబడినా, అసలు అదికూడ వస్తుందో లేదోనని అనుమానంకూడా ఉన్నది. దానికి ప్రత్యేక కారణాలుకూడ ఉన్నాయి. ఈమధ్యనే నాగార్జునసాగర్ బోర్డువారు 15 వేల క్యూసెక్కులకు పెంచుతున్నారని వారు చెప్పినప్పటికీ, అసలు 7 వేల వరకు తగ్గిస్తారేమోననే సందేహాలుకూడ ఉన్నాయి. కనుక దీనిని మేము ఎంతమాత్రము అంగీకరించడం లేదు. అందుచేత ఈ 11 వేలు గాని, 15 వేలు గాని, బోర్డు తీర్మానంచేసిన ప్రకారం, తప్పకుండా తీసుకురావడానికి ప్రయత్నంచేసి, తరువాత సిద్ధేశ్వరానికి నీరు తీసుకోడానికి అవకాశమున్నప్పుడు ఎంతవరకు తీసుకోడానికి అవకాశమున్నదో అదికూడ తీసికొన్నప్పుడు మీరు కుడి

కాలువకు ఇచ్చినా మాకేమి అభ్యంతరం లేదు. అందువల్ల ప్రభుత్వము దీనిని ప్రత్యేకంగా దృష్టిలో పెట్టుకొని, మాకు ప్రాజెక్టులు లేవు, మేము ప్రతి సంవత్సరముకూడా వరదలవల్ల దెబ్బతింటున్నటువంటి వాళ్లము, త్వరలో మాకు ప్రాజెక్టు వచ్చే అవకాశంకూడ లేదు కాబట్టి ముందు మా అవసరాలేవో (క్రిష్ణా, గోదావరి జిల్లాల అవసరాలను) తీర్చి, తరువాతనే ఈ right bank canal ను extension చేసే విషయంగాని, అధిక నీరు ఇచ్చే విషయంగాని ఆలోచించవలసి యుంటుందని మనవిచేస్తూ వారి తీర్మానాన్ని నేను అంగీకరించలేనందుకు విచారాన్ని ప్రకటిస్తూ శెలవు తీసుకొంటున్నాను.

SRI S. KASI REDDI:—అధ్యక్షా, నాగార్జునసాగర్ ప్రాజెక్టు మన ఆంధ్రదేశపు రూపురేఖల దిద్దేటటువంటి ప్రాజెక్టు. భాక్రా నంగల్ తరువాత నాగార్జునసాగర్ ప్రాజెక్టు చాలా ప్రసిద్ధమైనది. దీనిని మొదట ఖోస్లాకమిటీ వారు వెనుకబడినటువంటి ప్రాంతాలను అభివృద్ధిచేయడానికి గాను recommend చేశారు. దీనికి 122 కోట్లు అవుతుందని అంచనాలు వేశారు. ఇది మన ఆంధ్రదేశపు ఆర్థిక దృష్ట్యా కష్టతరమైనదే అయినా, స్వాతంత్ర్యము పొందిన తరువాత ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి కావడానికి ఇది చాలా అవసరము, దీనిని తప్పకుండా ప్రభుత్వము చేసి తీరాలనేటటువంటి ఉద్దేశంతోనే ఖోస్లా కమిటీ దీనిని recommend చేసింది. అందుకు ప్రజలంతా ఎంతో సంతోషించారు. మన ఆంధ్రదేశంలో అన్ని పార్టీలవారు కలిసి దానిని కోరుకున్నందువల్లనే దానిని మన ప్రభుత్వము, కేంద్ర ప్రభుత్వము కూడ అంగీకరించింది. కాని ఖోస్లా కమిటీవారు ఈ కుడికాలవ విషయంలో ఇది మెట్టప్రాంతాలలో అంటే గుంటూరు, కర్నూలు జిల్లాలో మార్కాపూరు తాలూకా, నెల్లూరు జిల్లాలో ఉన్న మెట్టప్రాంతాలు, ఒరంగల్లు, నల్లగొండ జిల్లాలలోను, ఎక్కువ ప్రాంతాలకు ఎక్కువమందికి ఉపయోగ పడేటట్లుగా ఈ కాలవను తీయాలని, అందువల్ల dam యొక్క ఎత్తు 590 అడుగులకు పైగా ఉండాలని నిర్ణయించడం జరిగింది. ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వము అంగీకరించేముందు కొలతలు వేసే సందర్భంలో కూడ కొన్ని అనుమానాలు వచ్చాయి. అప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నందువలన అక్కడ కొన్ని అన్యాయాలు జరుగుతున్నాయి అనే అభిప్రాయం ఆంధ్ర ప్రజలకు ఉండినది. దీనికి అనుకూలంగానే అప్పుడు కొలతలలోకూడ అన్యాయం జరిగింది. చాలా తక్కువ level లో కొలతలు వేయడం జరిగింది. కనుక ఇదేదో అన్యాయం జరుగుతూ ఉన్నదని ఆంధ్ర ప్రజలు ఆందోళన చేయడం జరిగింది. అప్పుడు ప్రభుత్వము వీలైనంత high level లో ఇది రావడానికిని, ఎక్కువమంది ప్రజలకు,

ఎక్కువ మెట్టప్రాంతాలకు ఇది ఉపయోగపడేటట్లు చేస్తామని వాగ్దా: చేయడం జరిగింది. కాని ప్రభుత్వము recommend చేస్తూ ఉన్నటువంటి మాట వాస్తవమే అయినప్పటికికూడా ప్రజలలోమాత్రం ఈనాటికి అనుమానాలు తీరని సమస్యగా ఇది తయారైంది. కాలువ ఎంతవైకి వస్తుందనేటటువంటి విషయంలోగాని లేక ప్రథమదశలో ఇది ఎంతవెడల్పు ఉంటుంది, దీని capacity ఎంతఉంటుంది అనే విషయంలోగాని ఈనాటికి అనుమానాలు తీరలేదు. పైగా dam యొక్క ఎత్తు ఎంత ఉంటుంది అనే దాంట్లో సక్రమమైన అభిప్రాయాలు ప్రజలలో ప్రభుత్వము కలిగించలేక పోయింది. అందువల్లనే ఈ తీర్మానం తీసుకు రావలసిన అవసరం వచ్చింది. ఈ సందర్భంలో ప్రభుత్వము ముఖ్యంగా ఒక విషయాన్ని గుర్తించవలసిన అవసరం ఉన్నది. గుంటూరు, నెల్లూరు జిల్లాలలోని మెట్ట ప్రాంతాలలోని ప్రజలు ఇటు రాయలసీమ ప్రజలకన్నా ఎక్కువ కష్టాలు అనుభవిస్తున్నారంటే ఆశ్చర్యపడవలసిన అవసరం లేదు. ఎందువల్లనంటే, ఇక్కడ కొన్ని ప్రాంతాలలోనైనా భూమికి కొంతవరకు విలువ ఉన్నది. ఆ ప్రాంతాలలో భూమికి విలువకూడాలేదు. అక్కడ ఒక్కొక్క ఎకరా, 15 రూపాయలు, 20 రూపాయలు, 50 రూపాయలు విలువగలిగినటువంటివి వేలకొలది ఎకరాలు ఉన్నాయి. అటువంటివి ప్రతి గ్రామంలోకూడ ఉంటాయి. యాభై ఎకరాలు ఉండేటటువంటి ఆసామికూడ, 5, 6 పుట్లు కన్నా ఎక్కువ పండించడం కష్టము. అది కూడ బావుల క్రింద నీరు ఉన్నప్పుడే సాధ్యమవుతుంది. ఈ విధముగా బావుల క్రింద వ్యవసాయంచేసి కష్టపడినాకూడా, దానివలన 5, 6, 10 పుట్లు వచ్చినప్పటికి, ఖర్చులు పోను మిగిలించుకొని నటువంటి రైతాంగం ఎక్కడా లేదు. అక్కడ పెద్ద భూస్వాములు అనేవారు తాలూకా మొత్తం మీద ఏ 20, 30 మంది కంటె ఎక్కువ లేరు. భూములు ఉన్నాకూడ ఉపయోగపడేటటువంటివి కావు. పంటలు సక్రమంగా పండేవి కావు. ఎందువల్లనంటె అక్కడ కేవలం వర్షాలమీదనే ఆధారపడవలసి యున్నది. ఈనాడు ఒకవైపు వివరీత వర్షాలవల్ల వరదలు వచ్చి ప్రజలు దెబ్బ తింటున్నారంటె, మా ప్రాంతాలలో, నిన్నటివరకు వచ్చిన వార్తలమట్టి చూస్తే, సరియైనటువంటి వర్షాలు లేక పైరులు వెయ్యలేదు అని కూడ తెలుస్తున్నది. అక్కడ ఉన్నటువంటి ప్రజానీకము 1952 లో వచ్చిన కరువుకు తట్టుకొని ఈనాటివరకుకూడా అక్కడనే నివాసము ఏర్పరుచుకొని ఉన్నారంటే, అక్కడ నందికొండ ప్రాజెక్టు వస్తే అదేదైనా మాకు ముక్తి కలిగిస్తుందేమో అనేటటువంటి ఆశతోనే ఉన్నారు. కాని ఇప్పుడు వస్తున్న అనధికార వార్తలమట్టి గాని, నిన్న మంత్రిగారు చెప్పినటువంటి విషయాన్ని బట్టిగాని చూచినట్లయితె ఈ కాలవ

Sri S. Kasi Reddi] [22nd August 1956

మూసినదివరకే, 140 మైళ్లవరకే, ఉంటుందని, దాని capacity 11 వేల 5 వందల క్యూసెక్కులే ఉంటుందని తెలుస్తుండడంవల్ల, ఇది ప్రజలకు చాలా నిరాశాజనకంగా ఉన్నది. ఈ పరిస్థితులను బట్టి చూసినట్లయితే, ఇక దీని రెండవ దశ ఎప్పుడు మొదలు పెట్టబడుతుంది, అసలు ఈ కాలవ ఎంత వెడల్పు ఉంటుంది, ఎంతపైకి ఎస్తుంది అనేది చాలా ఆందోళనకరంగా ఉన్నది. ఎందువల్లనంటే, అక్కడ ప్రజలకు శాశ్వతంగా ప్రభుత్వము ఏదైనా నీటిపారుదల సౌకర్యాలు చేయడానికి అవకాశం లేదు. అక్కడ ప్రత్యేకంగా నదులు గాని మరేవిగాని లేవు. అందువల్ల అనేక దశాబ్దాలుగా వాళ్లు ఈ కష్టాలలో ఉండవలసిన పరిస్థితులున్నాయి. అక్కడ ఉన్న ప్రజలకుకూడ ఈనాడు ప్రభుత్వము అనేక పన్నులు వేస్తున్నారు. వారు అవన్నీ భరించలేకుండా ఉన్నారు. ఈనాడు అక్కడ ఏగ్రామానికి వెళ్లి చూచినప్పటికినీ అసలు ఈ నందికొండ వస్తుందా, రాదా, వస్తే ఎంతవరకు ఉపయోగపడుతుంది అనేటటువంటి ప్రశ్నలే అక్కడ ప్రజలందరు వేస్తున్నారు.

అందువల్ల ప్రభుత్వం యీవిషయము చాలా జాగ్రత్తగాను, సానుభూతితోను పరిశీలించవలసిన అవసరమున్నది. రాజేశ్వరరావుగారు మాట్లాడుతూ దీనికి 11,500 క్యూసెక్కుల capacity ఉండాలని యిదివరకు నిర్ణయము జరిగింది, కాని 15,000 క్యూసెక్కులకు దీన్ని ఒప్పుకోవాలని ఒప్పుకోవడం మంచిదని చెప్పారు. ఒప్పుకోవడం మంచిదే కాని దానికి అవకాశము లేదని మంత్రిగారు చెబుతున్నారు గాని, అవకాశ మున్నదనే నా అభిప్రాయము. ఖోస్లా కమిటీవారు కూడ ఆ రోజున ఉన్న పరిస్థితులను బట్టి అవకాశము ఉన్నదని చెప్పడం జరిగింది. ఈ విధముగా యీ వ్యవహారము నడుస్తూండబట్టి capacity fix చేసే విషయములో చాలామంది శాసనసభ్యులకు అనేక అనుమానాలు కలుగుతున్నవి. రాయలసీమ చాలా వెనుకబడిన ప్రాంతము. కాబట్టి ఆ ప్రాంతానికి నీరు పారుదల కావటానికి సిద్ధేశ్వరము ప్రాజెక్టు అవసరమని అంటున్నాను. అది సాధ్యపడని యెడల కృష్ణా, గోదావరి నదీజలాలు నందికొండ ద్వారా రాయలసీమ ప్రాంతాలకు నీరు పారుదల చేయించవలసిన అవసరము ఉన్నది. ఈ ప్రాంతాలకంతటికినీ నీరు పారుదల అవసరము కాబట్టి, యీ కాలవకు capacity పెద్దదిగానే ఉండాలని అంటున్నాను. ఖోస్లా కమిటీవారి రిపోర్టునుబట్టి గాని, ఇంజనీర్ల సలహాలను బట్టి గాని యీ కాలవ capacity తగ్గించాలన్నట్లు ఎక్కడా కనబడడంలేదు. Capacity ఎక్కువచేస్తే, నీటి పారుదలకు నీరు చాలదు అనే అభిప్రాయము కలిగేటట్లయితే, పైవాటికైనా గోదావరి నదీజలాలను కృష్ణలోకి, కృష్ణలోనిది పెన్నలోనికి పారుదల చేయించే ఏర్పాటు చేసుకోవాలని మనము అనుకుంటున్నాము కాబట్టి, యీ

కాలువ capacity యిప్పుడే పెద్దదిగానే ఏర్పాటు చేసుకోవడము అవసరము కాబట్టి 15 వేల క్యూసెక్కుల capacity కు పెంచే ఏర్పాటు తప్పక చేయించాలని అంటున్నాను. ఉత్తరోత్తరా, capacity పెంచుకోవాలంటే, సాధ్యపడదు కాబట్టి, దీనిని యిప్పుడే నిర్ణయించాలని నా అభిప్రాయము. ప్రభుత్వము యీ విషయములో ఎంతవరకు అవకాశాలు ఉంటాయో అంతవరకు ప్రయత్నించాలని అంటున్నాను. ఈ కాలవ త్రవ్వటానికి అప్పుడే tenders కూడ call for చేశారని తెలుస్తున్నది. కుడికాలవ విషయములో ఒకేసారి నిర్ణయము చేయకపోతే ప్రమాదము ఉన్నది. తుంగభద్ర ఎగువకాలవ విషయములో ఆలస్యముచేసినందువల్లనే, అది బప్పించటానికి చాలా సంవత్సరాలు పట్టింది. ఆ కారణమువల్ల యీ కాలువ విషయములో కూడా అదే విధముగా జరుగుతుందనే అనుమానాలు కలుగుతున్నవి. ఇది మూసివరకు 140 మైళ్ళ దూరము ఉన్నది. దీనినిప్రథమదశలోనే 11,500 క్యూసెక్కులో, లేకపోతే 15 వేల క్యూసెక్కులో త్రవ్వి, తరువాత capacity పెచ్చు కావలసి వచ్చినప్పుడు దానికి maximum capacity అంటే ఏ 21 వేల క్యూసెక్కుల కెపాసిటీకో పెంచటానికి మరొకసారి యీ కాలువను త్రవ్వటానికి వీలు ఉంటుందా అనే విషయము ఆలోచించాలి. అట్లా చేయవలిస్తే, యీ కాలువను రెండు పర్యాయములు త్రవ్వవలసి వస్తుందనేది గుర్తించాలి. కాబట్టి సభ్యులలోగాని, ప్రజలలోగాని ఏర్పడ్డ అనుమానాలన్నీ పోగొట్టి, యీ కాలవ capacity ని కనీసము 25 వేల క్యూసెక్కులకైనా పెంచటానికి ప్రభుత్వంకృషి చేయవలసి ఉంటుంది. ఇప్పటిదాకా నందికొండ ప్రాజెక్టు విషయములో నిర్మాణ కార్యక్రమాలు చురుకుగా జరగడము లేదన్న వార్తలు వస్తూన్నవి. అక్కడ పనిచేసే కార్మికులకు తగినట్లుగా గృహవసతులు, వగైరాలు లేకపోవడమువల్ల, వాళ్లకు యిబ్బందిగా ఉన్నందువల్లనే అక్కడ పనులు చురుకుగా జరగడములేదని అనుకోవలసి వస్తున్నది. ఇది చాలామంది అనుకునేటటువంటి విషయమే. ప్రాజెక్టు కార్యక్రమాలు చురుకుగా జరగవలెను అనే విషయములో ఒక ఉదాహరణ చెప్పవలచాను. చైనా దేశములో మనకు యిక్కడ ఉన్న నందికొండ అంత పెద్ద ప్రాజెక్టును, నలభై లక్షల ఎకరాల సాగుకు నీటిపారుదల ఉండే పెద్ద ప్రాజెక్టును వాళ్లు 80 దినములలో తయారు చేసుకున్నారట. అలాంటిది యిక్కడ సంవత్సరాలకొద్దీ జరుగుతున్నది. అదే మాదిరిగా మనము కూడ అంత త్వరలో మన నందికొండ ప్రాజెక్టును నిర్మించుకుంటే సంతోషించదగ్గ విషయమే. ఈ విషయము మన ఇంజనీర్లలో ఒకరు K. L. Rao గారు అక్కడికి వెళ్లి స్వయముగా చూచివచ్చి చెప్పిన సంగతి అందరికీ తెలిసిన విషయమే.

వాళ్ళు అంతత్వరగా ఎట్లుచేయగలిగారంటే, అక్కడ పనిచేసే కార్మికులకు కావలసిన సౌకర్యాలన్ని చేయడమువల్లనే, వాళ్ళు ఎంతో ఉత్సాహముతో పనులు చేయ గలిగారని తెలుస్తున్నది. అదేవిధముగా మనముకూడ నందికొండ ప్రాజెక్టు నిర్మాణ సందర్భములో కార్మికులందరికి తగిన సదుపాయాలు, సౌకర్యాలు చేస్తే, మనకు యీ నందికొండ కూడ త్వరలో కట్టుకోటానికి వీలుఅవుతుంది. అయితే, ఆ సౌక ర్యాలు ఎందుకు, యీ సౌకర్యాలు ఎందుకు, అని అనకుండా, కార్మికులకు తగిన సౌకర్యాలు అయినా చేయవలెనని అంటాను. ఈ విషయాలన్నీ ప్రభుత్వమే నిర్ణ యించుకోవలసి ఉంటుంది. కాబట్టి యిటువంటి ప్రధానమైనటువంటి ప్రాజెక్టు ప్రజల సహకారముతో చేసినప్పుడె, యిది జయప్రదమవుతుంది. అందువల్ల అన్ని పక్షములవారు కూడ కలిసి ప్రజల సహకారముతో యీ కాలువను maximum capacity తో తవ్వుకోటానికి ప్రయత్నించవలసి యున్నది. ప్రభుత్వము యీకాలవ విషయములో ప్రజలలోనూ, యిక్కడ శాసన సభ్యులలోనూ కలిగిన అనుమానా లన్నీ తొలగించడానికి కృషి చేయాలి. మంత్రిగారు యీ విషయములో సమా ధానము చెప్పాలని కోరుతూ విరమిస్తున్నాను.

SRI D. V. RAMANA REDDI :— అధ్యక్షా! ప్రభుత్వం బ్రహ్మాండమైన నందికొండ ప్రాజెక్టును సాధించగలిగింది. దానిని యిప్పుడు మనము నిర్మించుకుంటు న్నాము. ఈ ప్రాజెక్టు నిర్మాణము జయప్రదముగా నిర్వహించటానికి Irrigation Minister గారు కృషిచేస్తారని ఆశిస్తున్నాము. మొట్టమొదట్లో Irrigation మంత్రి గారు రాయలసీమ ప్రజల యొక్క బాగోగులకొరకు, ప్రయోజనాల కొరకు కోస్తా జిల్లాల ప్రజల యొక్క బాగోగులు ఆలోచించకుండా ప్రాజెక్టు కొరకు ప్రయత్నిస్తున్నట్లుగా అనుమానము పడడము జరిగింది కాని, వారు చేసిన పనులను బట్టి, వారు తీసుకునే చర్యలనుబట్టి, ఆ అభిప్రాయము తప్పు అని తేలింది. వారు ఏప్రాంతపు ప్రజనైనా సమానముగానే చూస్తారని తెలుస్తున్నది. అంతేకాని వారిమీద అనుమానము పడవలసిన అవసరము ఏమీలేదని గట్టి నమ్మకముతో చెప్ప గలను. ఈ ప్రాజెక్టును సాధించడములోఎన్నో ఆటంకాలు, అభేద్యమైన చిక్కులు ఏర్పడ్డవి. ఆ ఆటంకాలు అన్నీ ఎదుర్కొగలిగి, చివరికి ఈ ప్రాజెక్టును సాధించ గలి గారు. ఈ ప్రాజెక్టు సాధించడములో వారియొక్క గొప్పతనము బైటపడింది. వారు చేస్తున్న కృషినిబట్టి మనకు యీ నందికొండ ప్రాజెక్టు నాలుగు అయిదు సంవత్సరాలలోనే ఉపయోగ పడేటట్లుగానే కనబడుతున్నది. అందులో ఖోస్లా కమిటీ రిపోర్టు ప్రకారము హైలెవెల్ కాలవను తీసుకోకపోతే యిప్పుడు ఉండే

కొలతలనుబట్టి చూస్తే, యిప్పుడు చేయబోయేదాన్నిబట్టి చూస్తే, కొన్ని ప్రాంతాల వారికి ఉపయోగపడేటట్లుగాను కొన్నిప్రాంతాలకు ఉపయోగము లేకుండాను కనబడుతున్నది. మరొకప్పుడు మనకు అవకాశము ఉండదుకాబట్టి, యీ కాలవను ఎంతవరకు maximum capacity తో నిర్మించుకోగలమో, మన చేఫ్ యింజనీరు సలహాతో, అంతవరకూ నిర్మించుకోవటానికి ప్రయత్నించవలసిన అవసరం ఉన్నది. దీనికి ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటారని ఆశిస్తున్నాను. ఇప్పటికే యీ కాలవ పరిమాణము తగ్గించినట్లుగానూ, 27 వేల క్యూసెక్కులకు బదులు 7 వేల చిల్లర క్యూసెక్కులకు తగ్గించినట్లుగా చెబుతున్నారనిన్నీ, పిలుగా ఉంచే కాలువను యింకొకసారి త్రవ్వించుకోవచ్చని చెబుతున్నారని తెలుస్తున్నది. ఈ విధంగాచేయడం న్యాయముకాదు. పైగా కుడికాలవ మామూలుగా గుంటూరు, నెల్లూరు జిల్లాలోనే ఎక్కువగా పారుదల అవుతుంది. ఏదో సామెత చెప్పినట్లు, అన్నము లేనివాడికి అన్నము దొరికితే సంతోషమేగాని, రేపు అనేది అంటే, సంతోషముండదు. ఆ విధముగానే యీ కాలువ వస్తుంది, మన కష్టాలు తీరుతాయి అని ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నప్పుడు, యీ కాలవయొక్క ప్రయోజనము ఉండకపోతే, నిరుత్సాహము చెందుతారు. అందువల్ల యీనాడు శాంక్షను అయిన స్కీము, foundations తో సహా రెడీగా పనులు జరుగుతూంటే, కాలువ ఎప్పుడు వస్తుందా అని దినములు లెక్క పెట్టుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితులలో యిప్పుడు తీసుకున్న లెక్కల ప్రకారము కాలవ రాకుండా ప్రజలకు ఆశాభంగము కలిగితే, అది ప్రయోజనములేదు. కాలవరాకపోతే lift irrigation ద్వారానైనా ఆ ప్రాంతపు ప్రజలకు సదుపాయము చేస్తే బాగా ఉండునని ప్రజలు చింతపడుతున్నారు.

మిత్రుడు రాజేశ్వరరావుగారు కృష్ణా, గుంటూరు జిల్లాలలోని ప్రాంతాలను నెల్లూరు జిల్లాలోని వెనుకబడిన ప్రాంతాలతో పోల్చి కృష్ణా, గుంటూరు జిల్లాలకు ఇచ్చిన కోటా ప్రకారం ఇచ్చి మిగతా నీటిని నెల్లూరు జిల్లాకుగాని, ఇతర జిల్లాకుగాని ఇవ్వాలని సూచన చేయడం జరిగింది. కృష్ణాజిల్లాలోని ప్రాంతాల యోగ్యత, దర్శి, పొదిలి మొదలైన తాలూకాల యోగ్యత మంత్రిగారికి తెలిసియున్నవే. న్యాయంగా ఎవరికి రావలసిన పద్ధతిప్రకారం వారికి ఇవ్వవలసిందే. 11 జిల్లాలోను ఏ తాలూకా ఏస్థితిలో ఉన్నదో మంత్రిగారికి తెలుసును, అన్నివిషయాలు ఆలోచించి వారు న్యాయం చేస్తారని నమ్ముతున్నాను. ఒకే stretch లో ఈ ప్రాజెక్టును పూర్తిచేయడానికి sanction గవర్నమెంటువల్ల తీసికోనట్లయితే తుంగభద్ర ప్రాజెక్టు విషయంలో వచ్చిన చిక్కులు తిరిగి రావచ్చును. తుంగభద్ర ప్రాజెక్టు కొద్దికాలంలో పూర్తి అవుతుందని అనుకున్నాము. కాని 17, 18

సంవత్సరాలవరకు పూర్తి చేయలేకపోయాము. కేంద్రప్రభుత్వంవారు డబ్బులేదని 3, 4 సంవత్సరాలు పని ఆపుచేశారు. కొంతపని చేసినతరువాత, ఒకసారి పని ఆగినచో అంతే తిరిగి ప్రారంభం అవుతుందా లేదా అనేది సందేహం. కాబట్టి ప్రభుత్వంవారు ఎక్కువగా కృషిచేసి ఒకేపాఫా ఈ ప్రాజెక్టును పూర్తిచేయడానికి ప్రభుత్వంవారు ఎక్కువగా శ్రద్ధతీసుకుంటారని ఆశిస్తున్నాను. నాగార్జునసాగరం వల్ల ఏ చెరువులు లేకుండా ఎకరం 5 రూపాయలు 10 రూపాయలు ఖరీదు కూడా లేని మెట్ట ప్రాంతాలకు మేలు కలిగేట్లా శ్రద్ధ తీసుకుంటారని నమ్ముతున్నాను. మిత్రుడు యల్లమందా రెడ్డిగారు చెప్పిన అన్నివిషయాలను ఒప్పుకోక తప్పదు. ఇందులో లేశమయినా అతిశయోక్తి లేదు. దానిని సమర్థిస్తున్నాను.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:— అధ్యక్షా! ఈ కుడి కాలువ పేరు చెప్పగానే మొదట అజ్ఞాతంలో ఉన్న ఒక మిత్రునికి అభినందనాలు సమర్పించుకోక తప్పదు. నందికొండ ఎట్లాఉంటుందో చూడడానికి 1-2-52 నాడు నేను, విశ్వేశ్వరయ్యగారి మేనల్లుడు నరసింహయ్యగారు, మోటూరి సత్యనారాయణగారు, ముక్త్యాల రాజాగారు వెళ్ళాము. ఇపుడు డాము వేసేచోటుకు మేము వెళ్లినపుడు మాకు స్థలం అర్థం కాలేదు, ప్రభుత్వానికి కూడా అప్పటికి ఒక నిర్ణయం లేదు. ప్రజలు ఆందోళనచేసిన తరువాత గూడ ప్రభుత్వం నిర్ణయానికి రాలేదు. నిరాశ పడ్డాము అయ్యేదికాదని. అక్కడ ఈ కాలువ త్రవ్వేట్లయితే ఈ కాలువకు దాదాపు 20 కోట్లు రూపాయిలు అయేట్లా ఉన్నది, లాభం లేదని తిరిగి వచ్చేస్తున్నాము. అక్కడ ఒక చిన్న కయ్య ఉన్నది. ఇప్పుడు ఇండ్లు కట్టేచోట ఉండే కయ్య అది. అక్కడ మేము నిలబడి ఉండగా గొడ్లతోలే కుర్రవాడు ఒకడు కనిపించినాడు. అతనికి 8, 10 సంవత్సరాలుఉంటాయి. వాడు ఏదో తన ఆనందంలో తాను మునిగిఉన్నాడు. ఇటువంటి కయ్య ఉన్నదా అని అడిగితే— నీముఖం; ఇక్కడ ఏమి ఉన్నది, అక్కడకుపోయి చూడు అన్నాడు. అక్కడకుపోయి చూచినాము. అక్కడనే 410 sea level లో వచ్చే కాలువ అక్కడిదే, మహోన్నతమైన ఆశయాలతో మనం కృషిచేస్తున్నపుడు ఏమీ తెలియనివాళ్లు చేసే సహాయాన్ని మరిచిపోతే కృతఘ్నత తెలిపినవారము కామనే ఉద్దేశంతో ఆ గొడ్ల కుర్రవానికి వాకృతజ్ఞత తెలుపుతున్నాను. ఖోస్లా కమిటీవారు ఈ కాలువను 24,500 క్యూసెక్కుల capacity తో నిర్మించాలని సలహా ఇచ్చారు. వారు contour levels తీసికున్నారే కాని యదార్థమైన కొండలు, గుహలు అక్కడ ఉండే soil పరీక్ష చేయలేదు. తరువాత వచ్చినవారు ఆలోచించినారు. స్థానములలో బలహీనతలువున్నాయి. అవే ఇంజనీర్లలో కూడా ఉన్నాయి.

ఒకచోట బలహీనుడు ఒకచోట బలవంతుడు ఉన్నాడు. ఇర్రిగేషనలిస్టు చేసిన నుల్లో కొన్ని lines పొరపాటు పడ్డాయి. అధికార పూర్వకంగా నాకు వినేదిమాత్రం చెబుతున్నాను. High level ఉండడానికి ప్రయత్నం చేస్తున్నారు. పీలయితే దర్శి, పొదిలి - ఇటువంటి areas కు కూడ అందుబాటు చేయడానికి ఇంజనీర్లు సంప్రదింపులు జరుపుతున్నారని, ఆవిధంగా జరిగితే ఆనందంగా ఉంటుందని అనుకుంటున్నాను. ఆ విధంగా చేయాలని కోరుతున్నాను. మా wish చెప్పడం అవసరంకనుక చెబుతున్నాను. దర్శి, పొదిలి తాలూకాలలో కొంత భాగానికి వస్తుందనే నమ్మకం, ఆశ నాకు ఉన్నది. తరువాత వచ్చిన పరిణామాలు రెండు రాష్ట్రాలకు సంబంధించినవి. ఒక జాయింటు కమిటీ ఏర్పడింది. జాయింటు కమిటీ రిపోర్టులో 21,000 క్యూసెక్కులు capacity ఉంటే బాగుంటుంది అనుకున్నారు. Levels లో తేడాలు వచ్చాయి. తరువాత కేంద్ర ప్రభుత్వం 11 వేల క్యూసెక్కులు సరిపోతుందన్నారని, 7500 క్యూసెక్కుల capacity మాత్రమే ఉంటుందని రకరకాల వదంతులు వ్యాపిస్తున్నాయి. వీటినే ఆధారం చేసుకోవాలా అంటే ఆధారం చేసుకోడానికి వీలులేదనిపిస్తుంది. ఆధారపడకుండా ఉండాలా అంటే అదీ కాదనిపిస్తుంది. High level అయిపోయినతరువాత తీసుకునేది లేకుండా పోతుందేమో అని భయంగా ఉంది. 24,500 క్యూసెక్కుల capacity కి ప్రాతిపదికగా ఈ వేళ వేస్తేనే బాగుంటుంది. ఉత్తర కాలువకు ఎక్కువ capacity ఇవ్వాలని, 15 వేల క్యూసెక్కుల నీళ్లు ఇవ్వాలని కృష్ణా, ఉభయ గోదావరి జిల్లా మిత్రులు కోరారు. దీనిని కంట్రోలు బోర్డు అంగీకరించి గవర్నమెంటుకు సలహా ఇచ్చిందని తెలుస్తున్నది దక్షిణ ప్రాంతంలోఉన్న పొదిలి, కనిగిరి ప్రాంతాలకు నీళ్లురావడానికి దీటుగా పనిచేయాలని కోరుతున్నాను. దీటులేదని నేను అనను కాని మా కోరిక కూడా చెబుతున్నాను, కున్వార్ సేన్ కమిటీ రిపోర్టులో ఒక సూచన ఉన్నది. పులిచింతల డాము నిర్మిస్తారా? నాకు కూడా అనుమానం ఉన్నది. ఇన్ని డాములు ఒక ప్రక్కన నిర్మిస్తూ పులిచింతల కూడా తీసుకుంటారా అంటే తీసుకోరనే నానమ్మకం. తీసుకోవాలని చెప్పడానికే నాకు ధైర్యం లేదు. కట్టేవాటికి కావలసిన డబ్బును అప్పుతెచ్చుకుంటున్నాము. ఖర్చు పెట్టే డబ్బుపై వడ్డీకి సరిపోయే ఆదాయమయినా వస్తుందా రాదా అనే భయంలో ఉన్నాము. పులిచింతల area కు కూడా ఇందులో కలిసేట్లా ప్రయత్నం చేస్తూ పులిచింతల వస్తే రెండింటిని సమన్వయం చేసే ఆలోచన ఒకటి ఉన్నదని వాకు తెలిసింది. ఇది అసాధ్యమేమీ కాదు. పులిచింతల high level కాలువ వేస్తారు. ఆ కాలువ ఈ కాలువకు అందించేట్లా చేస్తారు. Levels లో తేడాలేదు,

410 నుంచి 125 వరకు వస్తుంది. 125 నుంచి వస్తుంది అనుకున్నా తేడాలేదు. 125 నీరు 410 నుంచి వచ్చినదానిలో కలవడంలో కష్టంలేదు. అయితే high level channel పైనుంచి రావలసివస్తుంది. ఈ తీర్మానాన్ని బలపరచినందువల్ల commitment అవుతుందనే భయం ఉండవచ్చును. కాని ఉద్దేశంలో వ్యతిరేకత ఉండదని అనుకుంటున్నాను. రెండుదశలా, ఒకదశయా అనే సమస్య ఉన్నది. ఇతర రాష్ట్రాలలో ప్రాజెక్టులు నిర్మించినపుడు దశలలేకుండా నిర్ణయించారు. మనకు వచ్చేసరికి ఇవన్ని వచ్చినాయి. ఇంజనీరింగు విషయాలలో దక్షిణాది ఇంజనీరులు ఉన్నత విజ్ఞానం కలవారని గర్వంగా చెప్పుకోవచ్చును. స్వంత ఆలోచనలతో అందమైన తుంగభద్ర, మెట్టూరువంటి masonry dams నిర్మించారు. ప్రవీణులైన దక్షిణాది ఇంజనీర్లను త్రోసిపారవేసి concrete dam నిర్మించాలనే ప్రయత్నం జరుగుతున్నట్లున్నది. ఈ డాము నిర్మాణం రెండు రకాలుగా ఉపయోగపడాలి. ఒకవైపు వ్యవసాయానికి ఉపయోగించడమేకాక, మరొకవైపు నిరుద్యోగాన్ని తగ్గించి, ఒకదానికి మరొకదానికి ముప్పేటలువేసి నడపవలసి యున్నది. Concrete dam నిర్మిస్తే డాము నిర్మాణం అవుతుంది కాని నిరుద్యోగం నివారణకాదు. Masonry dam నిర్మాణం చేయడానికి పూర్తి ప్రయత్నం చేయాలని దీనివల్ల సిమెంటుకు పెట్టేడబ్బు మిగులుతుందని, ప్లానులో డబ్బు తక్కువయితే కేంద్ర ప్రభుత్వాన్ని అడుగవలసిన అప్పు ఇచ్చిన మొత్తంలోనే సర్దుకోడానికి వీలుంటుందని చెబుతున్నాను. కనుపూరు కాలువ విషయంలో కోస్లా కమిటీ చెప్పిన అభిప్రాయం ఉన్నది. దానికి కొన్ని మార్పులు వచ్చినాయి. 6 వేల క్యూసెక్కుల నీళ్లు కడప-కర్నూలు కాలువలో నుంచి తీసుకువచ్చి 8 వేల క్యూసెక్కుల నీరు వాడుకుని 8 వేలు వదిలితే కావలి, కనుపూరుకు immediate గా నీరు ఇవ్వవచ్చును. తరువాత రెండవ దశలో నీరు ఇవ్వవచ్చునని వ్రాశారు. కడప-కర్నూలు కాలువకు lining వేస్తున్నారు. తరువాత మనం చేయగలిగింది లేదు. ఆ controversy లోనికి మనం అడుగు పెట్టదలచలేదు. కావలి-కనుపూరు కాలువకు నీరు ఎక్కువ ఇవ్వడానికి ప్రయత్నం ఎటునుంచి చేయాలో ఆలోచించి, first phase లో తీసుకురావడానికి ప్రయత్నం జరుగుతోందని పత్రికల్లో పడింది. మంత్రులు అంటూంటారు పత్రికలలో పడేదానిని నమ్మవద్దని. అన్నింటిని నమ్మడంలేదు, పూర్తిగా నమ్ముకుండా ఉండడంలేదు.

కనుపూరు కాలువను ఒకటిగా తీసుకోవలెను. కున్వారుసేను కమిటీ చెప్పినట్లు మొదటిదశలో గుండ్లకమ్మవరకూ తీసుకు వెళ్లాలనిఅన్నారు. Joint Conference

లో మన రాష్ట్రప్రభుత్వంవారు మాత్రం మూసీనది వరకు తీసుకుందాం అని అన్నారు. ప్రజా అభిప్రాయం ప్రభుత్వం అంగీకరించవచ్చును. ఒకే దశలో ప్రారంభిస్తే బాగా జరుగుతుంది.

కాని దానిలో ప్రజల బాధ్యత కూడాఉన్నది. మీ బాధ్యతా ఉన్నది. ప్రాజెక్టుల నిర్మాణం బాధ్యత ప్రభుత్వంమీద వేసి ఊరుకొనడం న్యాయంకాదు. ఈ రోజున ప్లానింగు ప్రజల సహకారముతో ప్రజల పూర్తిబాధ్యతతో నడుపవలసిన అవసరం ఉన్నది. సిద్ధాంతాలలో తేడాఉంటే high level లో పోరాడుకుందాము. ప్రజలచేత పని చేయించినపుడు, జనాభాను సమీకరించినపుడు, మనముకూడ పలుగు, పార, తట్ట తీసుకుపోయి పని చేసినపుడు ఈ ప్రాజెక్టు 7 సంవత్సరాలలో పూర్తి అవుతుంది. అంతేకాని రెండు సంవత్సరాలవరకు slow down చేసి ఇంజనీర్లను, పనిముట్లను తయారుచేసికొని అమెరికానుంచి, ఇతర దేశాలనుండి ఇంజనీర్లను, technicians ను తీసుకువచ్చి, వారికి income-tax, free జీతములు ఇచ్చి పని చేయించవలెను అంటే ప్రాజక్టు నిర్మాణము పూర్తికావడము కష్టము. తాను వేసిన రాయితో ప్రాజక్టు పూర్తిఅయినదనే ఆత్మీయత ఉన్నవాడే, ప్రతి ఒక్కరూ రంగములో దిగినవాడే మన దేశములో ప్రాజెక్టులను నిర్మాణము చేసికోవలెనని చెపుతున్నాను. పులిచింతల area కూడా దానిలో కలవడానికి canal ఏర్పాటు చేసినారు. పులిచింతలవచ్చినతరువాత నీరు ఇవ్వవచ్చును. పొదిలి, ఉదయగిరి, దర్శి తాలూకాలకు నీరు వెళ్లే ప్రయత్నము చెయ్యవలసిన అవసరం ఉన్నది. లేకపోతే నందికొండ ప్రాజక్టు వస్తుందని ఎందుకు కలలు కన్నామో అది నెరవేరదని నేను చెపుతున్నాను. Administrative difficulties ఉన్నవి. వాటిని పోగొట్టగల ప్రజాఉద్యమము తయారుచేద్దాం. కాశిరెడ్డిగారు చైనాలో 85 రోజులలో ప్రాజెక్టు కట్టారని చెప్పారు. దానికి నేనుకాదనను. మన ఉప ముఖ్యమంత్రిగారి certificate కాదు. కేంద్ర ప్రభుత్వం పంపిన K. L. Rao, Kunwar Sen చెప్పినదే.

THE HON. SRI N. SANJEEVA REDDI:—Let me correct it here and now. They said it was only a canal and not the project. కాలవ త్రవ్వినట్లు చెప్పినారు గాని ప్రాజెక్టు కట్టినారని చెప్పడము నాకు విచిత్రముగా ఉన్నది. కాబట్టి వారు ఇంత ఉంటే కొండంత ఉందని పెంచి, చెప్పుతున్నారు.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:—Masonary, earth work 2, 3 సంవత్సరములు అయింది. వారు 80 రోజులలో earth work చెయ్యగలిగారు. Qubic feet లో చెప్పారు. చుట్టు ప్రక్కల ప్రజలను సమీకరించి

వీధి భాగవతాలు, ఉత్సవాలుపెట్టి, తెల్లవార్లు పనిచేస్తే అది జరిగింది. అయితే దానిలో వచ్చే భయము ఒకటి ఉన్నది. ఇంజనీర్లకు, ఉద్యోగస్థులకు డబ్బు మిగులుతుంది నాకు లేదే అంటే దానిని మనం ఎదుర్కోవాలి; మనముకూడా పని చెయ్యవలసిన అవసరం ఉంది. మంత్రిగారూ చెపుతున్నారు. అందరు కలసి వెళదాం. ప్రభుత్వం సమగ్రమైన పథకం తీసుకొని రావలెను. ఈ తీర్మానమును అంగీకరించవలెనని కోరుచున్నాను.

SRI K. KOTI REDDI:— అధ్యక్షా! నాగార్జునసాగరుయొక్క నీటి పంపకం విషయములో జిల్లాలవారీగా వచ్చినటువంటి సభ్యులు తమతమ అభిప్రాయములను తెలిపినారు. అయితే ఈ సందర్భములో ఏ పద్ధతులను అనుసరించి ఈ నీటిని పంచిన దేశసౌభాగ్యమునకు తోడ్పడుతుందో మనము కొంతవరకు చూడవలసి ఉన్నది. ఇదివరకటి పాత పద్ధతులను మనము మరిచిపోయినామనుకుంటాను. మనకు మెట్ట, మాగాణి ప్రాంతాలు ఉన్నవి. మెట్ట ప్రాంతాలలో భూములు వర్షాధారములు. వర్షాధారము చేసుకున్న చెరువుల క్రింద ఉన్నవి రెండువిధములు. ఈ తారతమ్యములు చూస్తే స్పష్టముగా రైతుయొక్క అభివృద్ధి, ఐశ్వర్యము ఈ నీటిపై ఆధారపడి ఉన్నవని మనకు గోచరము అగుతుంది. రెండవ విషయము. భూములపైన, ఇతర ఆస్థులపైన ఇదివరకు అవలంబించిన పన్నుల పద్ధతులపైన కూడా ఈ ఐశ్వర్య భేదములు కల్గుచున్నవి అనడానికి ఎటువంటి సందేహములేదు. నీటి పారుదల ఉన్న ప్రాంతాలలో వచ్చినట్టి లాభములో 100 కి 100 కాక పోయినను 100 కి 70 గాని, 80 అయినప్పటికీ రాష్ట్రానికి చేరవలెను అని అంటే బహుశా మాకు reservoir కావలెను, మాకు మొట్టమొదట నీటివసతి కావలెను అనే ఆతురత ఉండేది కాదు. మనకు నీటివసతి ఇస్తే ఎక్కువగా పంటపండి భాగ్యవంతులమై సుఖపడతాము అనే విషయము ఉండబట్టే ఈ ఆతురత వస్తూ ఉన్నది. బ్రిటిషు ప్రభుత్వ కాలములో land revenue settlement చేసినపుడు ఏదో ఒక calculation చేసి వచ్చే లాభములో 100 కి 50 వంతులు State కు చెందవలసి ఉంటుంది అని అనుకుని చేశారు. గాని ఈ settlement calculations సరిగా లేవందున సరిగా ఉండడములేదు. ఈ నాటి పంపకము విషయములో నాగార్జున సాగరు విషయములో సామాన్య ప్రాజెక్టుల విషయములో మాదిరిగా కాకుండా ప్రత్యేకముగా ఆలోచించవలసిన అవసరం ఉన్నదని నా నమ్మకము.

మొట్టమొదట మెట్ట ప్రాంతాలలోకూడా భూములలో చాలా భేదాలువున్నాయి. Red soils, గరువు భూములు, బరక భూములు వున్నాయి. మనకు కురిసే వర్షములుకూడా నల్లరేగడ ప్రాంతములు కంటె ఎర్రభూములకు తక్కువ. కాబట్టి ఎర్ర ప్రాంతములకు నీళ్ళు యిచ్చినట్లయితే దేశం బాగుపడుతుంది. నల్ల

రేగడ భూములు కొంచెం వర్షంపడినా పంటలు బాగాపండుతాయి. ఎర్రభూములు అట్లాకాదు. నెలకు రెండు వర్షాలు పడితేనేగాని పంటలు పండవు. అదీ యీ భూమియొక్క పరిస్థితి. రెండోది కొన్ని జిల్లాలలో కొన్నికొన్ని ప్రాంతాలలో వర్షాలు హెచ్చుగా పడతాయి. వర్షం తక్కువ పడే ప్రాంతం వున్నది. ఒక project ను మనం ఏర్పాటు చేసినప్పుడు అది ఏ ప్రాంతానికి ఉపయోగపడవలసినది అంటే ఏ జిల్లాగాని, ప్రాంతంగాని వర్షం ఎక్కడ హెచ్చుగా పడుతుందో దానికంటె వర్షం తక్కువపడే ప్రాంతానికి మొట్ట మొదట యివ్వవలసినదని స్పష్టంగా ఏర్పడుతుంది. అదేవిధంగా అన్ని గ్రామాలకు నీళ్ళు యివ్వలేని సమయంలో, నీళ్ళు తక్కువగా వుండే సమయంలో, నల్లరేగడ ప్రాంతముల కంటె ఎర్రప్రాంతమునకు యిస్తే దేశం హెచ్చుగా సుఖపడుతుంది. ఈ పద్ధతులను చాలా జనసంఖ్య హెచ్చుగావుండే ప్రదేశములలో కొంతవరకు తాత్కాలికంగా సడలించినా సడలించవచ్చు. జనసంఖ్య తక్కువగా వుండే ప్రదేశాలలో కూడా యిటువంటి ప్రాజెక్టులు ఏర్పాటు చేసినట్ల యితే కొన్ని సంవత్సరాలలోనే జనసంఖ్య హెచ్చుగా వుండే ప్రదేశాలలో వారు తప్పకుండా యీ ప్రదేశాలకు వస్తారు. ఈవిధంగా మనం delta area లో చూచినా మంటే హెచ్చు జనసంఖ్య వుంది. కారణం ఏమిటంటే delta ప్రదేశాలలో పంట హెచ్చు. పండవలసిన పంట సామాన్యంగా ఆ ప్రదేశాలలో చేరుతుంది. కొంత వరకు యీ పద్ధతులు ప్రథానమైనప్పటికి కూడా నిజముగా కొంత కాలానికి ఆ జనసంఖ్య హెచ్చుతగ్గుల ప్రదేశాలు యీ project వల్ల కొంతవరకు సరిచేయ బడతాయి. ఎప్పుడయితే కావలసినంత నీరు లేదో అప్పుడు ప్రతి గ్రామంలో కొంత ప్రదెశానికే నీళ్లు యిచ్చే పద్ధతిలో గ్రామ గ్రామానికీ కొంత నీరు యిచ్చినట్లయితే చాలా లాభకరంగా వుంటుంది. Delta area లో చూస్తున్నాం. ప్రతి గ్రామానికి నీళ్లున్నాయి. ప్రతి ఎకరానికి పైరులు పండుతాయి. అనేక మంది పంటల కోసమై యితర దేశాలనుంచి వచ్చి అక్కడ settle అయినారు. వాస్తవమే, కనుక problems వున్నాయి. పూర్తి మాగాణీ పైరు కావడంవల్ల పూర్తి సాగుకావడంవల్ల పశువుల మేతకు బీళ్లులేవు. రెండోది అక్కడ కావలసినటువంటి మాగాణి పైరులకు పశువులకు కావలసినటువంటిపచ్చి ఎరువుకూడా వుండదు. కూలి రేట్లుకూడా చాలా హెచ్చుగావే వున్నాయి. Malaria trouble కూడా కొంతవరకు వున్నదనుకుంటాము. ఇదంతా ఆలోచించి చేసినట్లయితే మనకు కావలసినంత నీరు లేవప్పుడు కొంత ప్రాంతానికే వాళ్ళు యిచ్చేబదులు గ్రామ గ్రామానికి కొంత నీరిచ్చివట్లయితే

చాలా భాగుంటుందని నా నమ్మకం. ఈ కారణాలంతా మనం ఆలోచించి చూసినట్లయితే నాగార్జునసాగరం project క్రింద అన్నిజిల్లాలలో పంచడానికి వీలుండదని స్పష్టపడింది. అందువల్ల ఏ విధంగా యీ పంపకం అనుసరించవలసిన దంటే నెల్లూరు, గుంటూరు, West Godavari, నల్లగొండ యీ నాలుగుజిల్లాలలో వీలున్నంతవరకు మాగాణి ప్రాంతంకంటే మెట్ట ప్రాంతాలే మనం మొట్ట మొదట చూడవలసినది. అందువల్ల ఏ ప్రాంతంలోనయితే హెచ్చుగా వర్షాలు పడుతున్నాయో ఆ ప్రాంతంకంటె వర్షాలు తక్కువగా వుండే ప్రాంతం మనం మొట్టమొదట యీ నాగార్జునసాగర్ క్రింద సాగు అయ్యేటట్లు చూడవలసివుంది. ఈ 5 జిల్లాలకు కావలసినంత నీళ్లు లేకపోయినట్లయితే ప్రతిగ్రామంలో కూడా పూర్తి సాగుకు నీళ్ళు యివ్వకుండా వీలున్న గ్రామగ్రామానికి కొంత భాగానికి నీళ్లిచ్చి తక్కిన భాగానికి యథాప్రకారంగా వర్షంపైన ఆధారపడాలి. ఈ పద్ధతులన్నిటినీ అనుసరించి నాగార్జున సాగరం project క్రింద ఎగువకాలువగాని, కుడి కాలువగాని యిప్పుడు నిర్మాణం చేసినటువంటి దానిని మార్చడానికి వీలుంటే మార్పుచేయడం అవసరమని కూడా నాకు తోస్తుంది. నెల్లూరు జిల్లాలో దర్శి, పొదిలి ప్రదేశాలు చాల ఱామ పీడితమైన ప్రాంతాలని చెప్పడానికి సందేహంలేదు. ఇప్పటికి కూడా అనేక మంది ఆ ప్రాంతాలలో ఱామంకు గురై...

SRI D. RAMABRAHMAM :— On a point of order. Sir, House లో Quorum లేదు కాబట్టి division bell ring చేయవలసిందని కోరుతున్నాను.

SRI K. KOTI REDDI :— హైదరాబాదులో నల్లగొండజిల్లా మాత్రం చాలా ఱామపీడితమైన ప్రదేశము. భూమి అంత సారవంతమైనది కాదు. ఆ ప్రాంతంలో హెచ్చుగా నీటివసతి చేస్తే నేగాని ఆ జిల్లా బాగుపడదు. అదేవిధంగా నెల్లూరు జిల్లాలోని మెట్టప్రాంతాలు, గుంటూరు జిల్లాలో కొంత మెట్టప్రాంతానికి యీ నాగార్జునసాగరం యొక్క నీళ్లు ఉపయోగించే వీలుంటే అలాచేయవలసినదని నా కోరిక. ముఖ్యంగా మార్కాపురం తాలూకాకు వసతివుంటే తప్పకుండా చేయవలసినది. అసలు యింకో ప్రధానమైన విషయం. ఇప్పుడేదో యీ నాగార్జున సాగరుకు కావలసినంత నీళ్ళులేక సిద్ధేశ్వరం project యితర project ల వల్ల కొంతవరకు తగ్గించినారనే ఊహ కొంతమందిలో వచ్చినట్లున్నది. నేను చెప్పినటువంటి పద్ధతులను యీ కృష్ణా జలాలను పంచిపెట్టే విషయంలో అవలంభించినట్లయితే రాయలసీమకు ఎంత నీరు కావలసినదీ, నెల్లూరు గుంటూరు జిల్లాలలో ఎంత నీరు కావలసినదీ, తక్కిన యితర ప్రాంతాలలో ఎంత

నీరు కావలసినదీ సులభంగా నిశ్చయంచేసుకోవచ్చు. ఆ ప్రకారం నీళ్లు చేసి కొని వాటి విషయం తగాదా అపోహలులేకుండా చేసుకుని యీ గొప్ప నాగార్జున సాగరం ప్రాజెక్టును నిర్మించి దేశం అంతా బాగుజేస్తారని నా నమ్మకం. రాయల సీమ విషయంలో నీటి విషయం వచ్చినప్పుడు ఎప్పుడూకూడా పదో ఉత్తర సర్కారులలో ఒక అపోహ ఉన్నదని నా నమ్మకం. వెనుకబడిన జిల్లా లయినందు వల్ల మొట్టమొదట సహాయం చేయవలసినదని ఆ జిల్లాల project లు కాకపోతే యితర జిల్లాలకు అవసరం లేదని రాయలసీమ జిల్లాలవారు కోరినట్టు అపోహ వున్నది. అది నిశ్చయంకాదు. దేశం సౌభాగ్యం చేసుకుంటే తక్కువ జిల్లాలో మొట్టమొదట తప్పకుండా సహాయం చేయవలసినదే. అట్లా చేస్తే కరువు ప్రాంతాలకు ఝామపీడిత ప్రాంతాలకు ప్రతి సంవత్సరం ఖర్చు పెట్టే ద్రవ్యం మిగులుతుంది కూడా. అందువల్ల ఈ conflict నిజముగా నీటి విషయంలో ఉండకూడదు. ఒకప్పుడు - బహుశః కొన్ని సంవత్సరాలలోనే యీ నీటి ఆదాయంలో హెచ్చుభాగం యీ State కు రావచ్చు. అట్టి సమయంలో బీద జిల్లాలకు, బీద ప్రదేశాలకు State హెచ్చుగా సహాయం చేయవచ్చు. దానికి అనుకూలంగా వుండడానికి యింకా కొన్నిసంవత్సరాలు పట్టవచ్చు. అందువల్ల అప్పటివరకు నేను చెప్పినట్లుగా ఎవరికైతే మొట్టమొదట నీళ్ళివ్వవలసినది, ఎవరికి నిదానంగా యివ్వవలసినది, అని అవలంబించే పద్ధతులను గమనించి యీ కాలువల ఆయకట్టు ఏర్పాటు చేసినట్లయితే ఎలాంటి కష్టమూ ఉండదు. ఎలాంటి అపోహలుకూడదు.

అయితే కొంతమందిఇంజనీర్లకు మాత్రం ఒకప్పుడు బ్రిటిషు గవర్న మెంటులో వారు అవలంభించిన పద్ధతులవల్ల ఆ అభిప్రాయాలు ఇపుడూఉన్నాయి. మొట్టమొదట బ్రిటిషు గవర్న మెంటులో వారు అవలంభించిన పద్ధతి, ఏ project కట్టవలసివచ్చినా దానికి వడ్డీ గిట్టుబాటు అయితేనేగాని వారు ఒప్పుకోరు అంతే కాదు. 50 లక్షల ఖరీదు చేసే project కట్టవలెనంటే దానికి Secretary of States యొక్క sanction కావాలి. దీనివల్ల ఇంత లాభం వస్తుంది, ఇంత వస్తుంది అని అంచనాలు వేసి వడ్డీ గిట్టితే కాని sanction చేసేవారు కారు. అందువల్లనే ఒకప్పుడు తుంగభద్ర project విషయం వచ్చినపుడు, ఈ తుంగభద్ర project నీళ్ళు 4, 5 జిల్లాలకు ఉపయోగపడుతుందని, అందులో దూరంగాఉండే నెల్లూరుజిల్లాకు మూడులక్షల ఎకరాలను ఇచ్చి, తక్కిన అన్ని జిల్లాలకు కూడ 7, 8 లక్షలకే ఏర్పాటుచేశారు. కారణం ఏమి? నెల్లూరు జిల్లా సముద్రదేశం కొండలు గుట్టలు చాల తక్కువ. ఈ wet rate మనం వసూలుచేస్తే నెల్లూరుజిల్లాలో సాగుఅయ్యే

టటువంటి 3 లక్షల ఎకరాల భూములలోనుంచి వచ్చేటటువంటి మొత్తం తక్కిన జిల్లాలతో సరాసరి లెక్క పెట్టుకొంటే, హెచ్చుగనే వస్తుంది కనుక Secretary of State కు హెచ్చుగనే మనం లాభం చూపించవలెనని చెప్పి," నీటిపంపకం చేసే విషయంలో చాలాదూరంలో ఉండే నెల్లూరు జిల్లాకే ఎక్కువ ఇవ్వవలసి వచ్చింది. కడప, కర్నూలు, బళ్లారి, అనంతపురం జిల్లాలలో సాగుకుఅర్హమైన భూమి ఎంతో ఉంది. ఈ పద్ధతిని ఆ కాలమందు ఇంజనీర్లు అవలంభించారు. ఇది తప్పు అని నేను చెప్పను. అప్పటి పద్ధతులు వేరు, ఇప్పటి పద్ధతులు వేరు. మనం ఒక వడ్డీకాకుండా, దేశ సౌభాగ్యాన్ని అంతా ఆలోచించి ఈ project లు నిర్మిస్తున్నాము. ఆ పద్ధతులలో మార్పులు కలిగినాయి. ఇంకా జరుగవలసిన అవసరం ఉంది అనుకొంటాను. అట్టి సమయంలో ఏ ప్రాంతానికి ముఖ్యంగా నీళ్ళు ఇవ్వవలసింది ? అన్ని ప్రాంతాలలో నీళ్ళు లేనపుడు మాగాణిగా ఉండే ఈ ప్రదేశాలకుకాకుండా మెట్టప్రదేశాలకు మొట్టమొదట మనం చూస్తాం. రెండవది ప్రతి గ్రామంలో కూడ గ్రామమంతా ఆయకట్టు చేసేబదులు, కొంతమాత్రం చేసి, కొంత మెట్టగా పెట్టుకుంటే చాలా బాగాఉంటుంది. కనుక ఆలోచనచేసి ఈ కాల్వ నిర్మాణంచేసి నాగార్జున సాగర్ నిర్మాణం చేస్తే మంచిదని నా నమ్మకం. కృష్ణా-పెన్నారు ప్రాజెక్టు విషయములో ఇదివరకు తయారుచేసిన ఇంజనీర్లు కొన్ని విషయాలలో కొంత పొరపాటు చేశారు. ఇదివరకు వారు estimates వేసినటువంటి ఆయకట్టు మనము తీసుకొంటే మాత్రం కృష్ణాజలాల ఫలితం రాయలసీమవారు పొందజాలరు. నిదర్శనం ఒకటి చెబుతాను. కర్నూలు జిల్లాలో సిరివెళ్ల తాలూకా ఉంది. అది నల్లమలను ఆనుకొని ఉన్నది. చాల సమమైన ప్రదేశం. మెట్టను మాగాణిచేయుటకు చాల వసతియైన ప్రదేశం. అటువంటి ప్రదేశములో ఎన్నో వేల ఎకరాలు ఉన్నది. ఇందులో ఆరింట ఒక భాగము ఇండ్లస్థలము మొదలైన వాటికి తీసివేశారు. ఇందులో ఒక భాగము సామాన్యంగా కొండలు, గుట్టలు, పనికిమాలిన భూములు. అటువంటి ప్రదేశములను హెచ్చుగ తీసివేయాల్సినదే. కాని estimate లో నుంచి సమప్రదేశం, సాగుకు లాయకీ అయిన భూమికూడా కొంత తిసివేయడం ఆ తాలూకాకు, ఆ జిల్లాకు అపకారం చేసినట్లు అవుతుంది. ఇటువంటివికూడా కొన్ని వున్నాయి. ఇది ఎందుకు చెప్వాల్సి వచ్చిందంటే ఈ నాగార్జున సాగర్ time లో కృష్ణ నీటి పంపకము విషయంలో జిల్లాలవారీగా కొన్ని అపోహలు కలుగుతాయి. దానిని పరిష్కారం చేయవలసి వస్తే దేశానికి ఉపయోగపడే పద్ధతులు మనం అవలంభించితే, ప్రజలకు వచ్చచెప్పవచ్చును. ఆ ప్రకారంగా ఆ పద్ధతులను కొంతవరకు తిరిగి పరిశీలనచేసి ఈ కాల్వలను పెద్దకాల్వలు చేసే విషయంలో గవర్నమెంటు తిరిగి ఆలోచన

చేస్తుందని నా నమ్మకం. ముఖ్యంగా నెల్లూరు జిల్లా చాల ప్రాముఖ్యమైనది. రాయలసీమకంటే కొన్ని ప్రాంతాలు పెచ్చుగా ప్రాముఖ్యతమైనవి, అని నాకు తెలుసును. ఎన్నోసార్లు నేను పోయిచూచాను. ఏదో రెండుమూడు తాలూకాలు బాగా ఉన్నాయి అని అనుకుంటే, ఇతరప్రాంతాలు సామాన్యంగానే ఉన్నవి. అక్కడి అయ్యగార్లు మా జిల్లాలకు కూడా తిరిపానికి వస్తూ ఉంటారు. రెండవది కుడికాల్వ త్రవ్వడం. హైదరాబాదులో నల్లగొండ జిల్లా చాల వీర ప్రదేశం. దాంట్లో కొండలు, గుట్టలు, చెరువులు పెచ్చుగా ఉన్నవి. Communist ప్రదేశం. నాగార్జునసాగరు విషయంలో ఈ అపోహలకు తావులేకుండా న్యాయమైన పద్ధతులు అవలంబించినట్లయితే, ఈ నీళ్ళు చక్కగా రాయలసీమ జిల్లాల వారికి, తక్కిన తూర్పు జిల్లాలవారికి అందరికికూడ పంచిపెట్టి దానియొక్క ఫలితమును దేశము అనుభవించుగాక.

SRI G. RAMASWAMI REDDI :—అధ్యక్షా, ఈ నాగార్జున సాగరు ఆయకట్టును గురించి ఎవరు చెప్పినా అది నిర్వివాదమైన విషయం. సాధ్యమైనంత వరకు నాగార్జునసాగర్ ప్రాజెక్టుయొక్క పూర్తి ప్రయోజనాలను ఉపయోగించుకోవడం విషయంలో పార్టీ అనేది కాకుండా, ప్రతివారు ఒప్పుకొనే విషయమే. అయితే ఎల్లమందారెడ్డిగారు ప్రతిపాదించిన resolution అవసరం అని నా ఉద్దేశం. ఎందుకంటే క్రిందటి సమావేశంలో ఈ నాగార్జున సాగరు ప్రాజెక్టు ఆయకట్టునుంచి మా ప్రాంతం మినహాయించబడి 'పులిచింతల' area లో reserve చేయబడ్డది అనే విషయం సంజీవరెడ్డిగారి దృష్టికి తీసుకొని వచ్చిన సందర్భంలో వారు వాగ్దానం చేశారు. మినహాయించ బడ్డది అనేది లేదు. సాధ్యమైనంతవరకు నాగార్జున సాగరు ప్రాజెక్టుయొక్క నీటిని ప్రతి అంగుళం భూమి మేరకు ప్రతి బొట్టు ఉపయోగించుకోడానికి ప్రయత్నం చేద్దాం. దీంట్లో మినహాయించబడవలెననే గాని, వేరే ఉద్దేశం లేదని వారు ఆరోజే వాగ్దానం చేశారు. కాబట్టి మొత్తం మీద ఈ project యొక్క ఆయకట్టును విస్తరింపచేసే విషయంలో మేము అందరము పక్షపాతవించుతునే ఉన్నాం. ఈ resolution అనవసరమని నాయొక్క దృష్టి అయినప్పటికినీ, ప్రభుత్వ దృష్టికి కొన్ని విషయాలు తీసుకొని రావలచాను. నాగార్జున సాగరు ప్రాజెక్టు పూర్తి ప్రయోజనం పొందాలంటే ప్రతి ప్రదేశానికికూడ నీటిని అందజేయాలి. ముఖ్యంగా మెట్ట ప్రాంతాలను అందుబాటులోకి తీసుకొని రావాలి. గుంటూరు జిల్లాలో, సత్తెనపల్లి గుంటూరు తాలూకాలు, ఏదో పులిచింత పేరిట ప్రత్యేకంగా మినహాయించబడి ఉన్నదనే విషయం, పదేపదే అనేక మీటింగులలో మాముఖ్య సమస్యగ వారి దృష్టికి తీసుకొని వచ్చాము. మా ఆదుర్దాకొద్ది ఈ

రోజుకూడ అదే వారి దృష్టికి తీసుకొని రాదలచాము. సంజీవరెడ్డిగారు బడ్జట్ సమావేశంలో చెబుతూ తప్పనిసరిగా సాధ్యమైనంత వరకు అందరికి ఇచ్చుటకు ప్రయత్నం చేస్తామన్నారు. నాకు కొద్దిగా ఆశగానే ఉంది. ఇటీవల వదంతులవల్ల కొన్ని అనుమానాలు కలిగాయి. అధికారరీత్యా ఏమీరాలేదు. అనుమానాలను clear off చేయాలని కోరుతున్నాను. ఇటీవల definite గ సత్తెనపల్లి గుంటూరు తాలూకాలను, పులిచింతల ఆయకట్టు క్రింద రిజర్వు చేస్తూ దానిని నాగార్జున సాగరు area నుంచి మినహాయించ బడ్డది అని తెలుస్తున్నది. అది చాల అన్యాయం. దానిని తప్పనిసరిగా అందులో చేర్చవలెనని ఈ సభావారి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే ఈ ప్రాంతం నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రదేశాన్ని ఆనుకునే కృష్ణానది ఒడ్డున ఉంది. అందుబాటు అవకాశాలలో, అనేక వ్యవహారాలలో మేను ఉపయోగించుకొనే దానిని మినహాయించడం అనేది జరిగిఉంటే మాత్రం అది చాల అన్యాయం. ఈ ప్రాంతానికికూడ అందరితోపాటు నీళ్లు ఇవ్వవలసిందని కోరుతున్నాను.

ఇప్పుడు అందరితోపాటు మాకుకూడా నీరు ఇవ్వవలసినదిగా కోరుతున్నాను. పులిచింతల మున్నగునవి బహుళార్థ సాధక ప్రాజెక్టులు. వాటిద్వారా విద్యుచ్ఛక్తి వస్తే సంతోషమే. ఆంధ్ర ప్రదేశ్ యేర్పాటుదృష్ట్యా దీనిని వాయిదా వేస్తారేమోనని భయంగావుంది. నాగార్జునసాగర్ ఆయకట్టుక్రింద నీరు ఇస్తే పులిచింతల ప్రాజెక్టు పూర్తిఅయిన తరువాత దీనికి attach చేస్తే బాగుంటుంది. భోస్లా కమిటీ వారిచ్చిన రిపోర్టుకంటే ఎక్కువనీరు అవకాశం ఉన్నంతవరకు మనం ఉపయోగించుకోవాలి. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం సంగర్భంలో అనేకమంది contractors వుండవచ్చు. వారి లాభనష్టాలు అట్లావుంచి ; Co-operative society లుగా ఏర్పడినవారికి Government approve అయిన rate ప్రకారం ఆ పనులు యిస్తే బాగుంటుంది. "చైనాలో ఒక కాలువ నిర్మాణం 85 రోజులలో పూర్తిచేశార"ని శ్రీ గోపాలకృష్ణయ్యగారు చెప్పారు. అట్లా జరిగి వుండవచ్చు. Planning విషయంలో రష్యాలో 25, 30 సంలలో సాధించలేని విషయాలను మనం 5 సంలలో సాధించగలిగామని రష్యన్ నిపుణులే అంగీకరించారు. వారు ఒకచాంట్లో specialists కావచ్చు. మనం ఇంకొక విషయంలో specialised కావచ్చు. గోపాలకృష్ణయ్యగారు అసెంబ్లీలో బాగా మాట్లాడవచ్చు - ఇంకొక సభ్యుడు పద్యాలు బాగా పాడవచ్చు. కాబట్టి కొందరు కొన్నివిషయాలలో specialists కావచ్చును. మనం అన్నివిషయాల్లోనూ అభివృద్ధి చెందడం మంచిదే. దానికి ప్రజల సహకారం, ప్రభుత్వంయొక్క చురుకుదనం కూడా

కావాలి. ప్రజలందరికి సమానంగా నీరు లభించేలాగ ప్రయత్నం చేస్తూ, సత్తెనపల్లి, గుంటూరు జిల్లాలకు ఎట్టి పరిస్థితులలో అయినాసరే నీరు వచ్చేటట్లు చేయాలని నేను ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందులకు అధ్యక్షుల వారికి నా ధన్యవాదాలు.

SRI B. SANKARAIAH :—అధ్యక్షా! మహత్తరమైన నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకున్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఈ ప్రాజెక్టు త్వరగా పూర్తికావాలని మన ఆశయం. ఇందుకు ప్రజాసహకారం ముఖ్యావసరం. ఈ ప్రాజెక్టు ఏర్పడుతున్నందువల్ల కొన్నికొన్ని ప్రాంతాలవారికి కలిగే కష్టనష్టాలను ప్రభుత్వంవారు గమనించి, వాటిని సర్దుబాటుచేసి తగిన కృషి చేసినట్లయితే మనం ఎక్కువ ఖర్చుచేసి నిర్మిస్తున్న ప్రాజెక్టువల్ల పూర్తి ప్రయోజనాన్ని పొందవచ్చు. ప్రజలలో నూతనోత్సాహాన్ని కల్గజేయాలి. ఇప్పుడు కోటిరెడ్డిగారు చెప్పినట్లుగా రాయలసీమలోకన్నా తుమానికి గురిఅవుతున్న ప్రాంతాలున్నాయి. 52—53 సం. లో అనేకచోట్ల భయంకరమైన కరువువచ్చి ప్రజలు ఇళ్ళు విడిచిపెట్టి పోవలసిన పరిస్థితి వచ్చింది. నెల్లూరు జిల్లాలో ఇట్టి పరిస్థితులు వచ్చాయి. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు పరిశోధనలు ప్రారంభించేముందు పరిశోధనలన్నీ పూర్తయి ఇక నిర్మించేందుకు ఉపక్రమిస్తారనే స్థితికి వచ్చిన సిద్ధేశ్వరం ప్రాజెక్టును ఆపివేశారు. ఇట్లా జరుగుటవలన దక్షిణ తాలూకాలలోని వారికి చాలా కష్టంగా వుంది. నూతన ఆంధ్రప్రదేశ్ కంతటికి సంబంధించిన పెద్ద ప్రాజెక్టును నిర్మిస్తున్నారని ప్రజలంతా సంతోషిస్తున్నప్పటికి సిద్ధేశ్వరం ప్రాజెక్టు వస్తే మనం కరువుబాధనుండి రక్షించబడతామనుకున్న ప్రజలకు ఆ ప్రాజెక్టు నిర్మాణం జరగదేమోనని భయంగా వుంది. ఖోస్లా కమిటీవారు ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని పరిశీలన చేసిన తరువాత, సిద్ధేశ్వరం ప్రాజెక్టువల్ల కరువు బాధనుండి రక్షించబడే ప్రజలను కూడా దృష్టిలో పెట్టుకొని వారు కొన్ని సూచనలు చేశారు. మొట్టమొదటి దశలో నెల్లూరు జిల్లాలోని కొన్ని ప్రాంతాలకు వెంటనే నీరు లభించినట్లయితే వారిని కరువుబాధలనుండి కొంతవరకైనా రక్షించడానికి వీలుంటుందనే ఉద్దేశ్యంతో కొన్ని ప్రత్యేకమైన సూచనలుచేశారు. కావలి—కనుపూరు అనే కాలువను ఖోస్లా కమిటీవారు సూచించారు. కున్వరుసేన్ కమిటీ అంగీకరించింది.

అదేవిధంగా నాగార్జునసాగర్ కాల్వ కలిసేచోట ఒక బారేజ్ నిర్మించాలని సూచించారు. "విస్తరిలో అన్నంపెట్టి తినబోయేముందు తీసేసినా" విధంగా సిద్ధేశ్వరం ప్రాజెక్టు వస్తుంది, మన బాధలు తీరుతాయి అని ఆశించిన ప్రజలు ఇప్పుడు

సిద్ధేశ్వరం ప్రాజెక్టు నిర్మించరు అనే స్థితి తీసుకురాగానే నిరాశ చెందారు. అట్టి వారికి మళ్లీ ఖోస్లా కమిటీ వారు చేసిన సూచనలు కొంతవరకు సంతోషం కల్గించాయి. కావలి - కనుపూరు కాలువ నిర్మాణం గాని, బారేజ్ గాని మొదటి దశలో రావని ఉప ముఖ్యమంత్రిగారు వాయిదా వేసినట్లు, పత్రికలలో వచ్చిన వార్తలనుబట్టి ఆ ప్రజలు మళ్లీ నిరాశ చెందారు. కావలి - కనుపూరు కాలువను Irrigation Board వారు ప్రభుత్వంవారు కూడా అంగీకరించారు. ఈ నీరుపయోగించుకునే 2, 3 తాలూకాల ప్రజలు చాలా హర్షించారు. కాని కావలి - కనుపూరు కాల్వకు సంబంధించిన పత్రికలలో వచ్చిన వార్తలు నిజమైనవి కావు. ఈ కాలువ ప్రవహించనటువంటి 5, 6 తాలూకాలలో మంచి benefit వస్తుందని 'ఆంధ్రప్రభ' సంపాదకీయం వ్రాసింది. ఇంతకుముందు సిద్ధేశ్వరం ప్రాజెక్టువల్ల వెంటనే లాభం వస్తుందనుకున్నారో; ఆ ప్రాంత ప్రజల ఉపయోగార్థం ప్రభుత్వం వారు సోమశిల ప్రాజెక్టును irrigation project గా కాకుండా మురుగు కాలువ స్కీము క్రిందనైనా చేయుటకు కేంద్ర ప్రభుత్వామోదం కొరకు పంపినట్లు తెలిసింది. కేంద్ర ప్రభుత్వామోదం లభిస్తుందో; లభించదో అని అనుమానం వుంది. ఈ కావలి - కనుపూరు కాలువకు బారేజ్‌ను నాగార్జున సాగర్‌లో భాగంగా నిర్ణయించి వెంటనే నిర్మించినట్లయితే దక్షిణాదిన సూళ్లూరుపేటకు, నెల్లూరు జిల్లాలోను మనం అట్టే ఖర్చుచేయ నక్కరలేకుండా పనంతా పూర్తవుతుంది. నెల్లూరుజిల్లాకు పెన్నానది వరదలు వచ్చినప్పుడు ఆ నీటిని ఉపయోగించి నట్లయితే కొంతవరకు ఋణభారాన్ని నివారించవచ్చు. కాని కావలి - కనుపూరు కాలువకు ఆమోదం లభించిందో, లేదో యింతవరకు తెలియదు. నేను Executive Engineer ను, Superintending Engineer ను ఈ విషయం అడిగాను. వారికి కూడా ఈ వివరాలు తెలియవని చెప్పారు. ప్రభుత్వంవారు ఈ కాల్వను త్వరగా పూర్తి చేయుటకు పూనుకున్నట్లయితే నాగార్జున సాగర్ ప్రాజెక్టువల్ల తమకు ప్రయోజనం వుండదని నిరాశచెందిన ప్రజలకు ఆ నిరాశ తొలగిపోయి యీ నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు సహకరిస్తారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు భారతదేశాని కంతకూ సంబంధించిన అద్వితీయమైన ప్రాజెక్టు. దీనివల్ల ప్రజలు తక్షణం కరువు బాధనుండి రక్షించబడడానికి వీలవుతుంది. కావలి - కనుపూర్ కాల్వ నిర్మాణం ప్రజల సహకారం లభించినట్లయితే 2 సం॥లో పూర్తి కాగలదని Superintending Engineer గారు చెప్పారు.

అందువలన దానిని త్వరగా పూర్తిచేయండి. దానికొరకు ఇంకా తీసుకోవలసిన చర్యలు ఏమిటో, కేంద్ర ప్రభుత్వం యొక్క ఆమోదం పొందిందా;

లేదా అనేటటువంటి సందేహాలన్నీ తీర్చాలని కోరుతున్నాము. అదేవిధంగా దక్షిణ తాలూకాలలో రాపూరు, ఆత్మకూరు, వెంకటగిరి, గూడూరు, సూళ్లూరు పేట తాలూకాలు చాలాతరచుగా జామానికి గురి అయ్యేటటువంటి ప్రాంతాలు. అక్కడ వర్షము చాల తక్కువ. అటువంటప్పుడు ప్రాజెక్టులో ఒక భాగంగా కట్టబోయే బ్యారేజికూడా త్వరగా కట్టి, దక్షిణ కాలువలు త్రవ్వి అక్కడ ఉండే టటువంటి ప్రజలు పెన్నవరదనీటివల్ల బాధపడకుండా సహాయము చేయవచ్చు. ఈ విధంగా నెల్లూరు జిల్లాలో ఇప్పుడు ఉన్న అనుమానాలు తొలగించి, అక్కడ ఉన్నటువంటి ప్రజలలో ఉత్సాహాన్ని రేకెత్తించి, కాలవలు మొదలైనవాటికి చేసేటటువంటి కృషికి వారిసహకారం లభించేటట్లుగా చేయాలి. ఉత్తర తాలూకాలకు సంబంధించిన alignment ను గురించి తెలియజేయవలెనని అనేక సమయాలలో ప్రభుత్వాన్ని అడిగాము. దానినిగురించి కొంత ప్రయత్నము చేస్తున్నామని కూడా తెలియజేశారు. అటువంటప్పుడు అక్కడ ఉండేటటువంటి ప్రజలయొక్క సందేహాలన్నీ తొలగించి, ఈ ప్రాజెక్టువల్ల మన ఆంధ్రదేశం ఎంత లాభం పొందడానికి వీలు ఉంటుందో అంతలాభం పొందడానికి నెల్లూరు జిల్లాలో ఈ ప్రాజెక్టుక్రింద వచ్చేటటువంటి భాగాలలో పెన్న వరదనీటిని తఱుచు సహాయంగా ఇచ్చి తరువాత ఈ ప్రాజెక్టుక్రింద కలిపేదానికి ఏ ప్రయత్నాలు చేయాలో ఉప ముఖ్యమంత్రిగారు తెలియచేయాలని కోరుచున్నాను. ఆవిధంగా దానికి గట్టి కృషిచేస్తారని ఆశిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

SRI S. K. V. KRISHNAVATARAM:— ఉపాధ్యక్షా! నాగార్జున సాగర ప్రాజెక్టు చాలా అద్వితీయమైనది. ఇది కేవలం కొన్ని జిల్లాలకు, రాష్ట్రాలకే కాకుండా యావద్భారతదేశానికి చెందిన ప్రాజెక్టు అయింది. కాబట్టి దానిని national ప్రాజెక్టు క్రింద పరిగణించవచ్చు. ఆంధ్రప్రభుత్వం చేసిన ప్రజోపయోగకరమైన కార్యాలలో ఇదిఅగ్రస్థానాన్ని అలంకరిస్తుంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టును తీసుకురావడంలో ఉపముఖ్యమంత్రిగారు చేసిన కృషిని మనమందరము అభినందించవలసి ఉన్నది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఫలితాలను మన రాష్ట్రంలో ఎంతవరకు అందజేయాలో అంతవరకు అందజేయడానికి నేను ఎప్పుడూ సంసిద్ధుడనే నని ఉప ముఖ్యమంత్రిగారు చెప్పిఉన్నారు. కాని, దానికి ఏమీ సందేహంలేదు. ఇప్పుడు ఈ తీర్మానంలో నాగార్జునసాగర్ యొక్క right bank canal ను మెరక ప్రాంతాలకు పొడిగించవలసిందిగా వారినినేనుకోరుతున్నాను. నాగార్జునసాగర్ left bank canal పశ్చిమ గోదావరి జిల్లా మెట్ట తాలుకాలకు ఉపయోగపడేటందుకు ప్రభుత్వము తగినచర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. పశ్చిమ గోదావరి జిల్లాలో ఇప్పుడు

డామ్ కట్టినా, ఇంచేపల్లి ప్రాజెక్టు కట్టినా, రామపాదసాగర్ ప్రాజెక్టు కట్టినా ఏ ప్రాజెక్టు కట్టినప్పటికీ, మెట్ట ప్రాంతాలు మరీ ఎక్కువ high level లో ఉండడం వల్ల ఆ ప్రాజెక్టు యొక్క ఫలితాలను అవి పొందడానికి సాధ్యంకాకుండాఉన్నది. అందువల్ల ఏ విధంగా అయినా సరే పశ్చిమ గోదావరి జిల్లాలోని మెట్టతాలూకాలైన చింతలపూడితాలుకా, ఏలూరుతాలుకా, ఇంకా వీలుంటే తాడేపల్లిగూడెం లోని మెట్ట ప్రాంతాలకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు యొక్క ఎడమకాలువను పొడిగించి, దానియొక్క ఫలితాలను వారికికూడా అందజేయవలెనని మంత్రిగారికి నేను ప్రత్యేకమైన విజ్ఞప్తి చేస్తున్నాను. "11 వేల క్యూసెక్కులనుంచి 15 వేల క్యూసెక్కులవరకు దాని నీరును పెంచుతున్నామని, left bank canal ను పశ్చిమ గోదావరి జిల్లాలోని మెరకప్రాంతాలకు అందజేయడం అనేది second phase లో జరుగుతుందని" ఇటీవలనే ప్రశ్నలకాలంలో ఉపముఖ్యమంత్రిగారు తెలియజేశారు. అది first phase లో జరిగినా, second phase లో జరిగినా 10 సంవత్సరాలు పైనే అవవచ్చు. కాబట్టి ఇప్పటినుంచి head works design చేయడంలోనేమి, ఏ విధంగా కాలువలు త్రవ్వి ఈ నీటిని ఏఏ ప్రాంతాలకు అందజేయాలనేటటువంటి విషయాలన్నిటిలోనేమి, ఒక స్కీము తయారు చేయించి ప్రథమ phase లోనే దీనికి కావలసినచర్యలన్నీ తీసుకోవలసిందిగా నేను వారిని కోరుతున్నాను. ఇలాంటి comprehensive view ఇప్పుడు లేకపోయినట్లయితే right side canal ఎంతవరకు పొడిగించడం, left bank canal ఎంతవరకు పొడిగించాలనేవి చివరకు పెద్ద సమస్యలుగా పరిణమిస్తాయి. కాబట్టి ఇప్పటినుంచి left bank canal ను పశ్చిమ గోదావరి జిల్లాలోని మెట్ట తాలూకాలకు పొడిగించేందుకు తగిన చర్యలు తీసుకోవలసిందిగా వారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. పశ్చిమ గోదావరి జిల్లాలోని మెట్ట తాలుకాలకు చెందిన ప్రజలందరు నాగార్జునసాగర్ ప్రాజెక్టుమీద ఎన్నో ఆశలు పెట్టుకొని ఎప్పటికప్పుడు నాగార్జున సాగర్ ప్రాజెక్టు Control Board వారి దగ్గరకు, planning మంత్రిగారైన నందాగారి దగ్గరకు కూడా deputations పంపించడం జరిగింది. ప్రభుత్వానికికూడా విజ్ఞప్తులు చేస్తూనే ఉన్నారు. కాబట్టి నాగార్జున సాగర్ ఎడమ కాలువను పశ్చిమ గోదావరిజిల్లా మెట్ట తాలూకాలకు పొడిగించి వారికి ఈ ఫలితాలను ఇవ్వవలసిందిగా నేను పదే పదే విజ్ఞప్తి చేస్తున్నాను. నాగార్జున సాగర్ నీరును పశ్చిమ గోదావరి జిల్లాకు పొడిగించి తమ్మిలేరు, ఎఱ్ఱకాలువ, మొదలగు పెద్దపెద్ద కాలువలలో నీరును left bank canal లోనికి ప్రవహింపచేసినట్లయితే పుష్కలంగా నీరు లభిస్తుంది. left bank canal ని పొడిగించకుండా, right bank canal ని పొడిగించినట్లయితే,

అది మా పశ్చిమ గోదావరి జిల్లా మెట్ట ప్రాంతాలలోని ప్రజలకు తీరని అపకారం జరుగుతుందని అందువల్ల ఈ తీర్మానాన్ని నేను తిరస్కరిస్తున్నానని మనవి చేస్తున్నాను. ప్రభుత్వమే ఈపని చేస్తుంది గనుక తీర్మానం అనేది అనవసరం. ప్రభుత్వం ఏపనిచేసినా ఆ పనిని గురించి తీర్మానం పెట్టినట్లయితే ప్రతిపక్ష సభ్యులకు అది మా వల్లనే చేస్తున్నారనే గౌరవం దక్కుతుందని వారి అభిప్రాయం. ప్రభుత్వమువారు నా విజ్ఞప్తిని మన్నించి left bank canal ను పొడిగించి పశ్చిమ గోదావరిజిల్లా ప్రజలమేలుకి సహాయకారులు అవుతారని నేను ఆశిస్తున్నాను. నాగార్జున సాగర ప్రాజెక్టు కేవలం గుంటూరు, కృష్ణా జిల్లాల ప్రజల నిమిత్తం నిర్మించబడిందని, వారికి ఉపయోగపడేందుకోసమే ప్రభుత్వం ఏర్పరచిందనే అపోహలుగాని, ఈర్ష్య గాని పశ్చిమగోదావరి జిల్లావారికి గాని, ఇతర సర్కారు జిల్లాలవారికి గాని లేదని, ఇది కేవలం national ప్రాజెక్టు క్రింద మేము treat చేస్తున్నామని ఇది యావద్భారతదేశ సౌభాగ్యానికి, సస్యశ్యామలానికి తోడ్పడేదని అందరు గౌరవించదగిన ప్రాజెక్టు అని మనవిచేస్తూ ఇంతటితో సెలవు తీసుకొంటున్నాను.

Mr. DEPUTY SPEAKER:—ఇటువంటి ముఖ్యమైన అనధికార తీర్మానము గురించి చర్చ జరిగేటప్పుడుగూడ, మూడుమార్లు bell కొట్టినా, quorum ఏర్పడేది కష్టమైంది. ఇక సభవారికి మంత్రిగారు జవాబు ఇస్తారు.

THE HON. SRI N. SANJEEVA REDDI:—అధ్యక్ష మహోదయా! ఈ దినము ఉదయమే నేను మా ఊరికి పోవలసిందిగా programme వేసుకొని ఉంటిని. వారము రోజులక్రితమే నిశ్చయించుకొని ఉంటిని. కాని నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి non-official తీర్మానం వచ్చిందని తెలిసిన వెంటనే నా programme కు స్వస్తిచెప్పి ఇతర ఏర్పాటులు ఏవోచేసుకొని ఈ దినము ఇక్కడ నిలచినాను. ఏదో శాసన సభ్యులందరు చాలా ఉత్సాహంతో పరిణామైన సలహాలు ఇస్తారని, అవి వినడంద్వారా ఉపయోగకరంగా ఈ కార్యక్రమాన్ని సాగించడానికి వీలు అవుతుందని నిండు ఆశతో నా కార్యక్రమాన్ని రద్దుచేసుకొని ఇక్కడ నిలచినాను. కాని అధ్యక్షులైన తమరు చెప్పినట్లుగా ఇంత ముఖ్యమైన ఈ విషయం చర్చిస్తున్నప్పుడు నిమిషనిమిషానికి quorum కొరకు bell కొట్ట వలసిన పరిస్థితి ఏర్పడుతుందని నాకు తెలిసి ఉంటే, నేను నా programme ప్రకారంపోయి ఉండేవాడిని. కొద్దిమంది అయినా ఈ ఉత్సాహాన్ని కన్నరచి నందుకు చాల సంతోషము. ఇదేలోపము ప్రభుత్వములోగాని, మంత్రులలోగాని కన్నడిఉంటే ఎంత అల్లరి అయ్యేదో, ఎంత రగడ అయ్యేదో! అప్పుడు

శాసనసభ్యులు ఎత్తిపొడుపుగా మాట్లాడడానికి అవకాశం ఏర్పడేది. కాని అల్లాంటిదేది ఇప్పుడులేదు. ఇక ఉన్న కొద్దిమంది మిత్రులు ఇచ్చిన సలహాలు మాత్రం చక్కగా ఉన్నాయి. ఒకరు చెప్పినదానికి మరొకరు చెప్పినదానికి conflicting గా ఎక్కడాలేదు. ఇంత బ్రహ్మాండమైనప్రాజెక్టు కట్టుకొంటున్నప్పుడు ఈ నీటిని పొచ్చుప్రాంతాలకు సరఫరాచేసే మార్గాలను చూడండి అనేదే ఎవరు చెప్పినా. ఇవన్నీ ఆలోచించి చేయదగినంతవరకు చేయవలసియున్నది. గుంటూరు, నెల్లూరు, కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాలకు సంబంధించి ఈ ప్రాజెక్టు ఉన్నదని తెలుసును. నేను ఇంతవరకు ఆ విధంగానే అనుకొంటున్నాను. కాని నాగినేని వెంకయ్యగారు ఇది రాయలసీమకుగాను కట్టించినట్లు చెప్పుతూ ఉంటే చాలా సంతోషమైంది. నేను ఇప్పుడు కళ్లుతెఱచి చూస్తున్నాను రాయలసీమ అంటే ఎంత వరకు ఉన్నదని. రాయలసీమ శ్రీకాకుళంవరకు ఉన్నదని పూర్వము మీరు చెప్పుతూ ఉండేవారు. ఈ సీమకు రాయలసీమ అని పేరు పెట్టినవారు మీరొకరు కాబట్టి మీ ద్వారానే వింటూ ఉండేవాణ్ణి. శ్రీకాకుళంవరకు పాలించిన శాసనాలు కూడ అక్కడ ఉన్నాయని మీరు చెబుతూ ఉండేవారు. కాబట్టి నాగినేని వెంకయ్యగారు రాయలసీమకు ఇదేదో బ్రహ్మాండంగా పారుతుందని అంటే, ఓహో ఇదంతాకూడా రాయలసీమేనని సవరించుకొన్నాను. ఇరవై వేల ఎకరాలు ఎక్కడో పారుతుందని చెప్పారు. దీనివల్ల ఎవరూ సంతోషపడరు. నలభై లక్షల ఎకరాలు పారగల ఈ project 20 వేల ఎకరాలు రాయలసీమలో పారుతుందని బ్రహ్మాండంగా ఉపన్యాసాలు చేసినంత మాత్రాన రాయలసీమలో ఎవరు సంతోషించరు అని అనుకొంటున్నాను. కాని 20 వేల ఎకరాలే కాదు, ఇంకా ఎక్కువ పారించడానికి మార్కాపురం తాలూకాలో పరిశీలన జరుపుతున్నాము. ఇరవై వేల ఎకరాలకు తోడు ఇంకొక 50 వేల ఎకరాలు చేర్చడానికి వీలవుతుందని మన మిత్రులందరు చెబుతున్నట్లు, high level canal ను అంటే కాలవను పొచ్చు మెట్ట ప్రదేశాలకు తెస్తే, ఇంకా 50 వేల ఎకరాలకు పారించడానికి వీలు అవుతుందేమో నని ఈ విషయమై పరిశీలనజరుగుతున్నది. నెల్లూరుమిత్రులందరూ నెల్లూరుజిల్లాలో ఉన్న మెట్టప్రాంతాలకు సహకారిగా ఉండేటట్లు ఈ project యొక్క కాలవను ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. ఆ అభిప్రాయముతో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. ఈ మాట ఒకతూరికాదు, పలుమార్లు చెప్పినాను. ఊమప్రాంతాలకు ఉపయోగపడిన ప్రాజెక్టు దేశ సమిష్టిక్షేమానికి ఉపయోగపడుతుందని సంతోషించవచ్చును. కాని పొచ్చుగా ఊమప్రాంతాలకు ఉపయోగపడినట్లయితే ప్రాజెక్టు యొక్క ఫలితము పొచ్చుగా చేకూరిందని అనుకోవచ్చు. ఆ ఉద్దేశంతోనే ఈ కుడి

కాలవ ఆమ్రప్రాంతాలకు నెల్లూరుజిల్లాలోని దర్శి, పొదిలి మొదలగు మెట్టప్రాంతాలకు, పెచ్చు ప్రదేశానికి నీరు సరఫరా చేయడానికి వీలు అవుతుందేమో పరిశీలన చేయమని దానికి కావలసిన పెద్దపెద్దఇంజనీర్లనుకూడా ఏర్పాటుచేయడం జరిగింది. ఈ కాలవవిషయం Chief Engineer గారు చూస్తున్నారు. ఈ పరిశీలనలో ఆయనకు సహకారిగా ఇంకొక Superintending Engineer ను వేస్తున్నాము. ఇంకా Executive Engineers వాళ్లందరు అక్కడ పనిచేస్తున్నారు. ఈ ఆమప్రాంతాలకును, నెల్లూరు జిల్లాలోని దర్శి, పొదిలి మొదలగు మెట్టప్రాంతాలకు నీరు ఎక్కువ పారించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వము ఈ పరిశీలన చేయిస్తున్నది. ఈ విషయాన్ని గురించి యల్లమందారెడ్డిగారు చెప్పినా, మరొకరు చెప్పినా మా ఆశ కూడా అదే నని వారికి చెప్పుతున్నాను. కాని అందరికి ఒక అనుమానం మాత్రం ఉన్నది. వాగార్జునసాగర్ వచ్చింది చాలా సంతోషమే గాని ఇదేదో first phase మాత్రమే తీసుకొంటున్నారు. దీనివల్ల చాలా ఇబ్బంది కలుగుతుంది, మరీ second phase ప్రారంభించడానికి ఏన్నేళ్లో పట్టవచ్చు. కనుక అంతాకలిసి ఓకే మారు sanction చేయాలని మిత్రులు సలహా ఇచ్చారు. ఈ విషయాన్ని గురించి నాగార్జున సాగర్ ప్రాజెక్టు ప్రారంభోత్సవం చేయడానికి వచ్చిన జవహర్లాల్ నెహ్రూగారికి మన అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడైన సుందరయ్యగారు ఇంకా ఇతర మిత్రులు ఒక memorandum ను సమర్పించారు. జవహర్లాల్ నెహ్రూ గారి కోరికపైన దానిని పరిశీలన చేశాము. ఈ first phase, second phase అనేది matter of convenience, ఇది ఒక అనుకూలానికి ఏర్పాటు చేసుకొన్నది తప్ప ఇంత బ్రహ్మాండమైన project కట్టినప్పుడు, 5, 6 వేల ఎకరాలతో ఈ ప్రభుత్వం గాని, కేంద్ర ప్రభుత్వముగాని తృప్తిపడుతుందని నేను అనుకోను. ప్రతి సంవత్సరం ఇంతచేసుకొంటామని programme వేసుకోవాలి. ఈ సంవత్సరం ఇన్ని కోట్లు, రెండవ సంవత్సరం ఇంత, మూడవ సంవత్సరం ఇంత అని phases చేసుకొంటాము. ఈ నాగార్జున సాగర్ ప్రాజెక్టు విషయములోకూడా పంచవర్ష ప్రణాళికలో, ఈ అయిదేళ్లలో, ఇంత ఖర్చుపెట్టాలని అనుకొన్నాము. ఇన్ని కోట్లు ఖర్చుపెట్టికూడా ఎంతోకాలం వరకు దీని నీటికిగాను నిరీక్షిస్తూ కూర్చోకుండా, మొదటి phase లోనే ఇన్ని లక్షల ఎకరాలు పూర్తి చేసుకొంటూ సాగు ప్రారంభిస్తే ఫలితము చేకూరుతుందని first phase ను ఏర్పాటుచేశారు. 122 కోట్లు ఖర్చుచేసే వరకు ఫలితము లేకుండా ఊరికే కూర్చోకుండా మూసి వరకు కాలువ వేస్తానె, 525 అడుగుల level కు reservoir వేస్తూనె కొన్ని లక్షల ఎకరాలకు నీరు పరఫరా అయి, ఫలితాన్ని పొందే ఉద్దేశంతో ఈ first phase అనేది ఏర్పాటు చేసు

కొన్నాము. రెండవ phase sanction చేయడంలో ఆలస్యం అవుతుందేమో ననే అనుమానం వెల్లడిస్తున్నారు. అసలు first phase కూడ ఇంతవరకు sanction కాలేదు అంచే వారు ఆశ్చర్యపడవచ్చు. Sanction లేకుండానే ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయి. అప్పుడే అక్కడ రోడ్డువేసి ఈ కార్యక్రమం జరుగుతున్నదనే విషయం మాకందరికి తెలుసు. Sanction కొంత ఆలస్యమైనా, మధ్యలో కార్యక్రమం నిలిచిపోతుందని నాకు ఏలాంటి భయములేదు. 21 వేల క్యుసెక్కుల వరకు tunnels త్రవ్వి అక్కడకే వదిలేస్తుంది ఈ ప్రభుత్వమూ, ఢిల్లీ ప్రభుత్వమూ, అని అనుకోవడం పొరపాటు అని చెప్పుతున్నాను. ఇక్కడ ఉన్న ఆర్థిక పరిస్థితిని బట్టో లేక భారతదేశముయొక్క ఆర్థిక పరిస్థితిని బట్టో ఈ second five year కు కావలసిన డబ్బును ప్రపంచంలో ఉన్న ఇతర దేశాలద్వారానో ప్రపంచ బ్యాంక్ లోనో తీసుకోకపోవడం వల్లనో, లేక ఇతర కారణాలవల్లనో, 2, 3 ఏళ్లు ఆలస్యమైతే కావచ్చునేమో గాని first phase మాత్రము పూర్తిచేసి రెండవ phase పూర్తిచేయకుండా పోతారనే సందేహం ఎవరూ పెట్టుకోనవసరంలేదని, ఆలాంటి సందేహం పెట్టుకోవద్దని చెప్పుతున్నాను.

ఇక పశ్చిమ గోదావరి జిల్లాకు ఈ నీరు ఉపయోగపడేటట్లుగా చేయవలసిందని కృష్ణావతారంగారు, ఇంకా ఇతర మిత్రులుకూడా చెప్పుతూవచ్చారు. ఇది ఇక్కడ ఈ ప్రభుత్వానికి మాత్రమే చెప్పడం కాకుండా, Control Board కు చెప్పవలసిందిగా వారికి నేను సలహా ఇచ్చాను. ఆ సలహాపైననే కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల మిత్రులు కొందరు dam site దగ్గర నాగార్జునసాగర్ Control Board సమావేశమైనప్పుడు అక్కడికి వచ్చి మా కందరికి మెమొరాండాలు సమర్పించడం జరిగింది. ఆ మెమోరాండాలు పరిశీలించిన తరువాతనే కాలవ ఎంత వెడల్పు పెట్టినా, ఇప్పుడు tunnels పని మార్చడానికి వీలులేదు. పదకొండు వేల క్యుసెక్కులకు ఏర్పాటుచేసిన tunnels 15 వేల క్యుసెక్కుల నీరును తీసుకు రావడానికి వీలుగా వాటి designs మార్చినారు. కుడిప్రక్క కాలువను కావలసినంత వెడల్పు చేసుకోవడం కోసం, tunnels మాత్రం పెట్టి, కాలువను ఒక ప్రక్క మాత్రం త్రవ్వి, ఇంకొక ప్రక్క మరీ వెడల్పు చేసుకోడానికి వీలున్న పరిస్థితులలో వదలిపెడుతున్నారు. పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలకు పోయే left side canal కూడా అలాగే ఉంటుంది. కాలువ వెడల్పు సంపూర్ణంగా ఒకే పర్యాయం చేయకుండ, tunnels మాత్రము వెంటనే పెట్టి అప్పుడప్పుడు ఎక్కువ వెడల్పు చేసుకోవచ్చు. దీనివల్ల ఎక్కువఖర్చు ఉండదు. ఎప్పుడైనా ఆ మట్టిని లోతుగా త్రవ్వడానికయ్యే ఖర్చు మనం భరించుకోవలసిందే. ఇది ఈ రకంగా ఉన్నది.

ఇక పని చురుకుగా జరగడములేదు, ఏదో కొద్దిగా జరుగుతున్నది అని వార్తలు వస్తున్నవన్నారు. వార్తలు వస్తున్నవని మనము కార్యక్రమము నడుపుకుంటూంటే, చాలా ప్రమాదకరంగా ఉంటుంది. నిజానికి పని చాలా తృప్తికరంగానే జరుగుతున్నదని నేను విశ్వసిస్తున్నాను. చైనాలో జరిగినంత వేగముగా యిక్కడ పని జరగకపోవచ్చు. వాళ్లు 85 రోజులలో పని పూర్తిచేశారని చెప్పగా నేనుకూడా విన్నాను. కాని ఇంజనీర్లు చెప్పగా వినియుండరు. వారికి ఆ విధముగా వార్తలు వచ్చినవని చెబితే, అది ఏదో third hand information అయి ఉండవచ్చు. అక్కడి ఇంజనీర్లు ఎవరికో చెబితే, వారు యింకెవరికో చెబితే, వారు యింకా ఎవరికో చెబితే, వారు వారిద్వారా వినిఉండవచ్చు. అక్కడ అంత త్వరలో కాలవను త్రవ్వినారు అంటే త్రవ్వియుండవచ్చు. నేను అక్కడి యింజనీర్లతోనే మాట్లాడాను. కాని మనము మనదేశ పరిస్థితులను బట్టి అంత త్వరగా త్రవ్వలేము. మనమే కాదు, Democracy లో ఎవరూకూడ త్రవ్వలేరు. మనము ఆ విధంగా అంత త్వరలో త్రవ్వాలనుకుంటే, కోస్తా జిల్లాలలో ఉండే 80 లక్షలమందినీ ఒకచోట సమీకరించి, వారు అందరు ఇన్ని గంపలతో ఇంతమట్టిని తోడిపోయాలి అనేమాదిరిగా ఒక శాసనము చేయగలిగి, ఆ శాసనముద్వారా తుపాకిని పట్టుకుని, కొరడాతో అందరిచేతను పనిచేయించగలిగితే, అంత త్వరలోనే మనపని యిక్కడకూడ పూర్తిచేయించవచ్చు. వాళ్లు కార్మికులకు యిచ్చే మాదిరిగా యిక్కడ మనముకూడ కూలి ఎక్కువగా యిచ్చి, దినభత్యము ఎక్కువగా యివ్వగలిగితే, మనముకూడ పనులు పూర్తి చేయించుకోవచ్చు. కార్మికులు వారికిచ్చే దినకూలిలోగాని, భత్యములోగాని, రేషనింగులో ఏమాత్రము తక్కువగా యిచ్చినా అల్లరికి తయారయ్యే మనదేశములో మనము ఆటువంటి కఠినమైన శాసనములు తెచ్చి వాటిద్వారా పనులు కఠినత్వముతో పూర్తి చేయించుకోలేము. అది మనకున్న ఆర్థిక పరిస్థితులవల్ల, దేశపరిస్థితులవల్ల సాధ్యము కాదు. అందువల్లనే మనకు పనులు ఆలస్యముగా జరుగుతున్నవి. ఆలస్యమైనప్పటికినీ, మనము ప్రజాస్వామిక సిద్ధాంతాలను అనుసరించేటప్పుడు, మన పనులు యీ మాత్రపు ఆలస్యముగానైనా జరుగుతున్నవి. అందుకు మనమందరము పంతోషించవలసిందేనని అంటున్నాను. మనము యిక్కడ చైనావారి మాదిరి 85 రోజులలో త్రవ్వించడము సాధ్యము కాకపోవచ్చు. 85 రోజులు కాదు, 8 సంవత్సరాలలో పూర్తి చేసుకోగలిగితే, పంతోషిస్తాము. ఈ కాలవను త్రవ్వడములో అనేక complications ఉన్నవి. ఎక్కడో చైనాలో వాళ్లు త్రవ్వగలిగాడు అని కాదు. మనకు యిక్కడ ఎన్ని tunnels కావాలి, ఎన్ని ఆప

కట్టలు కావాలి, ఎన్ని acquiducts కావాలి, ఎన్నెన్ని చోట్లనో rocky ప్రదేశాలు ఉన్నవి. అవిఅన్ని త్రవ్వుకుని కాలవనుతీయాలంటే, ఎన్నో యిబ్బందులుఉంటాయి. ఇది కొలతబద్దతో యీ పనులన్నీ కొలవటానికి వీలుకాదు. ఏమైనప్పటికినీ పని చురుకుగానే జరుగుతున్నదని మాత్రము చెప్పగలను. కాని నీరు అనుకున్నంత చురుకుగా జరగడములేదని అనుకుంటే, అనుకోవచ్చు. కాని జరిగినంతవరకైనా, పని తృప్తికరముగానే జరుగుతున్నది. ఈ నెల 31 వ తేదీన నాగార్జునసాగర్ కంట్రోలుబోర్డు కర్నూలులో సమావేశము కాబోతున్నది. పనిలో యింకా ఏదైనా ఆలస్యము జరుగుతున్నదంటే, యిబ్బందులు ఏవైనాఉంటే, వాటి నన్నింటిని నివారించటానికి కృషిచేస్తాము. ఈ Control Board అనేది ఉంటుంది. ఉండక తప్పదు. కాని ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత, యిప్పుడున్నంతమంది సభ్యులు ఉండకుండా తగ్గిపోవచ్చు. ఇప్పుడు ఈ బోర్డులో హైదరాబాదుమంత్రులు యిక్కడ మంత్రులు, అక్కడ యింజనీర్లు, యిక్కడ యింజనీర్లు, రెండు రాష్ట్రాలవారు, అక్కడివారు, యిక్కడివారు అందరు ఉంటున్నారు. ఆంధ్రప్రదేశ్ వచ్చినతరువాత యింతమంది ఉండరు. అవసరము లేదుకూడా. ఇప్పటివరకు వాళ్లు, మనము కలిసి సంప్రదించి పనులు జరిపించుకోవడములో ఆలస్యము జరిగితే, జరగవచ్చు. కాని యిక మీదట ఒకే రాష్ట్రము కాబోతుంది కాబట్టి, ఆలస్యము జరగదని నేను చెప్పగలను.

వావిలాల గోపాలకృష్ణయ్యగారు మాట్లాడుతూ, యీ ప్రాజెక్టుకు మేసనరీ డామా, లేక కాంక్రీటు డామా, ఏది కట్టబోతున్నారు అనే సమస్య వచ్చింది, అది ఏది అయినా త్వరగా పని సాగించండి అని అన్నారు. కాని యీ సమస్య అప్పుడు వచ్చిన మాట నిజమే. కొందరు నిపుణులు డాము సిమెంటుతో కట్టేటట్లయితే యింతమంది మనుష్యులు అవసరము లేకుండా organization బాగా develop చేసి, రెండు సంవత్సరాలలోనే అమెరికానుంచి experts ను, కావలసిన machinery అంతా తెప్పించి, పని అంతా పూర్తి చేయవచ్చు కాబట్టి ఆవిధంగా చేయండి అని చెప్పేవారూ లేకపోలేదు, ఇక masonry dam కట్టేటట్లయితే, యిదివరకు కట్టిన నిపుణులు, అనుభవము ఉన్న పెద్దలు చుట్టుప్రక్కన ఉన్న మైలు, అరమైలులోపల ఉన్న రాయిఅంతా పగుల గొట్టి యీ రిజర్వాయరుకు కావలసిన రాయి అంతా చేరవేయించటానికి చెమట ఓర్చి కట్టకలిగిన కూలీలు ఉన్నారు. కాని ఎక్కడినుంచో, ఏ పరాయి దేశము నుంచో సిమెంటు తెప్పించాలి, యిప్పుడు మనకు ఉన్న సిమెంటు చాలదు. దానిని మనకు కావలసినంత తయారు చేయించుకోటానికి కావలసిన machinery ని,

experts ను తెప్పించుకునే బదులు మనకు ప్రక్కనఉండే సామగ్రినే ఉపయోగించుకుంటే, మన దేశానికి, దేశములోఉన్న ప్రజలకు అందరికీగూడ ఉపయోగకరముగా ఉంటుందనిచెప్పే ఇంజనీర్లు లేకపోలేదు. ఈ రెండువిషయాలలో ఏది లాభకరమో, ఏది ఎక్కువగా మనదేశానికి ఉపయోగకరమో ఆలోచించవలసినది. నేను, గోపాల రెడ్డిగారు, మేము యిద్దరమే కాదు, దానిని పరిశీలించటానికి వేరే నిపుణులకమిటీ కావాలి. కాబట్టే Control Board లోని వారు అనుభవజ్ఞులు, శక్తిసామర్థ్యాలు కలవారు. అందువల్లనే అటువంటి పెద్దలతో ఏర్పాటుచేశారు. అందులో మనము గర్వించదగిన Senior Engineers నిపుణులైనవారు ఉన్నారు. మన వెంకటకృష్ణయ్య గారు ఉన్నారు. ఇంకను వారితోబాటు Heerakud లో ఉన్న Chief Engineer ఉన్నారు. తిరుమల అయ్యంగారు, K. L. Rao గారు, యింకా అక్కడ హైదరాబాదులో ఉన్న Chief Engineer గారు ఉన్నారు. కున్వరుసేన్ గారు మొదలైన పెద్దలు, ఆ బోర్డులోఉన్నారు. వారి కమిటీ యిప్పటివరకూ యింకాసమావేశము కాలేదు. వారందరు రెండుమూడు రోజులలో బహుశ యీ నెల 28 వ తేదీ అనే అనుకుంటాను— హైదరాబాదులో సమావేశము కాబోతున్నారు. వారి రిపోర్టును అనుసరించే దీనికి తీర్మానం చేయడము అవుతుంది. నేను వినడము కూడ, యీ తీర్మానము యింకా pending గా ఉండడమువల్లనే, technical sanction అంటే నాగార్జున సాగర్‌కు రావలసిన శాంక్షను రాకుండా పోవడానికి కారణమని విన్నాను. ఏమైనప్పటికినీ, యిది రాతితో కట్టడమా, లేక సిమెంటుతో కట్టడమా అనేది నిర్ణయము చేయటానికి కాలము సమీపిస్తున్నది. కాఫర్ డాము కూడ తయారు అయినతరువాత foundations వేయవలసి ఉంటుంది. కాబట్టి ఆ నిర్ణయము అతిత్వరలోనే తీసుకుంటారని, అది వీలుఅయినంతమట్టుకు మన ordinary laymen కు తోచిన విధముగా రాతితోనే కట్టడానికి నిర్ణయము తీసుకుంటారని, నేను వ్యక్తిగతంగాకూడా ఆశిస్తున్నాను. కాని Experts Committee ని వేసినప్పుడు వారు ఏ నిర్ణయము తీసుకున్నప్పటికినీ, అది శిరసావహించవలసిన బాధ్యత మన ప్రభుత్వం మీద ఉన్నది. ప్రభుత్వం తప్పకుండా ఆ బాధ్యతను వహిస్తుంది. ఈ విధంగా కట్టడమువల్ల ఎక్కడనో నీరు తక్కువ అవుతుందనే అపోహ కొంత బయలుదేరవచ్చు. ఈ సందర్భములో నేను రాయలసీమ మిత్రులకు ఒకటే సలహా యివ్వదలచాను. నాగార్జున సాగర్ ప్రాజెక్టు కట్టినప్పుడు దానికింద ఏ నలభై లక్షల ఎకరాలలో నీరు పారుదల అవుతుందన్నంత మాత్రాన, రాయలసీమ జిల్లాలకు రావలసిన నీరు రాకుండా పోతుందని తమకో వలసిన అవసరము లేదు. కృష్ణా నదినుంచి వరదలలో సముద్రానికి పోయే నీటి

నంతను, బ్రహ్మాండంగా కొంపలు అన్నీ ముంచివేసి పోయే ప్రవాహపు నీరంతా మనము నిలుపుకోగలిగితే, మరొక నలభై లక్షల ఎకరాలకు కావలసిన నీరు యిందులోనే ఉంటుందని నా విశ్వాసము. అదే ఇంజనీరింగు నిపుణులు యిచ్చే సలహా కూడా, ఏమైనప్పటికినీ యీ కృష్ణానది నీటిని మనము సంపూర్ణముగా వినియోగించుకోగలిగిన కాలము వస్తే చాలా సంతోషిస్తాను. అది ఏ జిల్లాకు ఉపయోగపడినను సరే.

తరువాత గోదావరి నది నీటిని కృష్ణా నదిలోనికి తెప్పించటానికి అవకాశములు ఉన్నవని మనకందరికీ తెలుసు. దానిని గురించి నేను యిప్పుడు విపులముగా చెప్పదలచుకోలేదు. మద్రాసులో ఆ సంప్రదింపులన్నీ జరుగుతూన్నవి. అదృష్టవశాత్తు మనకు ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత, దాని విషయమై తీవ్రంగా ఆలోచించి యీ కార్యక్రమము ముందుకు తీసుకుని పోవటానికి వీలు అవుతుంది. ఇప్పటివరకు కృష్ణానది నీరును మనకు కావలసిన ప్రాంతాల కన్నింటికి పారించటానికి అవకాశము ఉన్నదని నేను ఆశిస్తున్నాను. ఇక సత్తెనపల్లి తాలూకాకు, గుంటూరు తాలూకాకు, నందికొండ నీరును సరఫరా చేస్తారా, లేకపోతే పులిచింతల వచ్చేవరకూ ఆగుతారా అనే అనుమానము మన మిత్రులకు కలిగింది. ఒక్క విషయము మాత్రము పలుమార్లు నాతో చెబుతున్నారు. ఇప్పుడు ఏ ప్రాంతానికి ఎంతవరకు నీరుపోతుంది, అక్కడ తీసుకుంటే యిక్కడ తగ్గిపోతుంది, పశ్చిమ గోదావరి జిల్లాలో నాలుగు లక్షల ఎకరాలకు నీరు పోవడము వల్ల, మా నెల్లూరు జిల్లాకు నీరు తగ్గిపోతుంది, నెల్లూరు జిల్లాలో పర్శి, పొదిలి వగైరా తాలూకాలకు నీరు పోవడమువల్ల సత్తెనపల్లి తాలూకాకు నీరు తగ్గిపోతుంది అని యీ మాదిరిగా తగాదాలుప్రారంభిస్తే, దీనికి మొదలు, చివర ఉండదు. ఉన్ననీటిని ఎంత పొచ్చుప్రాంతానికి పారించటానికి వీలు అవుతుంది అనేది సమగ్రంగా ఆలోచించి ఉపయోగించుకుంటే దేశానికి, ప్రజలకు అంతా క్షేమకరము గాని, ఒక తాలూకాకు నీరు యిచ్చారు, యింకొక తాలుకాకు యివ్వలేదు, వారు ఆ జిల్లా వారి కిచ్చారు, వారిమీద అభిమానము ఉన్నది, మా జిల్లాకు ఇవ్వలేదు, అనేమాదిరి యీర్ష్యలు, తగాదాలు ప్రారంభించి, తగువులాడుకుంటే, ప్రయోజనము లేదు. ఇలాంటి అభిమానాలు వదిలిపెట్టాలి. నీరు ఒక తాలూకాకు ఉపయోగపడుతుంది. అది వల్లపు ప్రాంతముగా ఉండవచ్చు, ఇంకొక తాలూకా మెట్ట తాలూకాగాను, ఎత్తుప్రదేశముగా ఉండవచ్చు, అక్కడికి నీరు అందకపోవచ్చు, అంతమాత్రము చేత మాకు నీరు కావలదంటే ఎట్లా? ఇవి అన్నీ నేను వెళ్ళి చూచినప్రాంతాలే. ప్రాజెక్టువల్ల పేకరించగలిగిన నీరు ఎంత ఎక్కువ ప్రాంతాలకు తీసుకొనిపోతే, ఎంత

వరకు ఎక్కువ లాభకరముగా ఉంటుంది అనే విషయమే ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ప్రభుత్వము యింజనీర్లకు యిచ్చిన సలహా యిదే. ఏ ఏ ప్రాంతాలకు maximum capacity తో మనము ఎంతవరకు నీరును అదనంగా తీసుకుని పోవటానికి వీలవుతుందనేది చూడాలి. పులిచింతల వస్తుంది, రాకపోదు. కాని అది వచ్చేవరకూ మనము నిరీక్షించుకుని ఉండవలసిందని కాని, రామపాదసాగర్ ఎప్పుడో వస్తుంది, అది వచ్చేవరకు యీ నీటిని ఎక్కడకో తీసుకుని పోవాలి అని కాదు. ఎక్కువగాఉన్న నీటిని యీ reservoir ద్వారా ఎంతవరకు maximum capacity తో ఉపయోగించుకోటానికి వీలు అవుతుంది అని మాత్రమే మనము చూడాలి అని అక్కడఉన్న Chief Engineer కు, మిగతా Engineers కు ప్రభుత్వం సలహా యిచ్చింది. నేను మాత్రం అనవసరమైన హాబీలు యీ అసెంబ్లీలో యివ్వదలచుకోలేదు. నేను ఎప్పుడూ కూడా యీ technical points మీద Engineers తో interfere కావడములేదు. ఏ ప్రాజెక్టు అయినా సరే, అది medium project కానివ్వండి, minor project కానివ్వండి, technical aspects లో మాత్రము నేను interfere కాను. Technical points విషయములో నేను ఎప్పుడూ entire గా Engineers మీద ఆధారపడి ఉంటాను. ఆ విషయము పూర్తిగా ఇంజనీర్లకే వదిలి వేస్తున్నాను. కాని administrative గా మాత్రము నేను maximum help to the maximum number of people and area అనేది దృష్టిలో పెట్టుకుని, అంతలా ఉపయోగించేటట్లుగా చూచుకుంటున్నాను. ఎంత ఏరియా, ఎన్ని ఎకరాలు అనే విషయము ఇంజనీర్లకే తెలియదు. ఎక్కడెక్కడ ఏ ప్రాంతాలలో ఎన్ని వేలఎకరాలు, ఎన్ని లక్షల ఎకరాలు సాగు అవుతుంది అనేది వారికి తెలియదు. ఈ మధ్యనే నేను ఒక పెద్ద ఇంజనీరుతో మాట్లాడుతూఉంటే ఒక విషయము చెప్పారు. ఖోస్లా కమిటీ వారు ఎప్పుడో high level canal తీసుకొనిపోతారు అన్నారు. అది వస్తే చాలా బాగా ఉండేది అని మన యల్లమందా రెడ్డిగారు, యింకా యితర శాసనసభ్యులు చెప్పారు. అంతకన్నా యింకా ఎక్కువ ఏరియాను తక్కువ ఖర్చుతో cover చేయటానికే possibilities ఉన్నవని యిప్పుడు కొత్తగా చెప్పివారు. అందుకు నేను చాలా సంతోషపడుతున్నాను. కాని అది final కాదు. తక్కువ ఖర్చుతో యింకా ఎప్పుడో ఏదో చేయడము ద్వారా, కొండలు, అన్నీ తొల్చడము ద్వారా, ఎక్కువ ఏరియా cover అయ్యేది ఉన్నది. మార్కాపురం తాలూకాలో 20 వేల ఎకరాలని కాదు, దాదాపు 70, 80 వేల ఎకరాలు సాగు కావటానికి అవకాశాలు ఉన్నవని చెప్పారు. చాలా సంతోషమే. ఇంకా కొంత శ్రమ తీసుకుని పరిశీలన pursue చేయమని కూడా చెప్పాను. ఈ ప్రయత్నాలు

Sri N. Sanjeeva Reddi] [22nd August 1956

జరుగుతున్నవి. అయితే ఏ తాలూకా అని? అది సత్తెనపల్లి తాలూకా అనా, గుంటూరు తాలూకా అనా, లేక దర్శి తాలూకా అనా? ఇందులో ఫలానా తాలూకాఅని కాదు. Maximum capacity తో నీరును తీసుకొని పోవటానికి ప్రయత్నాలు చేస్తున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఎంత ఎలాటు చేశారో మీకు తెలుసు. ఈ ప్రభుత్వం అడిగినదానికన్నా చాలా తక్కువగా allot చేశారు. ఇప్పుడు ప్రస్తుతము జరుగుతున్న proportion లో పనులు చేస్తూపోతే, యింక యీ project ఎప్పటికి పూర్తి చేయగలుగుతామో తెలియడంలేదు. అందుకనే యింతకొద్ది allotment యిస్తే, యీ ప్రాజెక్టు పూర్తిచేసుకోటానికి చాలా కాలము పడుతుంది. ఎక్కువ allotment యివ్వండి అని కేంద్రప్రభుత్వాన్ని కోరడమైంది. ఈ కోరడము మేముకాదు, యీ ప్రభుత్వము కాదు. నాగార్జున సాగర్ కంట్రోలు బోర్డువారే కోరారు. ఈ బోర్డులో ఢిల్లీ ప్రభుత్వోద్యోగులు గూడ ఉన్నారు. వారే కోరారు. ఇంత amount యిక్కడ lock up అయిపోయి ఎన్నో సంవత్సరాలు ఫలితాలురాకుండా ఉంచే, అది ప్రభుత్వమునకు గాని, దేశమునకు గాని లాభము లేదు. కాబట్టి ఈ ప్రాజెక్టు పూర్తి అయి, ఏ అయిదవ సంవత్సరమునుంచో ఆరవ సంవత్సరంనుంచో ప్రతిఫలం వచ్చేటట్లుగానూ, కొన్ని లక్షల ఎకరాలు సాగులోనికి వచ్చేదానికి వీలుగాను amount allot చేస్తే బాగుంటుంది, కాబట్టి దానికి తగిన allotment యివ్వండి అని అడిగాము. కాని ఆటంకాలు లేకుండా పనులు జరిగిపోతూనే ఉన్నవి. డబ్బు వస్తూనే ఉన్నది. పనులు జరుగుతునే ఉన్నవి. ప్రభుత్వము యీ ప్రాజెక్టులను త్వరలో పూర్తిచేసుకుని, ఫలితమును పొందటానికే vigilant గా కృషి చేస్తున్నది.

ఇప్పుడు పని జరగడానికి ఏమి ఇబ్బందులు లేవు. డబ్బు వస్తూనే ఉంది; పని జరుగుతూనే ఉంది. ప్రభుత్వం ఈ విషయంలో vigilant గానే ఉన్నది. ప్రభుత్వ ఉద్దేశ్యమూ, ఆశ, ప్రారంభించిన ప్రాజెక్టులన్నీ పూర్తి ఫలితాన్ని చేకూర్చాలనే. అలాంటి దృష్టితోనే ప్రభుత్వం కృషిచేస్తోంది. ఎలాంటి ఇబ్బందులువచ్చినా మీ దృష్టికి తీసుకురావడానికి సంకోచించము. అటువంటి పరిస్థితివస్తే non-official resolution అవసరం లేదు; నేనే మీదృష్టికి తీసుకువస్తాను, అందరి సహకారం ఉంటుందని మిత్రులందరూ చెబుతున్నారు, సంతోషం. అలాంటి సహకారాన్ని ప్రభుత్వం సంపూర్ణంగా స్వీకరిస్తుంది. మీరు ఇస్తారనే ఆశ, నమ్మకం నాకు ఉన్నది. అందరమూ కలిసి ఈ కార్యక్రమాన్ని సాధించుకుందాము. నాకుమాత్రం ఈ విషయంలో ఎలాంటి అనుమానాలు, సందేహాలు లేవు. జరుగుతున్న కార్యక్రమానికి

impetus ఇచ్చి ఇంకా త్వరగా కార్యక్రమాన్ని సాగించాలనే సభ్యుల కృషి బాగానే ఉంది. కాని non-official resolution అవసరంలేదనుకుంటాను. ఇందులో ఏమీ వ్యతిరేకం లేదు. నేను సంపూర్ణంగా వ్యతిరేకిస్తున్న విషయాలే ఇవన్నీ. First phase, second phase అంటే వేరే ఏమో కాదు. ప్రతి year తీసుకుంటాము phase అని, అంతటితో ఆగిపోదు పని. తుంగభద్ర ఎగువ కాలువకు వచ్చిన తగువే ఇక్కడకూడా వస్తుందని కొందరికి అనుమానం ఉండవచ్చును. అదిమాత్రం రాకుండా నిలిచిపోయిందా? తుంగభద్ర ఎగువ కాలువ కూడా వచ్చింది. Pressure ఎక్కువ తీసుకురావలసి రావచ్చు, అందరు కలిసి ఎక్కువ కేకలు పెట్టవలసి రావచ్చు, లేదా నాలుగుమారులు మంత్రులు ఢిల్లీవెళ్ళవలసి రావచ్చును. కాని తుంగభద్ర ఎగువకాలువ కూడా వచ్చింది. కొన్ని లక్షల ఎకరాలు త్వరలో సాగులోనికి తీసుకురావడానికి first phase అని పెట్టారుకాని first phase తో నిలిచిపోతుందనే భయం ఎవరికీ వద్దు. ఇది అనవసరమని అనుకుంటున్నాను. దీనిలో తప్పు ఉన్నదని కాదు. అందరూ అంగీకరిస్తున్న విషయమే ఇది. ఈ విషయమై సుందరయ్యగారు చెప్పారు. నెహ్రూగారికి మెమోరాండంకూడా ఇచ్చారు. ఈ విషయం ప్లానింగ్ కమిషన్ దృష్టికి వచ్చింది, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి వచ్చింది, నాగార్జునసాగర్ కంట్రోలు బోర్డు దృష్టికి వచ్చింది. ఈ తీర్మానంవల్ల పెచ్చు ప్రయోజనం ఉండదు. ఇంకా ఏమైనా అనుమానాలు ఉంటే తీర్చడానికి సిద్ధంగా ఉన్నాను. కాని ఈ తీర్మానాన్నిమాత్రం press చేయవద్దని, ఉపసంహరించుకోవాలని యలమంచాలి రెడ్డిగారిని కోరుచున్నాను.

SRI G. RAMASWAMI REDDI:—Technical

అందరూ శిరసావహించవలసిందే. సత్తెనపల్లి మెట్టప్రాంతాలకు వర్తింపచేయడానికి ఉండే technical అభ్యంతరాలేమైనా చెప్పగలరా?

THE HON. SRI N. SANJEEVA REDDI:— మన Chief Engineer నరసింహారావుగారు, ఇతర investigating staff ఉన్నారనే సంగతి మీకుతెలుసును. పూర్వం కాలువలు ఏర్పాటు చేసినపుడు maps ముందు పెట్టుకొని కాలువలు తయారుచేశారు. కొండలు, వాగులు, గుట్టలు తెలియవు. Map ను ముందు పెట్టుకుని contours బట్టి plan ఏర్పాటుచేశారు. Engineers field లోనికి పోయి investigate చేసేటప్పుడు అడ్డు ఎక్కడఉన్నది తెలుస్తుంది. Contours maps పెట్టుకుంటే ప్రతిచోటకు నీళ్లు పోయినట్లే కనిపిస్తుంది. కొండల దగ్గరికి పోయిచూస్తేనే దేనికి ఎంతఖర్చు అవుతుందో తెలుస్తుంది. కొన్ని estimates విమానాలలో పోయి

తయారుచేస్తున్నారని నాకు తెలుసును. విమానాల్లో పోయినపుడు ground అంతా సమానంగానే కనపడుతుంది. Field లోనికి పోయి మళ్లీ cover చేస్తేనేగాని detailed estimate కాదు. అపుడుకాని నిజస్వరూపం తెలియదు. దీనికై ఎంతో మంది పని చేస్తున్నారు. S. Es ఎంతోమంది ఉన్నారు. వారి దృష్టిలో ఇది లేక పోలేదు. రామస్వామి రెడ్డిగారు చెప్పినట్లు దీనిని ఎవరూ మరచిపోలేదు. జాగ్రఫీని మరవడం అనేది సాధ్యపడే విషయం కాదు. అందులో గుంటూరుజిల్లాను మరచి పోవడమేనా— మరిచిపోనిస్తారా ! ఇంజనీర్లు పరిశీలిస్తున్నారు. తప్పకుండా ఆలోచిస్తారు. పంటల విషయం చెప్పారు: ఎన్నిలక్షల ఎకరాలు మొదటిపంట, ఎన్ని లక్షల ఎకరాలు రెండవపంట అని, రెండవ పంటకు వీలుంటుందా అని, లేక wet cum dry పంట అవుతుందా అని ఇవన్నీ ఇపుడు చెప్పడానికి వీలులేదు. నాకే సరిగ్గా తెలియదు. నాకు తెలిసి రహస్యంగా ఉంచాలనేది ఏమీలేదు. మన దేశానికి అనుగుణ్యంకాని విధంగా నీరు ఇస్తారనే అనుమానం ఉన్నది. నాకూ ఉన్నది. కాని ఎపుడో రాబోయేదానికి ఈ ప్రొద్దుటినుంచి అనుమానంఅయితే ఏమిలాభం ? అపుడు వచ్చే problem ను అపుడే చూసుకుంటాము. 10 సంవత్సరాల తరువాత నాగార్జునసాగరం పూర్తిఅయిన తరువాత నీళ్లు ఎలా ఇవ్వాలో ఆ విషయమై ఇప్పటినుంచి అనుమానం ఎందుకు ? నీళ్లు వస్తే ఆలోచించుకుందాము. వాళ్లు చెప్పినట్లే వాడుకోవాలని ఎక్కడా లేదు. మన రైతుకు ఉపయోగించే విధంగా చేసుకోవచ్చు. కాబట్టి దీనిని ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

SRI G. YELLAMANDA REDDI :—ఈ తీర్మానాన్ని ప్రతిపాదించినపుడు ఉపముఖ్యమంత్రిగారు ఉండరేమో అనుమానాలకు కావలసిన సమాధానాలు లభించవేమో అని విచారపడ్డాను. అందువల్లనే ముఖ్యమంత్రిగారిని వారయినా చాలా కాలంగా ఉన్న ఈ అనుమానాలను పరిష్కరించాలని కోరాను. కాని ఉప ముఖ్యమంత్రిగారే ఇక్కడ ఉండి చాలా శ్రద్ధతో మా అనుమానాలకు సమాధానాలు ఇచ్చారు. వారి ఉపన్యాసం విన్నతరువాత నా తీర్మానాన్ని press చేయడం లేదు. అన్నింటికి సమాధానాలు ఇచ్చినందుకు ఉపముఖ్యమంత్రిగారికి కృతజ్ఞత తెలియచేస్తూ ఈ తీర్మానాన్ని ఉపసంహరించుకుంటున్నాను.

APPENDIX I

ANSWER TO L. A. Q. NO. 401 (STARRED)
PRINTED AT PAGE 276 SUPRA

Government of Andhra
Home (Information and Publicity) Department.

Press Release No. 319 Dated 12—6—1956.

The Report of the Committee constituted to consider the question of preparation and the publication of Text Books by the State has been engaging the attention of the Government for some time. Pending the Reorganisation of the State the Government have now decided to constitute an *ad hoc* committee to examine the existing Text Books in the approved list, and suggest to Government the books under each subject which may be prescribed by the Government. This selection of text books shall be confined only to the Elementary schools run by District Boards and Municipalities from 1st to 5th standards on a regional basis. Applications from publishers may be sent to the Commissioner for Government Examinations (Andhra) before the 1st September 1956 along with a chalan for Rs. 100/- per each book towards scrutiny fees. The fees once paid will not be refunded. Publishers are informed that the books selected will be introduced in not less than one district for a period of one year. Publishers of the selected books will have to enter into an agreement with the Director of Public Instruction to pay to Government a contribution of not less than 15% of the marked price of the book on the basis of enrolment of pupils in the concerned classes on the 30th of June. They should deposit a sum of Rs. 2,000/- for each selected book at the time of execution of the agreement, and pay the balance within one month from the date of issue of the demand notice and in default they should pay interest at 9% per annum. The books selected will be intimated to the publishers by the end of January 1957 and the publishers should make them available for sale by the 15th May 1957. Any representations or suggestions in regard to the scheme should be made in writing to the Director of Public Instruction (Andhra) at Madras before the end of this month.

Issued by: The Director of Public Relations, Govt. of Andhra.